శ్రీ

హరిశ్[illegible]ంద్రోపా[illegible]

ప్రథమాశ్వాసము.

[illegible]లీలావణ్యసుధాబ్ధి పద్మజనునా ♦ సీరామరానీకది
కా[illegible]ద్యద్గణ ఖేచరప్రముఖులుం ♦ భద్దివ్యకోటీరర
త్నాల[illegible]కారవిరాజమానమృదుశో ♦ [illegible]భోజుఁ డైనట్టిశ్రీ
[illegible]లస్వామి యొసంగు మత్కృతికి శ ♦ శ్వద్భోగభాగ్యోన్నతుల్. 1

మ. కమనీయం బగుదివ్యకాన్తుభమణి ♦ గ్రైవేయ మెన్నన్ రమా
[illegible]మణీనేత్రకినీనికారుచులు ప ♦ ర్వ న్మేచకం బౌటఁ గృ
త్రిమర[illegible]ం బిది దాల్చు [illegible]ంత [illegible]ని సం ♦ దేహంబుగాఁ బల్కున
క్క[illegible] డౌన [illegible]ర్చు మత్కృతికి సా ♦ ఖ్యాప్రభవోత్సాహముల్

[illegible] మ[illegible]మబల ♦ [illegible]ము లేర్చుచుజీవనస్థితిం
[illegible]దనరఁగ నెక్కు[illegible]డె వెలయు ♦ [illegible]విహారతనుప్రభావళుల్
గనుఁగొని [illegible]ల్కు బో[illegible]టె [illegible]ని ♦ కౌఁగిట గొబ్బునఁ జేర్చి నవ్వున
వ్వనరుహగరు[illegible] జెలు ♦ వంబుగ మత్కృతికిం జిరాయువుల్. 3

ను. అలఘు[illegible]మ ఎహింపఁ జేసి శివుతో ♦ నర్ధాంగసాంగత్య[illegible]మిం
పలరం [illegible]కొని కోర్కి మీఱ వతిసౌ ♦ ఖ్యస్వాంత యౌ సర్వమం
గళ నిత్యంబు నిజాభిధానవిలస ♦ త్కౌశల్యసాఫల్యని
స్తులసౌభాగ్య మొసంగు మత్కృతికి సా ♦ ధు శ్రేణి వర్ణింపఁగన్. 4

ఉ. తమ్ములచాటు గల్గి సత ♦ తమ్ము మనోహరుఁ గ్రిందుఁ జేసి తా
[illegible]మ్మున మీఱి నెమ్మదిని ♦ రోష మొకింతయు లేక లోకముల్
దిమ్మ[illegible]మును మ ♦ తిం బరులన్ భ్రమియిఁచునట్టియా
[illegible]మ్మ మ[illegible]య కావ్యమున[illegible] ♦ కుం గృప నేయు నభీష్టసంపదల్. 5

[illegible]. అనిశము శారదాంబకు మ ♦ [illegible]జగద్విడంబనన్
ఘనకరు[illegible]లంబకు వి ♦ ఖండితఘోరవిపత్కదంబకున్
వినుతక[illegible]కలా[illegible]ముఖ ♦ విభ్రమనిందితచంద్రబింబకున్
బ్రణతు[illegible] మత్కృతికి ♦ భవ్యసమృద్ధికి వాక్ప్రసిద్ధికిన్. 6

సీ. [illegible]ల[illegible]కోటి పరి ♦ భ[illegible]నాంగుఁ గమనీయమూషికా[illegible] ♦ [illegible]మతు
వివిధదుష్కృతఘోర ♦ [illegible]హార్యత్ము, సర్వలోకైక ర ♦ క్షణవిచక్షు
సరసిజాసనపురం ♦ [illegible]న్మాను మానిత[illegible]వి[illegible]ద్యానిధాను
[illegible]మధాంశు శే ♦ ఖావతంసవిశేషు, రంజితపటుచిహ్న ♦ మంజుభాషు

తే. న[illegible]తఖ్యాతు నాగయ ♦ జ్ఞోపవీతు
దీనమందారు హైమవ ♦ తీకుమారు
హితమతినితాంతు గుణవంతు ♦ నేకదంతు
గణపతిఁ దలంతు విహితవి ♦ [illegible]తిఁ గాంతు. 7

సీ. మహితకవిత్వని ♦ ర్మాణసంస్థానాఢ్యుఁ, డగునట్టివాల్మీకి ♦ నభినుతించి
వివిధాగమామ్నాయ ♦ విద్యాదివరరత్న, జలధిఁ బారాశర్యుఁ ♦ దలఁచి మొక్కి
సత్ప్రయోగోపమా ♦ నోత్ప్రేక్ష లెనయించు, కాళిదాసు ననూన ♦ [illegible]
[illegible]మనీయరచనార్థ ♦ గౌరవస్థితిఁ జెందు, మాఘభారవుల నీ ♦ [illegible]

తే. అతులలాలిత్యపదగుంభ ♦ నానుకూల
మానసుల దండిభవభూతి ♦ మహి[illegible]
భూరిగుణు లగుబాణమ ♦ యూరముఖ్య 8
కవుల సేవించి మృదువాక్య ♦ గరిమఁ గాంచి.

ఉ. అత్యనుమోదభావవిది ♦ తాంధ్రికవిత్వమహత్వతత్వసా
హిత్యకళాధురీణు లని ♦ యెన్నఁదు నన్నయభట్టుఁ దిక్కనా
మాత్యుని నెఱ్ఱనార్యు బుధ ♦ మాన్యుల భాస్కరు సోము భీము నా
చిత్యగతి న్నుతింతుఁ గవి ♦ శేఖరు లౌటఁ దలంచి మాటికిన్. 9

క. నానావిధవిద్యానిధి
శ్రీనాథకవీంద్రు మున్ను ♦ సేవించుచు స
న్మానంబున ధరఁ గల్గిన 10
వీనకవిశేఖరిఁ [illegible] ♦ వేడ్క వహింపన్.

తే. పరమశైవపరిభావసం ♦ పన్ను లగుచు
[illegible]చెలువొందె మర్త్యుల ♦ గురువరేణ్య
లనఘు [illegible]వటూ[illegible]ర్యతా ♦ రాధ్యముఖ్య 11
జనుల సేవింతు సద్భక్తి ♦ ననుదినంబు.

ప్రథమాశ్వాసము.

సీ. మహనీయబహు శైవ ♦ మంత్రి[illegible]లితపాథో[illegible] సం ♦ కాశు లనఁగ
వివిధాగ్రి శిఖరదుర్వి ♦ వేకభూరిధ్వాంత[illegible]రుచి ♦ ప్ర[illegible]తు లనఁగ
మదనారిపదపద్మ ♦ మకరందరసపాన, మానితవ[illegible] ♦ మాన్యు లనఁగ
[illegible]దిసింహాసనా ♦ [illegible]వైభవరూఢిఁ [illegible]నీయగిరిరాజ ♦ ధుర్యు లనఁగ

గీ. నమరు శ్రీపతిపండితా ♦ రాధ్యవంశ
మణిగణ శ్రేష్ఠు ననవద్య ♦ గుణగరిష్ఠు
ధన్యమూర్తి మదీయమా ♦ తామహునిని 12
వీర[illegible]రాధ్యుఁ బ్రణుతింతు ♦ వివిధగతుల.

వ. అని యివ్విధంబున సమస్తదేవతాభి[illegible]బును సకలకవీంద్రగురువిద్వద్బంధు
వందనంబు నొనరించి మించినకుతూహలం బెనయుమనంబున నిట్లని వితర్కించితి నది 13
యెట్లనిన.

శా. వాలాయం బరిషట్కుయుక్తకుటిల ♦ వ్యాపార మూహించి దు
ష్ప్రా[illegible]క్షేపము సేయుకంటెఁ దనస ♦ ఖ్యం బైనచందంబుచే
వేల్పుల్ గణియించునట్లు జగతిన్ ♦ విఖ్యాతి వాటిల్లఁగా 14
మే లీడేరఁగ భవ్యకావ్య మది[illegible]ర్మింతుం బ్రమోదంబునన్.

ఉ. ఈగతు లెన్నఁ జేకురు న ♦ భీష్టము లైనను గావ్యశోభితా
స్తోత్రి[illegible]సునాటక[illegible]సము ♦ దంచితనీతిరహస్యధర్మవి
ద్యా[illegible]ణనం [illegible]బుంగ నిను ♦ మంతయు సంతస మావహిల్ల నే 15
ల్ల[illegible] ఘటింప నేర్తు నన ♦ లాలితభూరికవిత్వవైఖరిన్.

చ. అతులితధైర్యవృత్తిఁ గొని ♦ యర్థముకై కృతిఁ జేసి దుర్నర
స్తుతు లొనరించి వేఁడు నెడఁ ♦ జూచి హసింపుచు లేనిరోషసం
గతు లొకకొన్ని పన్ని పలు ♦ గాకులు తత్కుకవివ్రజంబుతో
మతి చెడి వెంట వెంట బతి ♦ మాలుట నిత్యమె సాధుకృత్యమే.

క. అని యీగతి ముమ్మ[illegible]టికి
మనమునఁ దలఁపోసి తుష్టి[illegible]తులం
గొని యాడి [illegible]ది నిజం బని 17
ఘను లెన్నఁగఁ బన్నిదంబు ♦ గట్టిద వేఁజన్.

హ[...]శ్చంద్రోపాఖ్యానము.

చ. చదువుల కేమి లెక్క మ[...]లనిచిల్కలఁ బంజరంబులం
[...]దివిఁ జేసి మే[...] ♦ గైకొన దిద్దిన మాట లాడవే
విదితవివేకహీను [...] ♦ వేగురులన్ గణియింప నేల యా
పద లణఁగింప శంభుపద ♦ భ[...]యె నిర్జరుల[...]కిన్. 18

మ. అని [...]రీతిఁ దలంచి నిత్యమహిమం ♦ బై జన్మసాఫల్యమై
ఘ[...]గాదిదరిద్రదుఃఖహరమై ♦ కౌశల్యమై తుల్యమై
వినుతం బై తగుపార్వతీధవుజగ ♦ ద్విఖ్యాతకారుణ్యమై
న్నను గైకొంటి నిజంబు మత్ప్రియసమా ♦ నశ్రేణి వర్ణింపఁగన్. 19

వ. అది గావున సకలజగత్పవిత్రీకరం బగుమహనీయపుణ్యచరిత్రం[...]బే యది నిర్మింతునని కొంతతడవు నిజాంతరంగంబునం దలంచి విద్వదనుగ్రహంబు గైకొని మున్ను ధరిత్రీమండలంబునఁ బుండరీకాక్షుండు సాక్షాత్కరించినవిధంబున భానువంశపయోధిసుధాకరుం డగు హరిశ్చంద్రమహాసార్వభౌమోత్తముసద్గుణసంఘాతంబు లెక్కింప[...]కైన శక్యంబు గా దని మనంబున గణియించి యందందుఁ గొందఱుకవిజనోత్తము లందంబు వాటిల్ల రూపించి తమయోపినవిధంబు[...]డ నవనవ్యగద్యపద్యాధికప్రబంధబంధురంబు[...] రచియించిన తెలుంగుకంటె మెఱుంగు వెట్టినట్లు భవ్యం బగునిమ్మహాకావ్యంబు నిర్విఘ్నకరంబుగా మెఱయ నొనర్చి శ్రీమద్భ్రమరాంబికామనోవల్లభుం డగు శ్రీశైలమల్లికార్జునస్వామికి సమర్పింతు నేనియు సర్వమంగళప్ర[...]గా మదీయజన్మంబు సాఫల్యం బగు నని మనంబున నిశ్చయించుకొని మహోత్సాహంబున. 20

క. అతులితమృదుమధురవచ
స్స్థితిచేఁ గృతి చేయునపుడు ♦ చెలువై నెలవై
మతిఁ దెలిసి సుజను లౌ నన
ధృతి మీఱ మదన్వయంబు ♦ దెలియఁగ వలదే. 21

చ. వనజభవోపమానపటు ♦ వైభవదివ్యతపఃప్రభావస
ద్గుణనిధి యై [...]స్తముని ♦ కుంజరుఁ [...] కరుణాసముగ్రుఁ డై
ఘనబలుఁ డై [...]జనన ♦ కారణుఁ డై తగుకశ్యపాఖ్యస
[...]గోత్రిక[...]యను ♦ మోదముఁ జెందుశుభాన్వయంబునన్. 22

ప్రథమాశ్వాసము.

క. వెలయఁ దదీయకుటుమున
సలలితగతిఁ జెంది వంశ ♦ సన్మణి యనఁగాఁ
గలిగె జగద్విదితం బై
కలితాపస్తంబసూత్ర ♦ కల్పం బనఁగన్. 23

ఉ. సత్యసమానలోలుఁ డతి ♦ సాధుసుహృద్గణబంధుమిత్రసాం
గత్యవిహారచారుతర ♦ కౌతుకభూరిదయావిశాలుఁ డా
చిత్యకథావినోదపరి♦శీలుఁ డనం జెలు వందు తిమ్మయా
మాత్యవరేణ్యుఁ డార్యజన ♦ మాన్యుఁ డగణ్యవదాన్యవైఖరిన్. 24

క. సత్పుత్రోత్సవమానసుఁ డ
ప్రతిమానవిశేషుఁ డతని ♦ పారంపర్య
స్థితివలనఁ గలిగె బుధనుత
మతి మత్ప్రపితామహుండు ♦ మహిమాన్వితుఁ డై. 25

చ. సతతకళాధురంధరుఁడు ♦ శంభుపదద్వయభక్తివైభవో
న్నతపితృమానసుండు ఘన ♦ నాఘటనాంచితకార్యదక్షుఁ డ
ద్భుతకరుణావిధేయుఁ డతి ♦ పుణ్యుఁడు నీతిరహస్యధర్మవా
క్చతురుఁ డనంగఁ బెంపెసఁగు ♦ శంకరుఁ డార్యవశంకరస్థితిన్. 26

తే. మానఘనుఁ డైనశంకరా ♦ మాత్యమణికిఁ
దనయుఁ డనవద్యగుణసం ♦ తానమూర్తి
వినుతసత్కీర్తియుతుఁ డైన ♦ వీరభద్ర
నామధేయుఁడు సంతతా ♦ నందకరుఁడు. 27

మ. ఘనతేజోనిధి వీరభద్రునకు సా ♦ ఖ్యావేప్రిమ వాటిల్ల మ
జ్జనకుం డుద్భ మయ్యె భూరితరవా ♦ క్చాతుర్యగాంభీర్యస
ద్వినుతాచారమతిప్రసిద్ధుఁ డమరీ ♦ తిన్ శోభనాద్రీశుఁ డ
త్యనుమోదాంచితశైవశాస్త్రముఖవి ♦ ద్యాభ్యాసధౌరేయుఁ డై.

తే. అవని శ్రీపతిపండితా ♦ రాధ్యవంశ
రత్న మగునట్టివీరనా ♦ రాధ్యపుత్రి
భవ్యగుణపేటి గురవమాం ♦ బావధూటి
నతిముదంబున నుద్వాహ ♦ మయ్యె నతఁడు.

క. అనఘులు తజ్జాయాప్తవ
లనిమిషబుధబాంధవాదు ♦ లనుమోదింపన్
జనియించిరి మి[illegible]వురు
తనయుల మతివినయవిహిత ♦ ధర్మక్రియలన్. 30

చ. [illegible]మధర్మశాస్త్రసము ♦ దంచితనీతి యుగంధరుండు స
[illegible]నయాభిమానపరి ♦ తోషసముద్రుఁడు వీరభద్రుపై
ననుజులు సూర్యనామఘనుఁ ♦ డయ్యనమంత్రివరేణ్యుఁ డంత నే
ననవరతంబు వీరశర ♦ భాహ్వయ వైఖరిఁ దాల్తు నెంతయున్. 31

వ. అది గావున నిర్విఘ్నకరుండుగా మదీయజన్మసాఫల్యంబు గావింపం జాలు ననుతలంపు పెంపు వహింప నిర్మింపం దలంచు భవ్యం బగు నిమ్మహాకావ్యంబునకుఁ గృతిపతి యగునమ్మహాదేవుననురూపంబు గనుంగొన నాయోపిన తెలుంగునం బ్రణుతించెద. 32

సీ. తనభూరికారుణ్య ♦ వనధిపై నుప్పొంగ, నెగడి బ్రహ్మాండంబు ♦ నిండి కొనఁగఁ
దనసేవ సద్భక్త ♦ జనమానితతికెల్లఁ, జిరతరసంకల్ప ♦ సిద్ధి గాఁగఁ
దనమేనినిద్దంపు ♦ ధాళధళ్యనిరూఢి, వివి[illegible]కారంబు ♦ విరియఁ జే[illegible]
దనశౌర్యవిస్ఫూర్తి దారుణాపర దైత్య, గర్భనిర్భేదన ♦ గరిమ మెలర్పఁ
తే. దనదుమృదుమందహాసజ్యో ♦ త్స్నానురూప
మార్త జనలోకసంతాప ♦ మపనయింపఁ
జూచు శ్రీశైలమల్లికా ♦ ర్జునమహాభి
ధాను వర్ణింపఁ దరమె వా ♦ గ్జానికైన. 33

షష్ఠ్యంతములు.

క. ఏవంవిధగుణయుతునకు
భావాతీతునకు దురిత ♦ భయదూరునకున్
కైవల్యప్రదునకు స
ద్ప్రావీణ్యున కఖిలభువన ♦ పరిగణ్యునకున్. 34

క. శశ్వత్ప్రకాశకరునకు
విశ్వమయాత్మునకు భాగ్య ♦ విలసితునకు స
ప్తాశ్వశశివహ్ని నేత్రున
కైశ్వర్యప్రదున కద్భు ♦ తామోదునకున్. 35

ప్రథమాశ్వాసము.

క. అంభోజాసనసురముని
జంభారిప్రముఖవినుత ♦ చరణునకు విప
త్సంభేదప్రపంచముఖునకు
సంభరితానేకభక్త ♦ [illegible]నకున్. 36

క. నిరుపమచారిత్రునకున్
శరదిందుతుషారహీర ♦ శరపాటీర
స్ఫురదంచితగాత్రునకున్
బరమపవి[illegible]నకు దురిత ♦ భయజైత్రునకున్. 37

క. దీనావనహితమతికిని
ధీనుతమహనీయస్మృతికి ♦ దివ్యాకృతికిన్
శ్రీనగవాసవిలాసస
దానందస్థితికి మల్లి ♦ కార్జునపతికిన్. 38

వ. అనవరతశోభనపరంపరాభివృద్ధి యగునట్లుగా నారచింపం బూనినహరిశ్చం 39
ద్రోపాఖ్యానం బనుమహాప్రబంధంబునకుం గథావిధానం బెట్టి దనిన.

కథాప్రారంభము.

ఉ. శ్రీతరుణీమనఃప్రియ మ ♦ శేషవిశేషసమస్త ధారణీ
జాతలతాగుళుచ్ఛవిల ♦ సత్ప్రసవప్రబలోగ్రసౌరభో
పేతదిగంతరాళము కృ ♦ పీటభవప్రభవాభిరామ మై
ద్వైతవనంబు సాధువిను ♦ తం బగు నీధరణీతలంబునన్. 40

ఉ. అవనవాటియందు సము ♦ దంచితకల్పమహీరుహప్రభా
భూవినుతప్రదీప్త నవ ♦ పుష్పశలాటుఫలావళీయుత
శ్రీవిభవంబు మానినుర ♦ సిద్ధదిగీశమనఃప్రమోదవీ
క్షావశబంధురం బగువి ♦ శాలరసాలము వొల్చు నెంతయున్ 41

ఉ. నిర్మల మైనయాతరువు • నీడ నరణ్యనివాసవృత్తి చే
ధర్మతనూభవుండు తన • తమ్ములు నల్వురుఁ దాను గాంతయున్
శర్మ వహింపఁగా విశిష్ట • బృందము గొల్వ సుధీజనంబు స
ద్ధర్మకథాపరిసంగతి • [illegible] బోనరింప వసించు నయ్యెడన్. 42

సీ. కమనీయపటుజటా • గరిమంబు శోభిల్ల, భసితాంగరాగసం • పద వహింపప
నసమానరుద్రాక్ష • హారావళి బెనంగఁ, గుశపవిత్రినిరూఢి • కొమరుమిగుల
లాలితస్ఫటికాక్ష • మాలిక వెలయంగ, వలమృగాజిన మొక్క • వలను మెఱయ
దండకమండలూ • ద్దండవైఖరి దెల్ప, చతురత్వమున శివ • స్మరణ మీఱఁ

తే. గన్నుఁగవ కెల్ల నుదయభా • స్కరుఁ డనంగ
రూఢిఁ జెన్నొంద నభినవ • రుద్రమూర్తి
యనుచు వారల సందియం • బందఁ జేయు
మునులముత్తాత యగునొక్క • ముసలితపసి. 43

మ. కలితోదగ్రతపఃప్రభావనిధి మా • ర్కండేయమౌనీంద్రుఁ డు
జ్జ్వలభక్తిన్ బ్రియశిష్యభావ మగుచే • వన్ [illegible]కుత్సాల
త్యలఘుభ్రాజితు లాత్మవత్సకలభూ • తాన్యర్థసార్థక్రియా
విలసత్పౌరుషు లంటి వెంటఁ గొని వా • గ్విన్యాసముల్ చూపఁగన్. 44

చ. మునికులసార్వభౌముని స • మున్నతచారుకటాక్షదృష్టి [illegible]
వనమునఁ గల్గుసుస్మితరు • వర్గ మనర్గళభంగి మీఱఁగా
ఘనతరపల్లవప్రసర • గాఢతరప్రద మై వినోద మై
వినుతి వహించెఁ గల్పవృథి • వీజసమాజమురీతిఁ దెల్పఁగన్. 45

క. మా కందంబగుఁ జూడఁగ
మాకందం బదిల మైన • మహిజ మ్మిది లె
మ్మా కందము గా కని వెస
మాకందమునీడ రాకు • మారులు పేర్మిన్. 46

క. ఉన్నతటి మేని మెఱుగులు
పన్నుగ దశదిశలు పర్వఁ • బర్వసుధాంశుం
డున్నదెస పోలె వారల
కన్నుంగవ కెంతొ వింతఁ • గన్పట్టుటయున్. 47

చ. తవిలినవేడ్కతోడఁ గనుఁ ♦ దవ్వునఁ జేరఁగ వచ్చుతాపస
ప్రవరునిఁ జూచి పాండుజన ♦ పాలకమౌళులు లేచి నమ్రులై
భవుఁడొ రమావిభుండొ శత ♦ పత్రహితుండొ చతురాననుండొ యీ
వివర మెఱుంగ నౌ నని భ ♦ విష్యదభీష్టకథానిరూఢికిన్. 48

ఉ. మున్నుగఁ దోడి తెచ్చి ముని ♦ ముఖ్యున కర్హకుశాగ్రపీఠముల్
పన్ని వసింపఁ జేసి బహు ♦ భంగులఁ బూజ లొనర్చి వారిచే
మన్నన మీఱఁ గాంచి హిత ♦ మంత్రిపురోహితపంక్తి గొల్వ వి
ద్వన్నుతకీర్తిశాలి యగు ♦ ధర్మతనూభవుఁ డుండె నత్తఱిన్. 49

చ. హితవుగఁ దాపసప్రవరుఁ ♦ డిట్లని పల్కె దయావిధేయుఁడై
క్షితిపతినాథ నీదగువ ♦ శీకరులే సహజన్ము లాప్తసం
తతికి సుఖంబె బాంధవహి ♦ తప్రకరంబులకెల్ల మేలె స
ద్వ్రతనిజధర్మవర్తి ద్రుప ♦ దప్రియపుత్రి శుభంబె నేటికిన్. 50

క. అని పల్కిన మునినాథునిఁ
గనుఁగొని యిట్లనియె నీరు ♦ కారుణ్యముచే
ఘనకిల్బిషమునఁ బొరయక
యనఘా సుఖ మున్నవార ♦ మనవరతంబున్. 51

వ. అని యిత్తెఱంగున తపోధనునకు సముత్తరంబుగా విన్నవించి మన్నన సేయం బ్రసన్నాననుండై నిజానుజచతుష్టయంబును సపరివారంబుగాఁ బరివేష్టించి తత్సమయసమాహితప్రసంగంబులఁ బొద్దు గడపునయ్యెడ నెయ్యంబున నయ్యుధిష్ఠిరుం డిట్లనియె. 52

చ. సలలితకీర్తిసాంద్ర ముని ♦ చంద్ర వివేకమహాఫణీంద్ర భూ
తలమున మీ రెఱుంగనిక ♦ థావిధి లే దొకసంశయంబు నా
వలన జనించె యుష్మదన ♦ వద్యకటాక్షనిరీక్షణప్రభా
విలసదమోఘవాఙ్మధుర ♦ వీచిక లానఁగఁ జేయు వేఁడెదన్. 53

చ. పురుషవరేణ్య మున్ను చని ♦ పోయినమానవనాథకోటిలో
గురుతరరాజ్యసంపదలు ♦ గోల్పడి ఘోరవిపత్పరంపరం
దిరిగి జగం బెఱుంగ ఘన ♦ దీనత లారడిఁ బోవఁ జేసి క్ర
మ్మఱ ధర యేలినట్టిజన ♦ మాన్యుఁ డొకండు గలండె తెల్పుమా. 54

వ. అనుటయు నమ్మునీంద్రుం డిట్లనియె. 55

మ. బలవదరాతిలోకమద ♦ భంజన ధర్మతనూజ నీమహా
సలలితవాగ్విశుద్ధికిఁ బ్రి ♦ య సన్నుతిక నైతి హితంబుఁ జేసెదన్
ఏలనుగ సావధానమతి ♦ వై వినుమా యనువైన మేమియున్
చ[illegible]క పూర్వపుణ్యచరి ♦ తం బొకఁ డే వినుపింతు వేడుకన్. 56

క. కలిదోషహారము సంతత
కలితమనోహరము కీర్తి ♦ కరము విలాసో
జ్జ్వలసంపత్కర మగు మే
ల్వలసిలు నీపుణ్యకథలు ♦ వినువారలకున్. 57

సీ. మోక్షదాయక మవి ♦ ము న్నెన్నఁదగుపీడు వీడనిచెలువంపు ♦ వేఁగుచుక్క
చుక్కలదొర మేను ♦ సొక్కు టెక్కులతీరు తీరనిబహురత్న ♦ దీపసమితి
మితి లేనిసంపత్స ♦ మేతంబు గలపట్టు, పట్టుజూడఁగను పెం ♦ పైనవాఁడ
వాఁడనిపువ్వుల ♦ విరుసతోటలచాలు, చాలనిసిరి లేని ♦ జనులమందు

తే. మందమతు లెందు లేని ధ ♦ ర్మప్రసిద్ధి
సిద్ధ మేప్రొద్దు యాచక ♦ శ్రేణిదండ
దండనాయకశతకోటిఁ ♦ దనరుకాపు
కాపురంబున కను వయో ♦ ధ్యాపురంబు. 58

చ. అలరుతదీయపట్టణము ♦ హేమహిమంబు వచింపఁ జాల మా
జలరుహగర్భుఁ డాత్మ నొక ♦ సంశయ మంది జగత్ప్రసిద్ధిగా
వలయము చుట్టినట్లు చెలు ♦ వై బలువై నెలవై విరోధిమో
ఘులతలగుం డనంగ ఘన ♦ దుర్గ మనర్గళ మయ్యె నయ్యెడన్. 59

చ. ఉరుతరసౌధకీలితవి ♦ ధూపలధూసరరత్నరాను ల
ప్పురవనితానసేందుపరి ♦ పూర్ణకరావళిచేఁ గరంగి ని
ర్భరగతి జారి నిండి పొలు ♦ పై తగఁ జూడఁగ నొప్పి యుండెనో
పరిఖ యటంచు సంతతవి ♦ భాసవిలాస మొనర్చు నయ్యెడన్. 60

వ. మఱియు నప్రహసనీయవైభవోపేతం బగుసాకేతనగరంబు వైకుంఠపరికారంబున నింది
రానివాసయోగ్యం బగుచు గరుడమీనధ్వజాదిసమేతం బై, కైలాసంబుచొప్పున సర్వజ్ఞ

కుమారగజముఖప్రమథగణసర్వమంగళాలంకృతంబై, సత్యలోకంబురీతి సల్లలితవాగ్విధిచో దితంబై, నాకలోకంబుగరిమ ననూనసంతానసౌమనస్యకామధేనుచింతామణిప్రభావమంద రంబై, పాతాళంబురీతి ననేకభోగీంద్రనివాసంబై, పయోధితెఱంగున బహువాహినీసహా శ్రయంబై, నభంబుపోలిక గురుకవిబుధమిత్రద్విజరాజసహితవిలాసమందగమనంబై, యల కాపురంబుతీరున నరవాహనానుగతపుణ్యజనానందంబై, యొప్పునప్పురంబున కధినాయ కుండు. 61

మ. పరమోదారవిచారచారుసుగుణ ♦ ప్రజ్ఞాసముద్రుండు స
త్కరుణాంభోనిధి సత్యవాక్చతురవి ♦ ఖ్యాతప్రభావుండు భా
స్కరవంశాబ్ధిసుధాకరుం డగుహరి ♦ శ్చంద్రక్షమాభర్త కున్
సరి లే రీభువనంబులందు గుణలే ♦ శం బైన వర్ణింపఁగన్. 62

తే. చతురసత్కీర్తు లార్గురు ♦ చక్రవర్తు
లందుఁ బెంపొంద బుధజనా ♦ నందశాలి
మొదల వర్ణింపఁ దగు రాజ ♦ ముఖ్యుఁ డఖిల
ధారుణీభారభరణుండు ♦ ధర్మతనయ. 63

తే. అతనికులకాంత సద్గుణ ♦ చతురహిత
ధర్మచారిణి నిరతాన్న ♦ దానవిజిత
కల్పకంబు లసత్కీర్తిఁ ♦ గాంచినట్టి
మానవతి పుణ్యవతి చంద్ర ♦ మతి యనంగ. 64

ఉ. కూరిమి నవ్వధూవరుల ♦ కున్ ఫలియించె ననంగఁ జిత్తముల్
గోరిక లూరఁ గామనల ♦ కూబరచైత్రజయంతముఖ్యులన్
గేరెడువాఁడు చారుతర ♦ కీర్తిసుధాకరుఁ డార్యలోకస
త్కారుఁడు లోహితాస్యుఁ డనఁ ♦ గా దగునొక్కసుతుండు భూవరా. 65

ఉ. పోలనిదుర్వివేకు లగు ♦ పుత్త్రులు వేవురకంటె సత్క్రియా
లోలమనస్కుఁ డార్యజన ♦ లోకహితుం డతిసత్యవాక్ప్రభా
లాలితపుణ్యమూర్తి శుభ ♦ లక్షణుఁ డైనకుమారుఁ డొక్కఁడే
చాలు జగత్ప్రసిద్ధిఁ గను ♦ సంతతపూర్ణసుధాంశుకైవడిన్. 66

చ. హరిహయుదండ నుండెడుబృ ♦ హస్పతికిం బ్రతి సేయ వచ్చుభా
సురసుగుణంపురాశి పరి ♦ శుద్ధచరిత్రుఁ డమోఘవాక్యసం

ధరణిధురీణుఁ డార్తజన ◆ పాలనదక్షుఁ డనూనసత్యరూ
పకరుఁ డగుసత్యకీర్తి యన ◆ [illegible]దగు మంత్రివరేణ్యుఁ డచ్చటన్. 67

వ. మఱియు నమ్మహనీయకీర్తి [illegible]డగుహరిశ్చంద్రమహీమండలాఖండలుం డమిత విహితపురోహితకవివిద్వద్బంధుమిత్రసామంతదండనాథానీకవ్యూహంబులు చుట్టునుం బరివేష్టింప సూతమాగధవందివైతాళికభటనటగాయకగణికానికాయంబులు తదీయబిరుదాంకిత గద్యపద్యప్రబంధపఠనావినోదసాదరసానుమోదవశంబునఁ బరవశం బొందన సకలభూత జాలంబులకుఁ బులకోద్గమం బావహింప నిలింపాధిపతిం బరిహసింపం జాలుమహావైభవంబున నమూల్యదివ్యరత్నసింహాసనంబున సుఖాసీనుండై యుదయధరణీధరాగ్రభాగంబున గ్రహతారకాపరివృతుం డగుపూర్ణకళానిధి తెఱంగున రంగుమిగిలి సప్తద్వీపసముద్రముద్రితాఖిలక్షోణీమండలం బక్షీణం బగునిజదక్షిణభుజాదండంబునఁ బరిరక్షింపుచుఁ దదీయ కీర్తిప్రతాపసంజనితచంద్రికాతపంబు లజాండకటాహంబు నిండుకొన రెండవపుండరీకనయనుం డన జగత్పూజ్యం బగుసామ్రాజ్యంబు సేయునప్పుడు. 68

తే. తనదుకులకీర్తికాంత సం ◆ తస మెలర్ప
జోఁక గాపించి పదునాల్గు ◆ లోకములను
గరిత పోలిక నచ్చన ◆ గండ్లు గాఁగఁ
గ్రీడ వాటించి సయ్యాట ◆ లాడు నెపుడు. 69

ఉ. మోస మొకింత లేక నృప ◆ ముఖ్యు లనేకులు చేరి కొల్వఁగా
నీసరణిం ద్రిశంకుధర ◆ ణీశ్వరసూనుఁ డనూనభోగది
గ్భాసురలీల భూమిపరి ◆ పాలన మేర్పడఁ జేయుచుండ న
వ్వాసవుఁ డొక్కనాఁడు త్రిది ◆ వంబునఁ జారువిలాసమానుఁడై. 70

సీ. పద్మరాగోజ్జ్వల ◆ బహుళకవాటంబులు మహనీయవైడూర్య ◆ మంటపములు
సలలితవిద్రుమ ◆ స్తంభంబు లసమాన, కోమలవరవజ్ర ◆ కుడ్యతతులు
మానితనీలసో ◆ పానజాలంబులు, భూరిహరిద్రత్న ◆ తోరణములు
తపనీయముక్తావి ◆ తానసంధానంబు, లతిపుష్యరాగదీ ◆ పాంకురములు.

తే. విదితగోమేధికానేక ◆ వేదికలును
రమణ సరిలేనిగీర్వాణ ◆ రాజధాని
పద్మజునికైనఁ గన్నుల ◆ పండు వనఁగఁ
బ్రతిభఁ జెన్నొందుఁ దత్సభా ◆ భవనమందు. 71

చ. సరసలసత్ప్రసూనహరి ♦ చందనమౌక్తికసాంద్రభూషణాం
బరములు మేనఁ బూని గ్రహ ♦ భర్త యంగున నింపు మీఱి కి
న్నరసురయక్షకింపురుష ♦ నాగనభశ్చరసిద్ధసాధ్యులా
దరణవచఃప్రయుక్తి విను ♦ తస్థితిచేఁ దను జేరి కొల్వఁగన్. 72

సీ. కపిలకణ్వవసిష్ఠ ♦ గౌతమాంగీరస, పులహదక్షమరీచి ♦ పుండరీక
కశ్యపజమదగ్ని ♦ గర్గభరద్వాజ, పిప్పలశాండిల్య ♦ భృగుపులస్త్య
గాలవమాండవ్య ♦ కౌశికజాబాలి, వ్యాసనారదశుక ♦ వామదేవ
చ్యవనవిభాండక ♦ శౌనకదూర్వాస, బకదాల్భ్యకుంభజ ♦ భద్రవాస.

తే. వాలఖిల్యాత్రిశార్ఙ్గర ♦ వాదిదివ్య
మునిసమూహంబు లత్యంత ♦ మోద మొదవ
బలసి చుట్టు వసింపంగ ♦ భానుకోటి
భాసమానుండు సురలోక ♦ భానుఁడుండు. 73

చ. అతిరభసంబు మీఱఁగ హహు ♦ తాళనదండధరాదు లైనది
క్పాలు లోకదండఁ జేరి బహు ♦ భంగుల సత్కృతు లాచరింప సం
తతనుగుణప్రభావనిధి ♦ తాళవినోది జగత్ప్రమోది వా
క్చతురవివాది దేవముని ♦ చయ్యన గాననిరూఢిఁ దెల్పఁగన్. 74

తే. నిర్మలోదారచింతామ ♦ ణిప్రసిద్ధ
భద్రసింహాసనంబున ♦ బహువిరోధి
దర్పహర మైనశతకోటి ♦ దండనుండి
నెలమి వసియించి సుఖలీల ♦ వెలయునపుడు. 75

క. ఇరుకెలఁకుల గరిమంబునఁ
గరమరుదుగఁ బోక నాక ♦ గణికాజన మా
దరభయసయుగతి వింజా
మరలిడ లలితప్రసన్న ♦ మానసుఁ డగుచున్. 76

వ. మఱియు రంభోర్వశీమేనకాదియువతీగణంబు లనేకవిధంబుల గీతతాళనృత్తనృత్య
గద్యపద్యప్రబంధబంధురంబుగాఁ గనుసన్నలఁ బ్రసన్నమానసులం జేయుచుఁ బ్రొద్దు

గడప నెడ తెగనిమహావైభవంబునఁ గిరిచిత్సంశయాభ్యంచితపరివృత్తం బగుచిత్తంబున
సకలమునిసముదయంబులం గనుంగొని ప్రసంగంబుగా గీర్వాణపుంగవుం డిట్లనియె. 77

క. అనయంబు జగత్త్రియమున
మనుఁగాలత్రియన్నపాల ◆ ముఖ్యులలోనన్
…నుతింపఁ బలికి బొంకని
జననాథుం డొకఁడు గలఁడె ◆ సన్మునులారా. 78

చ. అని పురుహూతుఁ డిట్లు విన ◆ యం బెనయ న్వచియింప నత్తపో
ధను లొక కొంతసేపు తము ◆ దామె మదిం దలఁపోసి మూగలై
మనను గలంగఁ బాఱి నను ◆ మానము మీఱఁగ నూరకుండి ర
ప్పనిఁ దెలియంగ లేక తెర ◆ పైఁ జెలు వైతగు బొమ్మలో యనన్. 79

క. గుసగుస లాడుచుఁ దాపస
వినరము లొకకొంతతడవు ◆ విస్మయ మొదవన్
జస లేక యుండి రందఱుఁ
గను గంధిన నెమ్మనంబు ◆ గళవళ మందన్. 80

ఉ. సల్లలితప్రభావయుత ◆ సత్వనిధానుఁ డరుంధతీమనో
వల్లభుఁ డవ్వసిష్ఠుఁ డన ◆ వద్యవిశేషగరిష్ఠుఁ డాత్మ నం
ధిల్లినవేడ్క తోడ సము ◆ దీర్ణరవంబొనఁ గూడఁ గొల్వవా
ళ్లెల్లఁ జెలంగి చూడ విబు ◆ ధేంద్రున కిట్లనియెం బ్రియంబునన్. 81

క. సురవల్లభ నీయడిగిన
సురుచిరసాద్గుణ్యవాగ్వి ◆ శుద్ధికి నిజ మే
ర్మఱచెద విన దగు వినయా
దర మొదవ నభీష్టసుపరి ◆ దం బగు మీకున్. 82

మ. భయదూరుం డసమానదానవిలస ◆ త్పరిజ్ఞానసమగ్రప్రభో
దయదాక్షిణ్యవిచక్షణుం డతులశు ◆ ద్ధస్వాంతుఁ డబ్జప్రియా
న్వయవారాశిసుధాకరుం డఖిలవి ◆ ద్వత్సేవ్యమానుండు దు
ర్జయభూభృత్కులిశోపమానుఁడు హరి ◆ శ్చంద్రుండు ధాత్రీస్థలిన్. 83

ఉ. శ్రీకరపుణ్యమూర్తి నృప ♦ శేఖరుఁ డక్ష్మాభుసాటి సేయ బు
ల్లోకములందు లేరు కల ♦ లోపల నవ్వులకైన మానస
వ్యాకులవృత్తి నైన బల ♦ వద్గతినైనను బల్కిఁ బొందఁ డ
స్తోకపటు ప్రతాపపరి ♦ శుద్ధయశఃపరిపూర్ణుఁ డెన్నఁగన్. 84

ఉ. భూపతిసత్తముండు కల ♦ భూషణుఁ డాదిమచక్రవర్తి త
ద్రూపవిహారలక్షణని ♦ రూఢి వచింప విధాత గానలే
డిప్పటికిం ద్రిశంకుధర ♦ ణీశతనూభవుఁ డెన్నఁగా నయో
ధ్యాపురి మేలుచుండుఁ గరు ♦ ణాకరుఁడై సురలోకవల్లభా. 85

క. అని యారీతి వసిష్ఠుం
డనుపమగతి నేర్పరింప ♦ నందఱు విని సె
మ్మనమున నుండిరి మోదము
దనరఁగ వెస నొక్కగాధి ♦ తనయుఁడు దక్కన్. 86

మ. విద్వన్ముఖ్యుఁ డనూనయోగబలవ ♦ ద్విఖ్యాతుఁడై పూర్వరా
గద్వేషం బడఁగింపలేక జగముల్ ♦ కంపింప సత్క్రోధదం
చద్వైషమ్య మెలర్ప దర్పమున వి ♦ శ్వామిత్రుఁ డవ్వేళఁ బా
దద్వంద్వం బొగిఁ జాచి నిల్చి నిజదో ♦ ర్దండంబు లల్లార్పుచున్. 87

తే. ప్రబలసంఘాతజీమూత ♦ నిబిడరవము
విని సహింపక తగుప్రతి ♦ ధ్వని యొనర్చి
వడిఁ జెలంగెడు కంఠీర ♦ వం బనంగ
వెగడుఁ జెంద నరుంధతీ ♦ విభున కనియె. 88

ఉ. పాయక నీవు వానవస ♦ భాభవనంబున మేటి వోలె నా
నోయి వసిష్ఠ కష్టుఁ డగు ♦ నొక్కనరాధముఁ బెద్దఁ జేసె దీ
వీయెడ నున్న సన్మల ♦ కెక్కుడు మానిసివే తలంప నీ
చాయల నుండ నిమ్మది ♦ నిజంబుగఁ గౌశికుఁ డున్నవేళలన్. 89

సీ. మహితసత్క్రోధనో ♦ న్మత్తసత్త్వవిచార, దూరు నన్యాధనాప ♦ హారు విజిత
విశ్వాను బహుజన ♦ ద్వేషుఁ గౌటిల్యాత్ము, ఘనగర్వచిత్తు స ♦ త్కారరహితు

బహుకామనిరతుఁడు ♦ స్వహజనతుఁ గృతఘ్ను, చరితు బంధువిరోధుఁ ♦ జంచలాత్ము
శమదమాదికశూన్యు ♦ సత్య[illegible]విముఖు సం, తతలోభ కాయుఁడు ♦ ప్రకృతపిధేయు,
తే. నన్నరాధము నధిక స ♦ త్యాత్ముఁ డనుట
తలఁచి చూడఁగ వందిప ♦ థంబు దోఁపఁ
గోరి పలుమాఱు నొకపెద్ద ♦ కొండఁ జేసి
తగవు గానక యీరీతిఁ ♦ బొగడఁ దగునె. 90

క. కానక పలికెద వేటికి
మానుగ సురనాయకునకు ♦ మది కింపైనం
గాని విశ్వామిత్రు మామది కను
మానం బగు నీదుచరిత ♦ మానము చూడన్. 91

ఉ. సారెకు నీవు భానుకుల ♦ జాతుల కెల్లఁ బురోహితక్రియా
చారవిదుండ వై హితవ ♦ చస్థితిఁ గోరి మృషానివాదలీ
లారతి నివ్వటిల్లఁ గుటి ♦ లవ్రతులం గొని యాడఁ జాతు రే
దూర మెఱుంగ లేక వడి ♦ తోఁ బురుహూతు సభాంతరంబునన్. 92

ఉ. మోదముతో నిరంతర మ ♦ పూపఘృతప్లుతశాకమాంసశా
ల్యోదనముల్ భుజించి విపి ♦ ధోరువధూరతితంత్రలీలచే
మాదృశు లెవ్వరంచుఁ గడు ♦ మత్తిలి యున్న నరేంద్రకోటికిన్
బోదుకొనంగ నేర్చునె శు ♦ భప్రదసత్యవిశేషచిహ్నముల్. 93

సీ. కడువేగవారాశిఁ ♦ గలజలం బంతయుఁ, బరఁగఁ గ్రోలినకుంభ ♦ భవునికంటె
హరితోడ వడిమీఱి ♦ నరకాల నొకకన్ను, గనఁ జూపినట్టిభా ♦ ర్గవునికంటెఁ
బద్మనాభునివామ ♦ పాదము నొకసారి, బెగడఁ దన్నినయట్టి ♦ భృగునికంటె
సారెలి బ్రహ్మేంద్రాది ♦ సురలతో నెదిరించి, సృష్టికిఁ బ్రతిసృష్టిఁ ♦ జేసినట్టి
తే. ఘనుఁడ నాకంటెఁ దక్కిన ♦ మునులకంటె
నెంచి చూడఁగ నీతపం ♦ బించుకేని
మిగుల నున్నదె నిను నీవు ♦ పొగడుకొనఁగ
మేలు గాదు వసిష్ఠ యీ ♦ వేళఁ జనుము. 94

చ. అని పలుమూఱు గాధిసుతుఁ ◆ డాగ్రహవిగ్రహబుద్ధి నాడుటల్
విని వినయాధికుం డతివి ◆ వేకవిచక్షణుఁ డవ్వసిష్ఠుఁ డి
ట్లనియెఁ ననూనవాక్పటుశ ◆ రార్భటి నివ్వటిలంగఁ గొల్వు వా
రనుపమశోకవిహ్వలధి ◆ యాకులమానను లై నసింపఁగన్. 95

చ. జలరుహబాంధవుం గలశ ◆ సంభవు మున్నుగఁ బన్నగాధిపుం
బిలువఁగ బంచి మానిసుర ◆ బృంద మెఱుంగ విధాత నేర్పు చె
న్నలర నతిప్రమోదనశు ◆ లై మనయిద్దఱతారతమ్యముల్
నిలుకడ సేయరే తగవు ◆ నీరును బాలును బోలె నయ్యెడన్. 96

తే. తలఁచి చూడంగ బుధజనా ◆ వలికి నెల్ల
వెలయు నాత్మప్రశంస గా ◆ వించుకంటె
నధికతర మైనప్రత్యవా ◆ యంబు లేదు
గాన నీమాట నిక్కంబు ◆ గాధితనయ. 97

చ. క్రిమ మెఱుఁగంగ లేక ఫణి ◆ కంకణుతోడుత నూరిజోగులన్
సమముగఁ జూచినట్లమిత ◆ సత్వచరిత్రు జగత్పవిత్రు దు
గ్దమరిపురాజికాననవి ◆ దాహసముజ్జ్వలవీతిహోత్రు స
ద్విమలవిచిత్రగాత్రుఁ బృథి ◆ వీజనచారుసరోజమిత్రునిన్. 98

క. నిరతప్రతాపజితభా
స్కరుఁడు హరిశ్చంద్రసుగుణ ◆ సాంద్రునితోడన్
గురు తెఱుఁగ లేనికతమున
సరి చూతురె నృపపిశాచ ◆ సంఘము నెల్లన్. 99

మ. శరదిందుప్రతిభాయశుం డగుహరి ◆ శ్చంద్రక్షమాభర్త క
య్యరకాలంగలవార్లలోపల సహ ◆ స్రాంశంబు లిద్ధారుణీ
వరసంఘుంబులఫాలభాగములపై ◆ వ్రాయంగ లేకున్నయ
ప్పరమేష్ఠిం గని రమ్మ లెమ్మ తుది నీ ◆ పంతంబు చేకూరెడిన్. 100

శా. పారావారగభీరు భూరికరుణా ◆ పారీణు సత్యవ్రతా
చారుం దీనశరణ్యు ధర్మనిరతున్ ◆ సర్వజ్ఞుఁ జంచచ్ఛుభా

కారుణ్ శాశ్వతపుణ్యశీలు నెఱుఁగం ◆ గా లేక దూషింప నీ
నో రెట్లాడె సమస్తలోకబాంధవు ◆ న్యాన్ ధన్యు రాజన్యునిన్. 101

మ. ధరణీచక్ర మవక్రభూరిశరదో ◆ ర్దండాగ్రభాగాంచితో
ద్ధురుఁడై యున్నఁగ దీవు లేఁడిట జయ ◆ స్తంభంబు లత్యున్నత
స్థిరవృత్తిన్ దగ నిల్పి దుష్టజనులన్ ◆ శిక్షించి సాక్షాన్మహీ
శ్వరుఁ డైనట్టి త్రిశంకుసూనుఁడు హరి ◆ శ్చంద్రుండు సామాన్యుఁడే. 102

తే. అఖిలలోకైకసామాన్యుఁ ◆ డయ్యు మహిమ
తెలియఁ జాలక నీవు నిం ◆ దించి నంత
ఐన్నె దఱుగునె విను దీని ◆ వలన నీకు
వాసి దొరకునె కద వృథా ◆ యాస మిదియు. 103

చ. ఇటునలె నశ్వశిష్టుఁ డన ◆ నెంతయుఁ గౌశికుఁ డాగ్రహంబుచేఁ
బెటపెట పండ్లు దీటుకొని ◆ భీకరుఁ డై కర మప్పళించుచున్
బటుతరలీల నందఱు స ◆ భాసదు లాత్మ భయంబుఁ జెంద వి
స్ఫుటగతి మీఱ ని ట్లనియె ◆ భూరిగభీరనినాదవైఖరిన్. 104

చ. పలననివైర మేల బల ◆ వద్విధ మంచుఁ దలంచి చూడ బె
ట్టలిగితి నేని హస్తిమశ ◆ కాంతర మెన్నఁగ నీకు నాకు న
వ్వల బహుపుత్త్రశోకమున ◆ వందురఁ జేయనె నిన్ను మున్ను దాఁ
దెలియక కొండతోఁ దగరు ◆ దీకొని తాఁకినఁ గ్రుంకఁ బోవునే. 105

క. నిక్కంబుగ ధరణీపతు
లెక్కడ సత్యవ్రతంబు ◆ లెక్కడ మహిలో
నెక్కకు నిర్జరలోకం
బక్కజముగ సంభవించు ◆ నట్టిది గాదే. 106

ఉ. నెయ్యము మీఱ నొక్కధర ◆ ణీధరకీటము మేఁటిఁ జేయుచున్
బుయ్యనిపూఁతఁ బూసి బలు ◆ పొంకపుమాటలు కొన్ని పన్ని నీ
వియ్యెడ నున్ననన్ను బెద ◆ రింపఁగఁ జూచెదు మేఁటి వౌదు తే
లియ్యఁదనంబు నే నడుగ ◆ ధీరులు భీరుల నాశ్రయింతురే. 107

మ. బలభిన్ముఖ్యసుపర్వు లెంతయు మదిన్ ♦ భావించి శంచద్గతిన్
బలుమాఱుం దల లెత్తి నవ్వఁగ వృథా ♦ భంగంబు వాటిల్ల నీ
కలహంబైనఫలంబు గల్గు నెకస ♦ క్కెం బాడ నీతోడ నే
నలఘుప్రౌఢి వహింప నీమనసుఁ ద ♦ థ్యం బేని వర్ణించెదన్. 108

ఉ. ఉత్తరసత్యవాక్యవిన ♦ యోచితభూరిగుణప్రసిద్ధిచే
నరపతు లేమి లెక్క సదు ♦ నాలుగులోకములందుఁ జూడఁ గి
న్నరసురయక్షకింపురుష ♦ నాయకులం దొకఁ డైన లేడు ని
ర్భరమహిమప్రభావమునఁ ♦ బన్నిద మిత్తుఁ బురారి సాక్షిగన్. 109

ఉ. మాటికి నొక్కమర్త్యు నన ♦ మానచరిత్రుని గాఁ దలంచె దీ
బూటక మేల యేవి సమ ♦ పూర్వము నీడలఁ జుట్టినట్టి జం
జాట మడంపఁ జాలుదు న ♦ సాధ్యము లేదు తలంచి చూడ నీ
మాటలు నమ్మఁ జాల నను ♦ మానము వాయ నుపాయ మెంచెదన్. 110

సీ. పూని నే వేగంబె ♦ భూతలంబున కేగి, నీవు చెప్పినవగర ♦ ణీశుఁ గాంచి
పరికించి [illegible]మాట ♦ పాయ నేరుపు సేసి, పెక్కుమాటలు పన్ని ♦ యుక్కడించి
వలనొప్ప బహుదుఃఖ ♦ వార్ధిలో మునిఁగించి, కొంచక ధన మెల్లఁ ♦ గొల్లలాడి
పాటి దప్పఁగఁ బద ♦ భ్రష్టుని గావించి, ధృతి మాలి యింటింటఁ ♦ దిరుగఁ జేసి

తే. కులము దొలఁగఁగ జగ మెల్ల ♦ గురు తెలుంగఁ
జిత్త మెరియంగ నే నెంతో ♦ చింతఁ జెంద
నిక్క మీమాట నా పూన్కి ♦ నివ్వటిల్లఁ
దఱుమ గాఁ గల్ల లాడింతు ♦ ధరణిపతిని. 111

ఉ. ఇందుకు నీమనంబున నొ ♦ కించుక నిర్భయ మంది యున్న నే
డిందఱు చూడ వేగఁ బృథి ♦ వీతలనాధునిపాలి కేగి యా
కందువ తెల్పి చిత్తమునఁ ♦ గల్గుభయం బడఁగించి రమ్ము సం
క్రందనుతోడ మున్ను నడి ♦ గా వినఁ జేసినవాసికై తగన్. 112

క. అని పల్కిన గాధిసుతుం
గనుఁగొని సుగుణప్రభావ ♦ గాంభీర్యదయా

వననిధి మృదుమందస్మిత
మెసయఁగ ఘనుఁ డవ్వసిష్ఠుఁ ♦ డి ట్లని పలికెన్. 113

తే. గీ. మాఁట లిఁ కేల పుట్టిన ♦ నాఁటినుండి
యధికతర మైననిత్యస ♦ త్యవ్రతంబు
వెన్నలో నిడి పెంచెనా ♦ విభునితల్లి
కాదు నీచేత విడఁబాయ ♦ గాధితనయ. 114

ఉ. భూతలమందుఁ జేరి నినుఁ ♦ బోలుమునిప్రవరుల్ సహస్రసం
ఖ్యాతశతాయుతంబు లధి ♦ కంబుగ మాయలు పన్ని దుఃఖసం
జాతమనస్కుఁ జేసిన ని ♦ జంబుగ నెమ్మది నిల్పఁ డెన్న ని
ర్ధూతకళంకుఁ డాతఁ డనృ ♦ తోక్తులు దాఁ గలలోన నేనియున్. 115

సీ. దివసాధిపతి తూర్పు ♦ దెస నస్తమించినఁ, గులధరంబులు నేలఁ ♦ గ్రుంగఁ బడిన
జలధు లేఁడును నీటి ♦ జాడ లేకుండినఁ, బద్మసంభవుమాట ♦ పాటి చెడిన
సురనాథునెలవాలు ♦ గురిఁ దప్పి పోయిన, వలగొన్నబలుమిన్ను ♦ వ్రాలఁ బడిన
నవని కుమ్మరిసారె ♦ యనురీతిఁ దిరిగిన, జాతవేదుని వేఁడి ♦ చల్ల నయిన

తే. సకలపరిపంథిరాజన్య ♦ మకుటఘటిత
రత్ననీరాజనాలివి ♦ రాజమాన
చరణుఁ డైనహరిశ్చంద్ర ♦ జనవిభుండు
కల్ల లాడఁడు మది నైన ♦ గాధితనయ. 116

చ. ఎన్నఁ దరంబు గాదు ధర ♦ ణీశశిఖామణిసద్గుణంబు చే
సన్నియఁ జూప నేల బల ♦ వంతులు చింతిలి యున్న నైన నా
పన్నశరణ్యుఁ డుల్లమునఁ ♦ బల్కులఁ బొంకఁడు పల్కె నేని నేఁ
బన్నిద మిత్తుఁ బద్మభవ ♦ భర్గరమాపతు లెన్న సాక్షిగన్. 117

సీ. విను నీవు పలుమాఱు ♦ నను గేలి సేయుచు, నవ్యంగ బ్రాహ్మ్యంబు ♦ నను వొలంగి
నిజ మైన సత్కర్మ ♦ నియతి పే రడఁగించి, మెడ నున్నయుపవీత ♦ మెడలఁ జేసి
వపనంబుఁ గొని మోము ♦ వంచి యెల్లని మేని, సగ మొంటికంటి రా ♦ సభము నెక్కి
మనుజాధమకపాల ♦ మునఁ దప్తవారుణిఁ, దగ నెంచి పెడకేలఁ ♦ ద్రాగికొనుచు

తే. వంచనము గూడ జను లేవ ♦ గించి చూడ
మొగము సిరివీడ యాత్మ్యాది ♦ జ్మ్రఖముతోడఁ
బోవువాఁడ హరిశ్చంద్ర ♦ భూమిభర్త
పలుకు బొంకైన శితికంఠు ♦ పాద మాన. 118

చ. అన విని గాధినందనుఁడ ♦ హంకృతి దిక్కులఁ బిక్కటిల్ల ని
ట్లనియె మదీయకోపచటు ♦ లానలకీలలపాలు జేసి య
జ్జనపతి సత్యవాక్పటిమ ♦ సర్వము లే దన కీఁదరీతి చేఁ
దనరఁగఁ జేయ కున్న నుప ♦ ధంబుగ నే శపథం బొనర్చెదన్. 119

సీ. ముద మంది మదనారి ♦ పదపద్మయుగళంబు, లనిశంబు హృత్కంజ ♦ మునఁ దలంచి
ఫలమూలజలదళా ♦ నిలము లాహారించి, బహుశీతవాతోష్ణ ♦ బాధ లడఁచి
విజనస్థలంబున ♦ వేలు వత్సరములు, తపము చేసితిఁ గదా ♦ తత్ఫలంబు
సగ మిచ్చి పదునాల్గు ♦ యుగములు పలిమాలు, తుది లేని సామ్రాజ్య ♦ పదవి నిల్పి

తే. పిదప సుర లెల్ల ముద మొంద ♦ భిదురపాణి
దండ నేపార్ధ సరిగద్దె ♦ నుండి మగుడి
రాక పదునాల్గు మన్వంత ♦ రములదాఁకఁ
గోరి నిల్పు[illegible] హరుఁ [illegible]ది ♦ గురుఁ డెలుఁగ. 120

వ. అని యివ్విధంబున వసిష్ఠవిశ్వామిత్రు లతివిచిత్రప్రతిజ్ఞలు సేసినఁ దదీయప్రకోప సంజనితశిఖిశిఖాజాలంబు లేకీభవించిన. 121

సీ. తుది ముట్టె బ్రహ్మాండ ♦ మదరి తారలు జాలె, కర మొప్ప రవిచంద్రు ♦ గతులు దప్పె
జలధు లేడును బంక ♦ సంకీర్ణమై యుండెఁ, గులధరంబులు నేలఁ ♦ గ్రుంగఁ బడియె
భుజగాధిపతి నేలఁ ♦ బొరలి ఘోషిలఁ జొచ్చె, బెదరి దిక్కరులెల్ల ♦ బెగ్గడిల్లె
నెడ లేక పదిదిక్కు ♦ లదరి కావిరి గప్పె, భీతిఁ జెందె ననూన ♦ భూతకోటి

తే. ధాత బెగడందె సురరాజు ♦ చేతనున్న
భూరితర మైన కులిశంబుఁ ♦ బాఱ వైచి
చిత్త మెఱియంగ నొరచోట ♦ నొత్తి గిల్లి
తనువు గంపింప నవ్వేళ ♦ నణఁగి యుండె. 122

చ. పరువడిఁ బోయి నుఱ్ఱుకుచు ◆ బైఁబడి ద్రొక్కుచు దిక్కు లేమికిం
బొరలుచుఁ గాని లే యనుచు ◆ బోరగిలం బడి జారుచున్ మహా
తురమతు లై తలంచి శిథి ◆ దూఱుచు సారెకు వెచ్చ నూర్చుచున్
మృగనికరంబుఁ దా మరలి ◆ చూచుచుఁ బోయిరి కన్నత్రోవలన్. 123

క. గడగడ వడకుచుఁ జిత్తము
లదరఁగ జడ లదర మౌను ◆ లందఱు మునుగా
వడిఁ జని రిది తమపాలిఁటి
పిడు గని తగ నొకరి నొకరు ◆ పిల్వక వేగన్. 124

వ. తదవసరంబున వసిష్ఠవిశ్వామిత్రులు దేవసభామధ్యంబున నత్యద్భుతప్రతిజ్ఞలొనరించిరి గావున నయ్యెడ నెయ్యదియుఁ దలంపక నిజాశ్రమంబులకుం జని రంత. 125

ఉ. కంతుశిలీముఖంబు లధి ◆ కంబుగ గుంపులు చేయఁ గోయిలల్
అంతులు జేయఁ దేఁటిగుమి ◆ టాపులు మ్రోయఁ జెలంగి కీరముల్
పంతము మీఱఁ గూయ విట ◆ పంక్తుల నెంజిలి వాయ నెంతయున్
సంతస మొందుచుండఁ గ వ ◆ సంత మనంతకుఁ బొల్చె నయ్యెడన్. 126

సీ. కదు రైవకోకముల్ ◆ కులుకుగుబ్బలు గాఁగ, సమమీనములు లోచ ◆ నములు గాఁగఁ
దిన్నని తెలినీటి ◆ తెరలు పయ్యెద గాఁగ, శరపంక్తి కంచుక ◆ సమితి గాఁగ
శైవాలములు రోమ ◆ సమితిచందము గాఁగఁ సైకతంబులు కటి ◆ స్థలులు గాఁగఁ
గమఠంబు లెన్న మీ ◆ గాళ్లపొంకము గాఁగ, వరతరంగంబులు ◆ వళులు గాఁగ

తే. రమణ రత్నాకరుం డైన ◆ రాజుఁ జేరి
కొలువఁ బోయెడు నెలయాండ్రు ◆ కుల మనంగ
జగతిలోపలఁ గలనదీ ◆ జాత మెల్ల
మెండుకొని యుండెఁ గన్నుల ◆ పండు వగుచు. 127

సీ. చిగురాకు లడుగుల ◆ చెలువంబుఁ గావింప, సుమపాళి తొడవుల ◆ సొబగు జూడఁ
బుప్పొడి మైపూఁత ◆ పొంకంబుఁ దగఁ జేయ దేఁటిగుంపులు కచ ◆ స్థలుల నీనఁ
గుసుమగుచ్ఛంబులు ◆ గురుకుచంబు లనంగ, నలరుమొగ్గలు దంత ◆ ములనెసంగఁ
బికశుకార్భటు లతి ◆ ప్రియవాక్యగతి మీఱఁ, దగులతావళి బాహు ◆ దశ నెసఁగ

తే. మరునిచెలికాఁడు తముఁ జూడ ♦ నరుగుఁ దెంచె
ననుచు వేఁడుక లిగురొత్తి ♦ కొనలు సాఁగఁ
గాన నైయున్నశృంగార ♦ కన్య లనఁగఁ
గోరి చూపట్టె శుభకేళిఁ ♦ గుటజపాళి. 128

సీ. లరవంబులు సామ ♦ గానవైఖరి గాఁగఁ, బుష్పావళి శైత్యపూఁత ♦ భూతిగాఁగ
మధుపంబు లతులాక్ష ♦ మాలికారుచి గాఁగ, బహులతావళిజటా ♦ పటలిగాఁగ
చెలువైన శుకరాజి ♦ శిష్యసంఘము గాఁగఁ, జిగురులు కెంజాయ ♦ చెలువు గాఁగ
బువ్వులు ఫలితతతి ♦ పుండ్రభాగము గాఁగఁ, గోరకంబులు దంత ♦ గుణము గాఁగ
తే. జగతి నను వన వనమహీ ♦ జాత మెల్ల
భర్గపదపద్మసద్భక్తి ♦ పారవశ్య
కలితవిఖ్యాతి నవధూత ♦ గణము రీతి
వేడ్కఁ జెన్నొందు మధుమాస ♦ వేళయందు. 129

చ. మదనుఁడు తియ్యవింట గరి ♦ మం బగుతుమ్మెదబారు నారిచేఁ
బొదుపఁగ నెక్కుపెట్టి సమ ♦ యోచితపుష్పశిలీముఖంబు లిం
పొదవ నమర్చి పాంథతతి ♦ కుల్లము చల్లన సేయఁ జొచ్చెఁ దాఁ
దుదఁ దెగఁ జూడఁ దీసె నవి ♦ తోఁ దగ నంత వసంత వేళలన్. 130

వ. ఇవ్విధంబున సంతతానంతనితాంతకాంతిపరివర్ధమానం బగువసంతసమయంబున సకలభువనప్రసిద్ధసుస్నిగ్ధకీర్తిసాంద్రుం డగుహరిశ్చంద్రమహీమండలాఖండలుం డొకశుభముహూర్తంబున సకలమునీంద్రవిద్వద్బంధుమిత్రసమ్మతంబు గా నొక్కక్రతుతంత్రంబు విధికృతంబు గాఁ సమకట్టి తదీయనియమగనసంబు లనాయాసంబుగ మహాద్భుతవైభవంబునం గడతేర్చి చతుస్సముద్రముద్రితాఖిలక్షోణీతలంబునం గలమహీసురసముదయంబున కభ్యుదయంబుగ సమగ్రభూరిదక్షిణాద్యనూనదానక్రమంబునఁ బరిహృష్టమానసులం జేయుతెఱంగు మెఱుంగు వెట్టినట్లు జగద్విదితం బగుటయుఁ దా నత్తెఱం గెఱింగినవాఁడు గావున మనోవ్యాధిబాధితుం డగు గాధిసుతుం డాత్మగతంబున. 131

మ. సమయం బయ్యెడు నేఁడు మద్ఘనతరా ♦ శ్చర్యప్రతిజ్ఞాఫల
క్రమ మీడేర్పఁ ద్రిశంకునందనుని జే ♦ రం బోయి మాయావశ

భ్రమఁ జెందించి ధనంబు కొల్లగొని పైఁ ♦ బైఁ గల్ల లాడించు ని
క్కము దుస్సంధుఁ డరుంధతీపతి కహం ♦ కారంబు దూరంబు గన్. 132

తే. ఇవ్విధంబునఁ గడు వేడ్క ♦ నివ్వటిల్ల
జాగు సేయక తా మనో ♦ వేగి యగుట
నిఖిలభువనప్రసిద్ధుఁడై ♦ సెగడు గాధి
పట్టిఁ గనుఁగొనె సాకేత ♦ పట్టణంబు. 133

ఉ. చేరఁగఁ బోయి మానికుల ♦ శేఖరుఁ డిచ్చఁ జెలంగి తత్పుర
ద్వారము చెంత నిల్వఁ జెలు ♦ వం బలరార భయంబు మీఱ దౌ
వారికు లేగుదెంచి జన ♦ వల్లభుతో నెఱిఁగింప రాజు స
త్కారవిలాసభావిర ♦ తప్రీతుఁ డత్యనుకంప మీఱఁగన్. 134

క. ఎదురేగి తెచ్చి మునివరు
పదములు సేవించి యున్నఁ ♦ బావనుఁ డతఁ డ
భ్యుదయం బగు నని దీవన
లాదరించెను ప్రీతిసమంచి ♦ తోక్తు లెసంగన్. 135

చ. క్షితితలనాథుఁ డంత ముని ♦ శేఖరు నల్లనఁ దోడి తెచ్చి యం
దతులితభక్తితోడ నుచి ♦ తాసనమందు వసింపఁ జేసి స
త్కృతు లొనరించె వాసవుఁ డ ♦ తిప్రియలీల విరించిఁ గాంచి సం
భృతవినయోక్తిఁ బూజ లొన ♦ రించినచందమున దోఁప నయ్యెడన్. 136

ఆ. వా రనుజ్ఞ సేయ ♦ వరరత్నసింహాస
నంబునందుఁ దాను ♦ నధివసించె
నరుణుఁ డుదయపర్వ ♦ తాగ్రభాగంబునఁ
గానఁ బడినయట్టి ♦ కరణి దోఁప. 137

వ. అంతట. 138

మ. జగతీశుం డతిభక్తి నిట్లనియె న ♦ స్మద్భాగ్యసాఫల్య మ
య్యెఁ గదా నేఁటికి మిమ్ముఁ జూచుటకు మౌ ♦ నీంద్రా దయాసాంద్ర భూ
రిగుణాధార వచింప మీకు సరి లే ♦ రీమూఁడులోకంబులం
దగఁ జెప్పన్ భవదీప్సితంబు నిమిషా ♦ ర్ధం బేను గావించెదన్. 139

చ. అన విని సంతసించి విను ♦ మంతపుఁ జాలు బెటెంగి కాదె యీ
వనధిపరీతభూవలయ ♦ వాసనరేంద్రులచెంతఁ బోక నీ
వినయవిలాసవైభవవి ♦ వేకవదాన్యదయాసమగ్రస
ద్గుణగణనప్రసిద్ధిఁ గనుఁ ♦ గొంటి మదీప్సిత మెల్లఁ దీరఁగన్. 140

హర్షించి మేఘు నా ♦ కర్షించి మది నించి, వెస వారిబిందువు ♦ వేఁడి నట్లు
ఇచ్చ మెచ్చగుకోర్కు ♦ లిచ్చువేలుపుటావుఁ జేరి గుమ్మెడు పాలు ♦ గోరి నట్లు
తటిలోని నెటికల్ప ♦ తరు వాని సరిలేని, పసికాయ కాశించి ♦ కోసరి నట్లు
మెండైచతగుపైడి ♦ కొండదండకుఁ జేరి, వసిఁ గూడ నొకవీస ♦ మడిగినట్లు

తే. గీ. భూరిగుణసాంద్ర నీవంటి ♦ భూతలేంద్రు
నల్పదానంబు వేఁడెద ♦ నవధరింపు
కోరి నేఁ జేయుయాగంబు ♦ కొఱత దీర
ధనము నేఁడిమ్ము వివరింతు ♦ దాని విధము. 141

ఉ. ఏనుఁగు నెక్కి మానవుఁ డ ♦ హీనజవంబున నిక్కి చక్క నా
మానిక వంగుళీయుగస ♦ మస్థితి గా నెగమీఁటినంత పెం
పైనపదాఱువన్నె గలబంగరుతో ధనరాశి చేసి యా
దాన మొసంగి తేని క్రతు ♦ తంత్రము దీర ధరావరోత్తమా. 142

తే. అనిన హర్షించి నృపచంద్రుఁ ♦ డమ్మునీంద్రుఁ
గాంచి యిట్లను సత్కృప ♦ గల్గెఁ గాదె
నన్ను వేఁడినధనరాశి ♦ మున్ను గాను
వేగఁ దెప్పింతుఁ గైకొమ్ము ♦ విదితహృదయ. 143

క. అన విని జనపతిఁ గనుఁగొని
యనుపమగతి వెలయఁ జూచి ♦ హాసవిలాసా
ననుఁడై కడువడిఁ దగ ని
ట్లనె నొకకపటస్వభావ ♦ మనువు పడంగన్. 144

సీ. కీర్తింపఁ దగినయుం ♦ గిటిపెన్నిధానంబు, కర మొప్ప పెరటింటి ♦ కల్పకంబు
సిరు లీను నరఁ జాలు ♦ చేతిమాణిక్యంబు, కనుసన్న నరుదెంచు ♦ కామసురభి
రంగైనవాలుయుం ♦ గొంగుబంగారంబు, వాటమై మించుతం ♦ గేటిజున్ను
కొఱ లేనితటివోని ♦ గుజ్జుమామిడిపండు, భాసిల్లునక్షయ ♦ పాత్ర మగుచుఁ

తే. గరుణ నేపార్బిడ్డ వెనువెంటఁ ♦ గాచి యుండు
శంక కొలఁగించు మాకును ♦ జంద్రమౌళి
కోరి నిను వేఁడ మా కేమి ♦ కొఱఁత నీదు
మనసుఁ దెలియంగ వచ్చితి ♦ జనవరేణ్య. 145

చ. అనఘవరప్రభావ విను ♦ మక్కఱ గల్గినవేళ వచ్చి నీ
వనుపమభక్తి మా కొసఁగి ♦ నట్టిధనంబు జనం బెఱుంగఁ గై
కొనియెద నారకుండు మది ♦ గొమ్మని పల్కఱు బల్కెదేని మీ
జనకుని యాన శీతనగ ♦ జాతమనోహరు నానయే సుమీ. 146

తే. గీ. అనుచు విడఁబల్కి మునినాథుఁ ♦ డధిప నీకు
నాయురైశ్వర్యపుత్రపౌ ♦ త్రాభివృద్ధి
వెలయుఁ గా కని దీవించి ♦ వేగ మఱలి
పోయె నంత నిజాశ్రమ ♦ భూమి కతఁడు. 147

ఉ. తాపసుఁ డేగినంత వసు ♦ ధాపతి యిట్లని యెగ్గడించి సం
తాపముఁ జెంది లోకవిది ♦ తంబుగఁ దాఁ గడు వేఁడి నాఁడి ము
క్కోపి యితండు గాన విసఁ ♦ గూడని మాట దలంతు నేని పై
శాప మొసంగు నంచు మది ♦ సందియ మందితి నింద జెందఁగన్. 148

ఉ. మచ్చిక మీఱఁ జేరి వటు ♦ మాయల యాజకదారి కోరి నే
నిచ్చినవిత్త మెల్లక బ ♦ హిఃప్రియముల్ వచియించి మున్నుగా
మచ్చర మున్నచందమున ♦ మానుగ నాయెడ నప్పు వెట్టి తాఁ
జిచ్చొడిఁ గట్టిపోయె నిఁకఁ జేసెడి దేమి దలంచి చూడఁగన్. 149

మ. అడ వీరీతిఁ దలంచి కౌశికమహా ♦ ధౌర్త్యంబు వర్ణించి మ్రా
న్పడి నట్లుండి యొకింతలోనఁ బటుశుం ♦ భత్ప్రాభవోద్యద్గతిన్
అడలెల్లన్ విడ జిమ్మి శాంతమతియై ♦ యావీఁదఁ గా నున్నద
య్యేడు గా కంచుఁ జలింప కుండె జనలో ♦ కేందుండు సాంద్రద్యుతిన్. 150

సీ. ప్రబలదుర్జయభూరి ♦ పరపంథిరాజన్య, వారణఘోరకం ♦ ఠీరవుండు
వివిధోపదాఢ్యుడు ♦ ర్విషయలోభవ్యాధి, కాననోద్రేకద ♦ వానలుండు
హితభృత్యభూసుర ♦ శ్రితబంధుయాచకా, నీకచకోరసు ♦ ధాకరుండు
అఖిలజగన్మోహ ♦ నాకారనిర్ధూత, కందర్పశతకోటి ♦ సుందరుండు

తే. శంభుపదపద్మమకరంద ♦ సరళబిందు
మధురరసపానసముచిత్త ♦ మధుకరుండు

జగములన్నియుఁ దనకీర్తి ♦ నిగుడఁ జేయఁ
బొగడఁ జెందె హరిశ్చంద్ర ♦ భూమిభుండు. 151

ఉ. నీతిపథంబుతోడ జన ♦ నీజనకాదులరీతి శంభువి
ఖ్యాతివహింప నిర్దళిత ♦ కల్మషుఁడై కరుణాసమగ్రుఁడై
భూతల మేలుచుండె పరి ♦ పూర్ణకళానిధియో యనంగ కుం
తీతనయాగ్రగణ్య! గణు ♦ తింప పురందరవైభవోన్నతిన్. 152

క. అన విని మార్కండేయుని
గనుఁగొని సద్భక్తి మ్రొక్కి ♦ కడువడి కుంతీ
తనయుఁడు తదనంతరకథ
నిరుపింపు మటంచు వినయ ♦ విధి నడుగుటయున్. 153

చ. అతులితదివ్యరూప, విమ ♦ లాంచితకాంచనశైలచాప సం
తతకరుణాకలాప, పటు తాడితఘోరవిపద్దరిద్రదు
ష్కృతభవరోగతాప సుర ♦ సిద్ధమునీంద్రపురందరాదిని
కృతినుతద్రోశిపరితాప వర ♦ పన్నగభూషణ మంజుభాషణా. 154

క. కందర్పకోటిసన్నిభ
సుందరకమలాసనేంద్ర ♦ సురమునివిలస
ద్బృందనుతచరణ! శ్రీనగ
మందిర! సద్భక్తలోక ♦ మానసహంసా! 155

మాలిని. చటులకలుషశిక్షా సర్వలోకైకరక్షా
నిటలకలితనేత్రా! నిర్మలోద్యచ్చరిత్రా!
పటుతరవృషవాహా భక్తహృత్పద్మగేహా
కుటిలదనుజభంగా, కోటిసూర్యప్రభాంగా. 156

గద్య. ఇతిశ్రీమత్సదాశివకరుణాకటాక్షలబ్ధకవితావిధేయ వీరశరభశుభ
నామధేయప్రణీతంబైనహరిశ్చంద్రోపాఖ్యానంబను
మహాప్రబంధమునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీ

హరిశ్చంద్రోపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమద్భ్రమరాంబాకుచ
కోమలమహనీయకుసుమ ♦ గుచ్ఛవిహారో
ద్దామదృగంచితభృంగస
దామోదశుభాంగమల్లి ♦ కార్జునలింగా. 1

వ. అని యవ్విధంబున సకలసద్గుణగరిష్ఠుండగు యుధిష్ఠిరుం డడిగిన నిజతనుప్రభావిజిత బాలార్కుం డగుమార్కండేయుం డిట్లనియె. 2

ఉ. అంతట గాధిసూనుఁడు ని ♦ జాశ్రమభూమికి నేగి యాత్మలోఁ
జింత జనింప నిట్లనె న ♦ శేషవిశేషగుణాఢ్యుఁడైన భూ
కాంతుని బెక్కురూపముల ♦ కల్లరిఁ జేతుఁ జగం బెఱుంగ నా
పంతము సెల్ల వాసవుస ♦ భాభవనంబునఁ బల్కినందుకున్. 3

క. వెలయఁగ నిట్లని మనమున
సలలితగతిఁ దొలఁగి వాని ♦ చలమున మాయా
బలమున నొకకపటక్రియఁ
దలఁచెన్ భువనముల కద్భు ♦ తంబు జనింపన్. 4

ఆ. మానవేంద్రి నేల ♦ యీనినచందాన
ధాతకైన నెన్న ♦ దరముగాక
మిగుల బహువిధోగ్ర ♦ మృగపక్షిజాతంబు
కల్పితంబు జేసె ♦ గాధిసుతుఁడు. 5

వ. అయ్యవసరంబున తదీయమహాద్భుతప్రభూతమృగపక్షిసంఘాతంబు లవనితలంబునిండుకొని నిజప్రభావవిరాజమానరావంబులవలన నెంతయు నంత్యంత దిగంతంబులకు ప్రతిధ్వని వహింప జగత్కంపంబు గావించి నిండుకొని బ్రహ్మాండకోటరంబు చెముడుపడంజేయుచు

ధరణీతలంబునఁ గలపట్టణంబు లిట్టట్టు మట్టుపఱగించి పల్లెలు కొల్లలుగొని యగ్రహారంబులు నిగ్రహించి దేవాలయంబులలావణఁచి యేరులు మారఁగొని తటాకంబులు పత్రాలుసం జిమ్మి కూపంబులరూపుమాపి బావులలావు జెఱచి మహీజంబులమట్టిమల్లాడి సస్యప్రదేశంబులు నశ్యం బొనర్చి కొండలు బెండుపరచి జనంబులఁ దృణలీలఁగొని పశునికరంబుల మశకంబులపోలికం జిదిమివైచుచు లెక్కింప నశక్యంబై యెక్కడఁజూచినఁ దామయై యాహింసానహోరాత్రంబు లెడతెగక తాత్రివిహారంబున జగత్సంహారంబు సేయుచుండె నప్పుడు. 6

చ. కడువడి కంటినీటికల ♦ కాల్వల నీదుచు రోజుచు న్వెసన్
గడగడ మేను లందఱికిఁ ♦ గంపముఁ జెంద నమంద మైనయా
చిడిముడిపాటుతోడ హత ♦ శేషమహీజను లాననంబులన్
బడలిక మీఱ భూవిభుని ♦ పాలికి నేగి భయార్త చిత్తులై. 7

మ. అవనీవల్లభ చిత్తగింపు మిదిప ♦ ర్యంతంబు నిర్దోషమై
భవదాజ్ఞాపరిపాలనంబున జగ ♦ త్ప్రఖ్యాతలీల న్మహో
త్సవవైచిత్రి ఘటిల్ల నిత్యవిలస ♦ త్సౌఖ్యాబ్ధిపై దేలి దు
ర్భవరోగాదిదరిద్రదుఃఖము దలం ♦ పంగాన మెన్నం డిలన్. 8

గీ. విమలచారిత్రి మేము గా ♦ వించినట్టి
భాగ్యమో గాక భవదీయ ♦ పాపచయమొ,
ధర్మవైకల్యమో గాని ♦ తలఁపరాని
కీడు వాటిల్లె నరవర ♦ క్లేశ మొదవ. 9

ఉ. ఎట్టని చెప్పవచ్చు ధర ♦ ణీశ మెకంబులు పుల్గు లెన్న నే
పట్టునఁ జూడ నీవు పరి ♦ పాలన చేయుధరిత్రినిండి యి
ట్టట్టు చలింపనీక మను ♦ జావళిఁ మీద దవానలంబు పైఁ
జుట్టినచంద మయ్యె నిది ♦ చూడ వినం గడుచోద్యమయ్యెడిన్ 10

ఉ. పన్నగ భూజను ల్వడిన ♦ బన్నము లెన్నగరాదు సంతతా
పన్నశరణ్య నిర్మలవి ♦ భాసితకీర్తి వదాన్యసత్యసం

పన్న సుహృత్కులీనహిత ♦ బంధుసుధీజనమాన్య ధన్య నీ
మన్ననలేక యున్న తర ♦ మా మెలఁగ న్మముబోటివారికిన్. 11

గీ. ఘోటలిం కేల జనపాల ♦ నేటిదాక
నెండకన్నును నీడక ♦ న్నెఱుఁగనీక
యరసి తలిదండ్రిరీతి నం ♦ దఱిని బ్రోచి
మొగముఁ జూడక కడనాడఁ ♦ దగునె నీకు. 12

సీ. భువిమీఁదపట్టణం ♦ బులు మట్టిమల్లాడె, పల్లెలసొబగెల్లఁ ♦ గొల్లగొనియె.
నిమ్మైనదేవాల ♦ యమ్ములు పడఁ గ్రిమ్మె, కూపజాలమ్ముల ♦ రూపుమాపె
పటుతటాకంబులో ♦ కట్ట లేల నణఁగించి, సస్యభూముల పేరు ♦ సమసివైచి
ఫలమూలవనరాజి ♦ కులనాశ మొనరించి, మానైనసరసులు, మంటఁ గలిపి

గీ. ధరణిమీఁదటఁ జరియించు ♦ నరగజాశ్వ
పశుసమూహంబుఁ బోనీక ♦ పట్టి చంపె
వంచనములేక మృగపక్షి ♦ సంచయంబు
క్షితితలాధీశ యేరీతి ♦ బ్రదుకఁగలము. 13

వ. అని యీవిధంబున నెవ్వగ నివ్వటిల్ల సర్వసుమతీజనంబులు మన్నింపు మని విన్నవించి
నం బ్రసన్నాననుండై భానుకులప్రదీపకుం డగుహరిశ్చంద్రమహీమండలాఖండలుం డక్షీ
ణంబగునిజకటాక్షనిరీక్షణంబుల నందఱి నీక్షించి తదర్హపరికారంబు తాంబూలజాంబూన
దాంబరాభరణాద్యనూనసన్మానసంధానసముత్సాహబహూకరణప్రియవాగ్విశేషంబుల న
శేషప్రమోదమానసులం జేసి వారలం బిలిచి గారవించి మీకందఱ కానందం బగు తెఱంగున
ముంగల యేపు రేపకడ చటులభటసమేతంబుగా వాహ్యాళివెడలి సమగ్రదుష్టమృగసంచ
యంబు పంచత్వంబునొందించెద నదిపర్యంతంబు సుఖంబుండుఁ డని వీడుకొల్పి మహోన్నతదివ్య
రత్నసింహాసనాసీనుండై సత్కథాప్రసంగంబులఁ బ్రొద్దు గడుపుచుండె నంత. 14

సీ. అపరదిగ్భామిని ♦ కై ప్రాగ్దిశాకన్య, పట్టెడు నునుగెంపు ♦ పళ్లెమనఁగ
హరతాండవాగ్భటి ♦ నడరి జాఱినదివ్య, భాసురం బగుమేలు ♦ పతక మనఁగ
రూపింప నలరాజు తూపులమొనఁ గాఁచ, చాయఁదిద్దిన నుసు ♦ సానయనఁగ
గగనాంగనాకర ♦ గ్రస్తనిస్తులరత్న, సౌవర్ణముకురికా ♦ చక్ర మనఁగ

గీ. అలరి చదలేగు జలజారి ♦ కైతలంచి
కాన్కగాఁ బంపు సౌగంధి ♦ కం బనంగ
కోరికలు నిండ పడమటి ♦ కొండదండ
మెండుకొనియుండెఁ దీవ్రాంశు ♦ మండలంబు. 15

సీ. సురరాజు దైత్యులఁ ♦ బరిమార్ప దంభోళి, ఘాతచేఁ బడురక్త ♦ ధాతువనఁగ
నినుఁ జూడ నపరది ♦ గ్వనజాక్షి గట్టిన, చెలువంపు చెంగావి ♦ చీరయనఁగ
వరుణాభిమతవైభ ♦ వక్రీడ నెగసిన, రమణీయకాశ్మీర ♦ రజమనంగఁ
బరికింప నపరాద్రి ♦ పైఁ గల్గువనవాటి, ననచిన చిగురాకు ♦ మొనలనంగఁ

తే. బశ్చిమాంభోధిసంభూత ♦ బహుళరత్న
లలితశోభాతిశయశాఖ ♦ లౌననంగఁ
బ్రబలబంధూకకుసుమవి ♦ భ్రమ మెసంగ
సాంద్రరాగంబు చూపట్టె ♦ జనవరేణ్య. 16

చ. పరగఁ ద్రిశంకునందనుని ♦ భానురసత్యకలాపరూపవై
ఖరి గనువేడ్కఁ దాఁడ సుర ♦ కామిను లభ్రపదంబులందు ని
వ్వెరపడి మాదుముండ నతి ♦ విస్మితనేత్రికనీనికారుచుల్
ధరణితలంబు నిండె నన ♦ బట్టముగాఁ గనుపట్టెఁ జీకటుల్. 17

తే. మనసుఁ దతిపాంథతతిమీఁద ♦ మచ్చరమున
దండువెడలించునవ్వేళ ♦ దలఁచి సురలు
కూర్చి పంపినముత్యాల ♦ గొడు గనంగ
గగనమున నిండె తారకా ♦ గణము లపుడు. 18

చ. అనుపమనిత్యకీర్తివిశ ♦ దాతిశయంబు జగంబు లన్నియున్
మునుకొని నిల్చినట్టినృప ♦ ముఖ్యుఁ ద్రిశంకుతనూజు భక్తిచేఁ
గని తనహృద్గతప్రబల ♦ కాళిమఁ బాయ నుపాయమబ్బెనేఁ
డని కలపోయునేర్పున సు ♦ ధాకరబింబము దోఁచె తూర్పునన్. 19

సీ. పొంలుపొంద సిరితోడఁ ♦ బుట్టినచందంబు కువలయానందంబు ♦ కూర్చువిధము
రమణీయమై యొప్పు ♦ రాజాభిధానంబు ఘనకళాసిద్ధిశబ్ద ♦ గౌరవంబు

దితపంకజాతతా ♦ డితసమాభివ్యక్తి మానితవిబుధర ♦ క్షానురక్త
విమలజైవాతృక ♦ విఖ్యాతనియమంబు వసువులవెదజల్లు ♦ వైభవంబు

తే. వెలయు నాకకొన్నిగుణములు ♦ గలిగె నేని
హరివచస్థితి లేకున్న ♦ దైనఁ గాని
చందురుఁ డెనవచ్చు మనుజేంద్రు ♦ చంద్రుతోడ
ననుచుఁ జనులెన్న శీతాంశుఁ ♦ డలరె నపుడు. 20

చ కలువలు రేగెఁ బద్మముల ♦ గర్వము దాఁగెఁ జకోరదంపతుల్
బలువునవీఁగెఁ భూరిమద ♦ బంభరపంక్తులు గ్రాఁగె చీకటుల్
నిలువక యేఁగె చక్రిముల ♦ నేరుపులాగె మరాళిరాజియు
న్వలిగొని లోఁగె నంత బలు ♦ వెన్నెల వెన్నెలగాయునయ్యెడన్. 21

ఉం. కినుక వహించి పేరుగల ♦ కీరతురంగము నెక్కి ముందు రాఁ
బనిఁగొని తియ్యవింట నుమ ♦ ఫల్లము గీల్కొనఁ జేసి వాసి గై
కొని తెగనిండఁదీసి విట ♦ కోటికి గుండె దిగుల్లనంగ న
మ్మనసిజుఁ డేయఁ జూచెఁబలు ♦ మారు చలంబున దోర్బలంబునన్. 22

వ. అంత నమ్మహీకాంతుండు దివసావసానోచితకృత్యంబులు విధిక్రమంబున నిర్వర్తించి సభాసదులకు విద్వద్బంధుమిత్రభృత్యాదిసముదయంబున కతిముదంబున నిజనివాసములకరుగనియమించి తానును వినూత్నవరరత్నభర్మమయనిర్మితంబగు చంద్రశాలాతలంబు డాయంబోయి నిష్కళంకంబగుహంసతూలికాపర్యంకంబున సుఖసుప్తుండయ్యె నయ్యవసరంబున.

గీ. తెలివిగలవేల్పు చీకటి ♦ దిండి యనఁగ
భానుఁ డరుదెంచె వినుఁ డంచు ♦ మానవులకు
వార్తలెఱిఁగించు వేగుల ♦ వాఁడనంగఁ
జొక్కమైనిల్చె వేఁకువ ♦ చుక్క యపుడు. 25

గీ ప్రబలసాఫల్యసంసద్వి ♦ పాకమగుచు
వెలయుపురికాపుతేలవరి ♦ కులమె కాక
చతురఘటికానియామక ♦ తతులనంగఁ
దామ్రచూడౌఘనాదసం ♦ తతు లెసంగె 26

గీ. తనశరంబులు దొనఁజేర్చి ♦ మనసిజుండు
మరలి విటకోటిపై వేఁట ♦ మానియుండె
నంత మ్రోయుత్తసద్ద్విజ ♦ రావతతులు
తెలివిమీఱంగ నాడాడ ♦ దీటుకొనియె. 26

చ. కలువలమేలుదీఱె నడి ♦ గా మధుపంబులు గేరెఁ దారకల్
వెలవెలబాఱె మిందుకొను ♦ వెన్నెలజాఱెఁ జకోరపాళికిం
జులకదనంబు జేరెఁ బలు ♦ సొంపునఁ దూరుపు తెల్లవాఱె నే
ర్పొల్లయుగ హంసచక్రతతు ♦ లొక్కట మీఱె వచింప నయ్యెడన్. 27

మ. ఘనతేజోమయుఁడైనశౌరి సముద ♦ గ్రధ్వాంతలీలావిధం
బను దైత్యేంద్రు వధింపఁబూని చటులో ♦ ద్యత్కోటివిద్యుత్ప్రభా
వినుతంబై తగుచక్రమంపె నన భా ♦ వింపంగ పూర్వాద్రిపైఁ
గనుపట్టెన్ దిననాథబింబము జగ ♦ త్కల్యాణసంసిద్ధికిన్. 28

వ. అంతట నత్యంతసద్గుణసాంద్రుండగు హరిశ్చంద్రధరిత్రీమండలేశ్వరుం డర్వాక్రమంబున మేలుకొని నిత్యకృత్యంబులు నిర్వర్తించి విచిత్రగంధమాల్యాంబరాభరణభూషితుండై సార్థకంబగు ధరిత్రీరక్షణార్థంబు దుష్టమృగపక్షిసంచయంబు పంచత్వంబు గావించు తలంపున సొంపుమిగిలిన సమగ్రరత్నరాజనీరాజితంబగు కనకరథంబు మహాజవంబున వినయవివేకవిద్యాప్రవీణతానిందితానూరుండగు సారథి గొని తేరసకలధర్మసంపదాచార వివేకవతియగు చంద్రమతియును, నిజతనుప్రభావవిజితమనోజుం డగుతనూజుండును వినయవిద్యాప్రవీణకారుణ్యమూర్తియగు సత్యకీర్తియుం దానునుగూడ రథారోహణంబుచేసి శుభముహూర్తంబునఁ బురద్వారంబు వెడలి తదగ్రసహచరులైనజనంబుల వెనువెంట రా నియమించి మహత్సరిదరణ్యంబులచాయఁ గొని చనుచుండె నప్పుడు.

సీ. కొదమసింగంబులఁ ♦ గుదిగూర్చి పెడకేలఁ, బట్టి పొట్టలు వ్రచ్చు ♦ దిట్టతనము
ఈనినపులినైన ♦ నెదిరించి పోనీక, కోఱల విడఁదన్ను ♦ గారవంబు
తత్తరింపక మత్త ♦ దంతావళము నైన, గెంటి ధారుణిఁ గూల్చు ♦ బంటుతనము
బెదరి పాఱెడు లేడి ♦ పిల్లలగమి నైన, సరిమించి విదళించు ♦ నెఱతనంబు

తే. కలిఁగి బలువిండ్లు చిల్లకో ♦ లలు బెడంగు
నీలికాశల తలవ్రుల్లు ♦ నిగుడ మేని
పొలుపు మిడిగుడ్లు జేగురు ♦ బొట్టు లమరు
వేఁట కను వైనభటకోటి ♦ దీటు కొనఁగ. 30

సీ. పిడిగాడ్పు బెట్టిలి ♦ వెండిగుండు తుపాకి, సురగాలి పులిచార ♦ కొఱవిముద్ద
మెఱుఁగుఁదీగె మెకాల ♦ మిత్తి చాయలకూన, పిడుగుతున్క పిరంగి ♦ పెద్దజల్లి
గడుసు పైడిసలాక ♦ గద్దరి సివ్వంగి, పుణుగుజేగురుకొండ ♦ బొద్దుఘంట
భైరవి రణభేరి ♦ బలుపోతురక్కసి, మండగి జగడాల ♦ దిండి యనెడి

తే. జాగిలంబుల నవరత్న ♦ జాతరూప
పట్టికలతోడ మెడఁ జుట్టి ♦ గుట్టు మీఱఁ
గుల్కు మేల్వన్నె బంగారు ♦ గొలుసు లమరఁ
గట్టి వెనువెంట నిల్పఁ జే ♦ పట్టి రపుడు. 31

ఆ. తళుకు మించు బైరి ♦ జలఁగట్టె లగడును
జాళువంబు చేసి ♦ చంచలంబు
వారణంబు సాళు ♦ వం బాదిగాఁ గల
కుల్కుఁజెందు డేగ ♦ గుంపులందు. 32

చం. సలలితదివ్యహేమముపిల ♦ సద్ఘనరత్ననియుక్త మైనయా
బలుపగుదోరెముల్ చమట ♦ పాతలు బొద్దులు గజ్జె లెంతయున్
గులికెడుపడ్డెముల్ పికిలి ♦ కుచ్చులు మేలగునత్తెముల్ ధరన్
వెలయఁగ వేటచంద మొక ♦ వింత గనంబడుచుండె నయ్యెడన్. 33

చ. చలమున భూపభుం డరుగు ♦ జాడ హుటాహుటితోడ సాహసో
జ్జ్వలు లనఁ జాలు నేర్పరు ల ♦ సంఖ్యము డేగల జాగిలంబులన్
బలుపడి వెంటఁ గూర్చుకొని ♦ పైకొని చేకొని కాంచి రమ్మహా
విల్లమృగపక్షిజాతతరు ♦ బృందవిశాలము వింధ్యశైలమున్. 34

చ. నరవరముఖ్య భానుకిర ♦ ణంబులకుం దెలు పీక గాలికిం
జొరవ యొకింత లేక పరి ♦ శుద్ధసముజ్జ్వలవారిధార లే
తెరువునఁ జాఱ నీక సము ♦ దీర్ణమహాశనిఘాత లేమియుం
సరకును గాక పై నిసుక ♦ చల్లిన రాలని కాననంబునన్. 35

మ. ధరణీనాయకుఁ డంతలోన ఘనకో ♦ దండంబు చేఁ బూని భా
సురలీలం గుణ మెక్కు వెట్టి శరధుల్ ♦ శోషిల్ల ఘోరాస్త్రి మా
సరణిం భోరు కలంగ వింట వడిగా ♦ సంధించి దోర్దర్పవై
ఖరి గానం బడ రా వెసం దిగిచె నా ♦ కర్ణాంతపర్యంతమున్. 36

శా. ఈరీతిం గనుఁగొంపు సొం పెసఁగ రా ♦ జేంద్రుండు సాంద్రద్యుతిన్
క్రూరాస్త్రంబు ఘటిల్లఁజేయువడికిం ♦ గీర్వాణు లగ్గింప శౌ
ర్యారూఢిన్ విలసచ్ఛతాంగమున దా ♦ నాలీఢపాదస్థుఁడై
భూరిధ్వానము దిక్కులం గలయ నం ♦ భోరాశి ఘూర్ణిల్లఁగన్. 37

చ. అలయక సాధురీతి లలి ♦ తాననుఁడై ధరణీవిభుండు న
వ్వాలయ్యగ సేయువిద్య శర ♦ మొక్కటియుం బది నూరు వేలు ల
క్షలు శతకోటు లర్బుద వి ♦ శాలము లై జగ మెల్ల నించె నా
జలరుహనాభుతో నెనయు ♦ చందము నందము దోర్బలంబునన్ 38

ఉ. బాణము వెంటఁ బూని గిరి ♦ బట్టుట తీయుట వేయు టేమియున్
గానఁగ రాక నిర్జరని ♦ కాయము లాత్మఁ దలంచి చూచి మే
లౌననఁ గార్ముకంబు వల ♦ యాకృతిఁ జెందిన ధారుణీపతిన్
మానుష చక్రిపాణి గరి ♦ మం బగునంచు వచింతు రెంతయున్. 39

సీ. ధరణీశుశరపరం ♦ పరలచే ధరచాప, కట్టుగాఁ బడుఘోర ♦ కాననంబు
కాననహతవేగ ♦ గతిచేత వడి దక్కి, కూలెడు సింహశా ♦ ర్దూలచయము
సింహశార్దూలని ♦ ర్జితభావ మెఱింగి, చచ్చెడు వేదండ ♦ సంచయంబు
వేదండనరఘాత ♦ వినిహతనిర్ఘాత, సమదఘోరవరాహ ♦ జాలకంబు

తే. విగతజీవవరాహసం ♦ వీక్షణమున
మడియుశశ భల్ల శల్యక ♦ మహిష ఖడ్గ

గండభేరుండ వానర ♦ గవయ భుజగు
లాదిగాఁ గలమృగజాత ♦ మవనినాథ. 40

చ. జనవిభుఁ డిట్లు క్రూరమృగ ♦ జాలము లొక్కని మేషమాత్రలోఁ
మునియలు సేయఁ దద్దళిత ♦ దుర్భరరక్తనదీప్రవాహముల్
గనుఁగొనుభూతకోటులకుఁ ♦ గాల్నడ చాలక నోల లాడుచున్
మునుగుచు లేచుచుండె నను ♦ మోద వినోద నినాద వైఖరిన్. 41

ఉ. అంతట భూవిభుండు రుచి ♦ రాననుఁడై ధను వెక్కుడించి కా
లాంతకకింకరప్రతిభ ♦ టావళికిం గనుసన్నఁ జేయ దు
ర్దాంతపటుప్రతాపసము ♦ దగ్రవిహారము లేర్పరింప ని
శ్చింత వహింప రోసి హత ♦ శేషమృగంబుల డాసి వేడుకన్. 42

ఉ. పాయక వేగఁ దచ్ఛ్వక ♦ పంక్తులపట్టిక లూడ్చినంతటన్
ఘూ యని బల్మెకంపు తెర ♦ గుంపులపైఁ బడి గిట్టి పట్టి ఘూ
రాయుతసింహసింధురవ ♦ రాహమహోనయభల్లుకాదులం
గూయఁగ నీక వేటపడిఁ ♦ గూల్చి గతానుల వేసె నయ్యెడన్. 43

క. వల లురులు తెరలు బోనులు
నలుగడ సవరించి మించి ♦ నానాగతులం
బొలియించి యొక్కటైనను
మెలఁగుట గనరాక యున్న ♦ మృగతతి నెల్లన్. 44

ఆ. జనవరేణ్యుఁ డనివి ♦ జాలక యామీఁదఁ
జటులగతివహింప ♦ భటచయంబు
కొమరుమీఱు డేగ ♦ గుంపుల సాధ్యంబు
గములవిడుపుఁ జూప ♦ గలియునపుడు. 45

క. పగఁ బోక తనివి దీఱక
ఖగమృగముల వెదకి చూచి ♦ కనరాకున్నన్
జగతీవల్లభుఁ గనుఁగొని
ఢగణితవినయప్రభావ ♦ మనుసంధింపన్. 46

చ. బలు వగుదంతముల్ పికిలి ♦ బంతులు జల్లులు చారపప్పు లిం
పెఁవడుకప్పురంబు గల ♦ హస్తివరాహజమౌక్తికంబు లే
కొలఁదిని లేనిపున్గు పులి ♦ గోరులు కస్తురి తేనె లేడిపి
ల్లలు మొదలైనవస్తుతతు ♦ లన్నియు కానుక లిచ్చి రంతటన్. 47

ఆ. మనుజవిభుఁడు చూచి ♦ మన్నించి వారికి
నరయ మెలర్ప బసద ♦ నం బొసంగి
తగుతదీయవస్తు ♦ తతు లెల్లఁ బేర్వేఱ
నొసఁగి రాకుమారుఁ ♦ డుత్సహించె 48

శా. ఈరీతిం ధరణీజనావనరతం ♦ బీడేర్చి చంచత్కృపా
ధౌరంధర్యసమగ్రశౌర్యవిలస ♦ ద్గాంభీర్యచాతుర్యవి
ద్యారాజీవవిలోచనుం డపుడు శు ♦ ద్ధస్వాంతుఁడై యుండి భూ
భారం బేర్పడఁ గీడు వాపి యనియెన్ ♦ భాసిల్లులీలాగతిన్. 49

చ. విను సచివాగ్రగణ్యా మన ♦ వీటికి దూరము వేఁటకై మహా
వనగిరిభూములం దరయ ♦ వచ్చితి మిచ్చట జాగు సేయఁగాఁ
జన దిఁక భాస్కరుండు నడి ♦ జాముఁన నుండెఁ బ్రచండవైఖరిన్
జనుదము సత్వరంబు గను ♦ సాయముగా సుగుణప్రభావమే. 50

ఉ. ఆడఁగఁ బోవుతీర్థ మెదు ♦ రైన తెఱంగున రంగు మీఱునీ
జాడ సమీపమందు విల ♦ సత్ఫలబృందతపోవనంబునం
దీడొకఁ డైనజాలనిము ♦ నీంద్రుఁడు మద్గురుఁ డవ్వసిష్ఠుఁడు
న్నాఁడు తదీయదివ్యచర ♦ ణంబులకుం బ్రణమిల్లఁగాఁ దగున్. 51

తే. అనుచు వివరించి జననాథుఁ ♦ డాప్తుఁ గూడి
తాను కులకాంత తనయుండు ♦ మాననీయ
విభవ మెసఁగంగఁ దే రెక్కి ♦ వేడ్క మీఱఁ
బోయె నంతఁ దపోవన ♦ భూమి కపుడు 52

ఉ. వారలు తేరు డిగ్గి ముని ♦ వల్లభుఁ జేరఁగఁ బోయి సత్క్రియా
చార మెలర్పఁ దచ్చరణ ♦ సారసముల్ గని మ్రొక్కి యున్న నా

భూరమణాగ్రగణ్యుఁ బరి ♦ పూర్ణకటాక్షనిరీక్షణంబుచే
గౌరవ మాచరించి హిత ♦ కార్యకలాపనిరూపణార్థమై. 53

క. ముదితాత్ముఁ డైనభూవరు
గదియఁగ రావించి మౌని ♦ కారుణ్యరసం
బొదవ రహస్యం బిది యని
తదనుగుణం బైనవాక్య ♦ తతి నిట్లనియెన్. 54

సీ. జననాథ వినుము నీ ♦ వినవంశమునఁ బుట్టి, నిర్మలసద్ధర్మ ♦ నియతిఁ దోఁగి
యసమానరూఢుడు ♦ ర్వ్యసనమత్తుండ వై, మానక యొకహీన ♦ మనుజురీతి
నతులపరిభావసం ♦ భృత మైననిజశక్తి, గానక పరరాజ ♦ ధాని విడిచి
సచివభార్యాపుత్ర ♦ సహితుండవై ఘోర, నిబిడకాంతారని ♦ ర్నిద్రసింహ

తే. శరభ శంబర శార్దూల ♦ శశక భల్ల
ప్రబలవృక జంబు కానేక ♦ బహువరాహ
సహిత వింధ్యగిరీంద్రదు ♦ స్సహతలంబు
గాన వచ్చుట యిది యేమి ♦ కారణంబు. 55

క. మించినపనులకు నేరము
నెంచం బని లేదు నిక్క ♦ మెన్నఁటి కైనన్
వంచన సేయక విను నేఁ
బంచిన చందమునఁ దిరుగు ♦ పార్థివముఖ్యా. 56

చ. తలపునఁ గోరిక న్మఱచి ♦ తప్పిన నిద్దురలోన నైన నే
కొలఁదిని జూడ భూరితర ♦ కోపవిషానలుఁ డైనయట్టిబె
బ్బులి యగుగాధిసూనునిత ♦ పోవనభూమికిఁ జేరఁ బోకు మ
వ్వల తలపొయుంపిగా నొరుగు ♦ వాంఛఘటింపకు మెన్నిభంగులన్. 57

తే. అనుచు బోధించి మునినాథుఁ ♦ డవనివిభుని
వీడుకొల్పుట కాత్మ వి ♦ వేకములను
దెలిపి గాధితనూజుండు ♦ కొలఁదిలేని
కపట మూహించి రాజేంద్రుఁ ♦ గలఁతు ననుచు. 58

సీ. క్రొత్తనీలఁపురంగు ◆ గుల్కెడుకనుదోయి, ముత్తెంపు సెలవి మించు ◆ ముద్దుమోము
పగడంపునునుగెంపు ◆ తగుకర్ణయుగళంబు, ధగధగమను పైడి ◆ తళుకుమేను
మెఱుఁగుపచ్చలచాలు ◆ మీఱుకోఱలచాలు, సరిలేనివజ్రంబు ◆ జడలు పొడలు
కోమరైనరాయంచ ◆ గమిరద్దు బలుముద్దు, గుల్కువెన్నెలయిమ్ము ◆ గుమ్ము బొమ్మ
ఆ. చెలువు బలువు నిలువు ◆ జిగి యును బిగి యును
గురువు బరువు మదము ◆ ముదము గల్గి
చెన్నుమీఱు పైడి ◆ పన్నెకురంగంబు
గల్పితంబుజేసెఁ ◆ గాధిసుతుఁడు. 56

క. మృగమా విను నీనేరుపు
తగుమాయలచేఁ ద్రిశంకు ◆ ధరణీశసుతుం
నగ నిండించుచుఁ జేకొని (ద)
దిగిచినగతి నీవుతోడి ◆ తెమ్మా యనినన్. 60

ఉ. పంచిన మంచి దంచు బలు ◆ బంగరురంగుకురంగ మంతలోఁ
చంచదనూనదేహరుచి ◆ శాఖలుదిక్తతులందుఁ బర్వ రా
యంచతెఱంగు దోప విమ ◆ లాకృతిచేఁ దనముద్దురద్దుపై
నించి చెలంగి కట్టెదుట ◆ నిల్చినఁ జూచి నరేంద్రుఁ డయ్యెడన్. 92
ఉ. అక్కట చంద్రమండలము ◆ నందెడబాసి విలాస మొప్ప నీ
చక్కటి కేగుదెంచె నొకొ ◆ సత్యము మూఁడుజగంబులందు నీ
చక్కదనంబు గానఁగ వ ◆ శంబగునే తగు లెల్ల మాని నేఁ
డిక్కడ నిల్చి దీనిఁ బడ ◆ సేయగ నేగతిఁ జేతు లాడెడిన్. 61
క. పొలియింపఁ బలుతెఱంగుల
నలయింపక సొంపుమీఱ ◆ నస్మత్క్రియచే
వలలొడ్డి తెచ్చి యిచ్చెద
నలఘుప్రియ మెసఁగ లోహి ◆ తాన్యున కనియెన్. 63
ఉ. సారథిమోముఁ జూచి విల ◆ సత్కరపల్లవ మంటి చూచి నీ
నేరుపుఁ జూడఁ గల్గె విను ◆ నేఁటికి భూరిగుణాఢ్య నిక్క మే

తీరున నైన మి న్నొరయఁ ♦ దేరు కనుంగవ ద్రిప్పి నంతలో
వారక చేరు మంచు నయ ♦ వాక్యములఁ గనుసన్న చేసినన్. 64

ఆ. జనపరేణ్యుమాట ♦ విని సూతుఁ డంతలో
తేరు గడపె మెఱుఁగుఁ ♦ దీఁగెరీతి
నదను చెదరు దోఁచె ♦ ననుభంగి వడితోడ
రం గెసంగ నక్కురంగమంబు. 65

సీ. కుప్పించి పడి దక్కి ♦ కుప్పింగి దిగ్గున లేచు, లేచి చయ్యన మోముఁ ♦ జూచి బెదరు
బెదరి పోవక నిల్చి ♦ బిగిఁ జెంది పరువెత్తు, పరువెత్తి వెంబడి ♦ మరలి చూచు
చూచి ముద్దులు గుల్కు సోఁగకన్నులు ద్రిప్పు, త్రిప్పి మానుల మేని ♦ తీటఁ గోకు
దీట గోకుచు మింటికి ♦ దెసకు వాలముఁ జాచు, చాచి జివ్వనబార్తి ♦ చప్పరించు

తే. చప్పరించుచుఁ దను దాసె ♦ సాగి నడుచు
నడిచి పైపై నీగ వ్రాలిన ♦ కడలు ద్రొక్కుఁ
ద్రొక్కి గుటి పెట్టి పాదరండ్లు ♦ దూర మరలు
మరలు జెందించె నాపైఁడి ♦ మాయలేడి. 66

ఉ. చేరగ నిల్చి పైఁ గపయుఁ ♦ జివ్వన దాటు మెఱుంగు రీతిచే
దూరమునందు నిల్చి కనుఁ ♦ దోయికి వచ్చి యొకింత ప్రొద్దుపై
తీరు పహింప నవ్వనుమ ♦ తీర్వరుచిక్కులఁ బెట్టి కొంచుఁ దా
భోరున గాధినందనుతి ♦ పోవనభూమికిఁ బోవు నయ్యెడన్. 67

శా. కోపం బాపక భూమిభుండపుడు నా ♦ కుం బాపమే మున్న దీ
కాపట్యం బొనరించుదీని దునుమం ♦ గా నంచుఁ దామ్రిత్తుఁడై
చాపం బెక్కిడి ఘోరసాయక మొకిన్ ♦ సంధించి దోర్వక్రిమ
వ్యాపారం బొసగంగ నేసె మునిమా ♦ యారూపసారంగమున్. 68

ఉ. మాయను మూలమై తగుర ♦ మావిభుతో సరి సేయవచ్చుభూ
నాయకముఖ్యుఁ డొక్కహరి ♦ ణంబను దానియెడం జనించుబ
ల్మాయలచేతఁ జిక్కెఁ దలఁ ♦ పన్ మహి నెంపటిపారికైనఁ జే
చాయలదీర్పఁగా విధిన ♦ శంబు భుజింపక దీర దేమియున్. 69

ఆ. పార్థివేంద్రుచేతి ◆ పటు బాణఘాతిచే
ఘోరలీల రక్త ◆ ధారలొలుకఁ
గంట నీరు జాఱఁ ◆ గాశికుదెసఁ జేరి
ఘోడుమనుచు లేఁడి ◆ గూలె నపుడు. 70

ఉ. అంతట రాజముఖ్యుఁడు ని ◆ జాప్తసతీసుతయుక్తుఁ డయ్యు ద
మ్మెంతయు క్షుత్పిపాస నల ◆ యింపఁగ నల్గడఁ దేరిచూచి యీ
చెంతల నీటికందువలు ◆ చెప్పెడివా రెవరో యటంచు దు
శ్చింత జనింప దైవగతి ◆ చే విహరింపఁ దలంచు నయ్యెడన్. 71

సీ. చందనమందార ◆ జంబీరపాటల, నాగలుంగలవంగ ◆ నారికేళ
కుటజహింతాలత ◆ కోలసాలకసాల, కుందకురంటక ◆ కోవిదార
మాలూరపిచుమంద ◆ మాతులుంగతమాల, ఫల్లాతిచంపక ◆ బంధుజీవ
క్రముకవటాశ్వత్థ ◆ ఖర్జూరకేతకీ, కాంచనోదుంబర ◆ కందరాళ
తే. నింబకరవీరమరువకా ◆ దుంబఖదిర, సింధువారశిరీషాద్య ◆ శేషమహిమ
గలిగిధరణీతలంబున ◆ ఘనత జెంది, పొల్చు గాధితనూజు త ◆ పోవనంబు. 72

వ. మఱియు నిబిడతరునికుంజసంజాతసమగ్రశాఖాసమున్నతలతా విచిత్రపత్రపల్ల
వప్రసిద్ధకోరకప్రసూనగుళుచ్ఛఫలభరితసుగంధబంధురంబును, వాపీకూపతటాకసరిద్విమ
లపయఃపరిపూర్ణతరంగదుత్తుంగసంగతప్రబలవికసితకమలకల్హారకుముదనీలోత్పలాద్యఖిలకుసు
మసముత్పన్న సుగంధబిందుసందోహమరందపానానందకందళితమిళిందసముదయమధురమంగ
ళసంగీతప్రసంగంబును, మహోత్కంఠశుకశారికా చక్రికలహంసనీలకంఠబకటిట్టిభకాంచ
ప్రముఖవివిధపతంగవిరావకలకలంబగు తదీయవనంబు నందు. 73

సీ. శౌదమసింగంబులఁ ◆ గ్రుచ్చి కౌఁగిటజాఱి, నెత్తి ముద్దాడెడి ◆ మత్తకరులు
కరి కపాలంబులఁ ◆ గలుఁగు తీటలు దీరఁ, జేరి గోరుల మీటు ◆ కాఱుపులులు
పులుల పిల్లలఁ జేరఁ ◆ బోయి మచ్చికమీఱ, మాటికి చ న్నిచ్చు ◆ లేఁటిగుంపు
లేఁటిగుంపులతోడ ◆ నీటు మీఱగ మోముఁ, జూచి కోరి చెలంగు ◆ ఱేఁచుగములు
తే. పశికి ఱేఁచులపై నెండ ◆ (ప్రాఁకకుండ
గలసి పురివిచ్చి చెరలాడు ◆ బలు నెమళ్ళు
బలు నెమళ్ళను జేర పైఁ * బ్రాఁకి యొక్క
బరి వహించుచు నిదురించు ◆ పన్నగములు. 74

సీ. పన్నగంబుల దాటి • బలముగా చెరలాడి, మొగము ముందరనిల్చు • మూషికములు
వెలయించు మూషికా • వలికి మేతలు వెట్టి, సవరించు మార్జాల • సంచయంబు
మార్జాలములఁ గాంచి • మచ్చిక లొనరించి, సరిగూడి విహరించు • శల్యకములు
వదలక శల్యకా • వలి నెత్తుకొనివచ్చి, బలు తేనె దొనలిచ్చు • భల్లుకములు
తే. గలిగి జాతివిరోధంబు • గానరాక
యున్న దీవనమహిమంబు • లెన్న వశము
గాదు విధి కంచు మదినెంచి • కరుణ నించి
సచివుతోఁ దెల్పి చనుచుండె • జనవిభుండు. 75

చ. అటఁ జనుదెంచి కాంచిరి స • మంచితవహ్నిసమిత్ప్రయోగవి
స్ఫుటఘటహోమధూమపరి • పూరితదిగ్గగనాంతరాళమున్
పటుతరవాక్పదక్రమవి • భాసురవేదనినాదసారసం
ఘటనవివర్ధమానవవ • కల్పసమానవనానుకూలమున్. 76

వ. మఱియు నంతఁ దదీయవనస్థలంబు ప్రవేశించి చని చని పురోభాగంబున నానావిధకుసుమ విసరబిసకిసలయరకపరాగమధుపమరాళబకచక్రికాంచటిట్టిభమీనకుళీరకమఠనక్రగండకమండూకాది సహితవిమలపయఃపరిపూర్ణమహోత్తుంగతరంగసంగతంబగు నొక్క సరోవరంబు గాంచి సంతసిల్లి మెల్లనఁ దేరు డిగ్గి ధాత్రీవల్లభుండు నిజపాణిపల్లవం బల్లన సచివుకరతలంబునఁగీలించి సుతసతీసహితంబుగా నా సరసి దరిసి కృతావగాహుండై జలంబుఁ గ్రోలి తత్తీరంబుచేరువ మిన్నొరయు నవకంపుపొన్నలం దిట్టటు చుట్టుకొని తరణికిరణంబులఁ జొరనీక దట్టంబగు కురువిందతీగల నందంబగు పందిరిక్రిందఁ బ్రియత్నంబున నవకిసలయాంచితతల్పం బనల్పశోభాతిశయంబుగా రచించి కొని యన్నరేంద్రుండు సాంద్రానందకరుండై చంద్రమతి యూరుతలంబు తనకు తలగడ సేయ విశ్రమించి సమ్మదంబున నతని సచివుముఖకమలంబు నిరీక్షించి దరహాసితవదనుండై మెల్లన నిట్లనియె. 77

ఉ. ఎక్కడిపట్టణంబు మన • మెక్కడ వేఁట తలంపు చేయఁగా
నెక్కడ ఘోర మీగహన • మెక్కడ హోమకురంగశాబకం
బెక్కడ యీతపోవనము • లెక్కడ యీగతి నైనఁ దీర్పరా
దక్కట దైవయోగఘట • నాఘటనక్రమ మెంతవారికిన్. 78

మ. అని యారీతి తలంపు మీఱ ఘనచిం ♦ తాక్రాంతచేతస్కుఁడై
జననాథాగ్రణి సత్యకీర్తిముఖకం ♦ జాతంబు వీక్షింపుచున్
దనలో నెన్నుతఱిన్ సమిత్కుశఫలా ♦ర్థం బద్భుతక్రీడచేఁ
గనుపట్టెన్ మునినాథశిష్యుఁ డొకఁ డా ♦ కాంతు న్వనాంతంబునన్. 79

చ. అరుదుగ పద్మబాంధవకు ♦ లాగ్రణి దూరమునందుఁ గాంచి స
త్కరుణ జనింప తద్వినత ♦ గౌరవ మొప్పఁగఁ జేరఁ బిల్చి యో
పురుషవరేణ్య యీఘనత ♦ పోవన మెవ్వరి దేర్పరింపు మా
కిరవుగ నన్న కౌశికము ♦ నీందు నిజాశ్రమ మంచుఁ దెల్పినన్. 80

చ. విని ధరణీధవుం డపుడు ♦ వెల్వెలబాఱిన మోముతోడ నె
మ్మనము దలంక బెట్టపలి ♦ మాఱ్పడి గుండె దిగుల్లనంగఁ బై
కొని తనువెల్లఁ జెవ్వున గ ♦ గుర్పొడువన్ గడు దీను రీతిచే
ననుపమభీతి దోప సచి ♦ వాగ్రణి కిట్లనియెం బ్రియంబుగన్. 81

మ. అకటా! వేటనెపంబుచేయఁగ మహో ♦ గ్రారణ్య మిచ్చోటి కే
టికి నైవచ్చితి మంత్రి బోవ కొక లేఁ ♦ డిం జూచి వెన్వెంట నే
మెకముం గానక బేలనై తిరిగి దు ♦ ర్మోహంబు వాటిల్లఁ గా
శికుసిద్ధాశ్రమ మేల చేరితి విధీ! ♦ చింతాపయోరాశికిన్. 82

చ. తలఁపునఁ గోరిక న్మఱచి ♦ తప్పిన గాధితనూజుఁ డుండు న
ప్పాలపు దలంపిగా నిదురఁ ♦ బోవకుమీ యని మాటిమాటికిన్
జలుకకుఁ జెప్పినట్లు దయ ♦ చే వివరించిన పుణ్యమూర్తి మా
కులగురుఁ డన్వసిష్ఠుపలు ♦ కు ల్విననేరఁగ నైతి దుర్మతిన్. 83

చ. కళవళమంది మేను బలు ♦ కంపముఁ జెందఁ దొడంగె నొక్కచో
నిలువఁగనైప దేమని గ ♦ ణింప వశంబు మనంబులో జగ
త్ప్రళయ మనంగఁ దోఁచె నిది ♦ పాయ నుపాయము లే దటంచుఁ గ
న్గొలుకుల నీరు జాఱ నృప ♦ కుంజరుఁ డిట్లనె దీనుకైవడిన్. 84

మత్తకోకిలము. కానుక ల్గొని వేగ మిప్పుడె ♦ గాధినందనుఁ డైన యా
మౌనికుంజరుఁ జేరఁ బోయి న ♦ మస్కరింతుమొ కాక యీ

కాన నుండి తొలంగి రెండవ ◆ కంటివాని కొకింతయుం
గానకుండఁ బురంబు చేరుట ◆ కై తలంతుమెయి చూడుమా. 85

కం. అని యివ్విధమున దీనా
ననుఁడై వచియించు మనుజ ◆ నాథుని గని నె
మ్మనమున ఘనుఁడగు సచివా
గ్రణి దా నిట్లనియె వినయ ◆ గతి వెలయంగన్. 86

సీ. బహుళతాపత్రయ ◆ భ్రాంతి పేరణగించి, కుటిలకల్మషరాశిఁ ◆ గూలద్రన్ని
విదితకర్మేంద్రియ ◆ వికృతి మూలముఁద్రోచి, పాయని పగలెల్లఁ ◆ బాయఁ జిమ్మి
యాత్మసత్సర్వభూ ◆ తాని యన్గతిఁ బూని, శత్రుమిత్రసమాన ◆ సరణిఁ గాంచి
బహుశీతవాతాత ◆ పశ్రేణి విడఁ ద్రోలి ◆ మహితచిదానంద మార్గ మరసి

తే. లలితఫలమూలదళజలా ◆ నిలము లెనయ
ననుభవింపుచు నిజగాత్ర ◆ యాత్ర నడిపి
మోదమును జెందు తాపస ◆ ముఖ్యు లైన
వారికేటికి మనతోడ ◆ వైర మధిప. 87

తే. మనుజవల్లభ విను భవ ◆ జ్జనకుఁ గాంచి
బొందితోడుత సురనాథ ◆ పురముఁ జేరఁ
బంపడే మున్న యాకూర్మిఁ ◆ బాయఁ ద్రోచి
వలదు నీకిట్టి కొఱగాని ◆ తలఁపు లెపుడు. 88

శా. నిందింపం బనిలేదు గాధిసుతు ని ◆ ర్నిద్రప్రభావోదయా
నందస్వాంతు ననూనసత్త్వనిధి పు ◆ ణ్యశ్రేష్ఠు నిచ్చో భవ
త్సందేహం బణఁగించి వేడ్క సుఖని ◆ ద్రిం జెందు మెన్నంగ నీ
ఛందం బెన్నఁడు గాన మిట్లు దగునే ◆ సర్వంసహావల్లభా. 89

చ. అని వినరింపుచున్న సచి ◆ వాగ్రణిపల్కుల కెంచి మెచ్చి య
జ్జనపతి సంతసిల్లి విల ◆ సద్ఘనహేమపటంబు మేన గీ
ల్కొన సవరించి కన్నుఁగవఁ ◆ గూరుకుజేరిన తత్క్షణంబె య
ప్పనిఁ దొలగంగ వేబెదరి ◆ పాటున గొబ్బున లేచి వెండియున్. 90

సీ. పరికింప ధనముఁ గో ♦ ల్పడిన మానవురీతి, వసుధ వేదురుఁగొన్న ♦ వాని పగిదిఁ
బరిబంధిచే నోటు ♦ పడిన సాహసు భంగి, మఱచి వాహారిదిన్న ♦ మనుజు పోల్కిఁ
బెనుబాము పదములఁ ♦ బెనగొన్న చందాన, దట్టించి బెబ్బులి ♦ దగిలి నట్లు
నడచి నట్టేటిపై ♦ నావగుంగిన సాటి, పైమిన్నువ్రాలిన ♦ పగిది గాఁ గఁ
తే. గంటి జడి జాఱి కుటిలవా ♦ క్తతులు మీఱ
కలక జనియింప నడిఁ దూలి ♦ కళవళింప
నీతి వాటిల్ల గుఱిబోవ ♦ నెగడు దోపఁ
దనువు గంపింప నిల్చె న ♦ మ్మనుజవిభుఁడు. 91
చ. సలలితకీర్తి కామ విల ♦ సద్ఘనవిశ్రుతనామ సంతతో
జ్జ్వలనుగుణాభిరామ ముఖ ♦ వైభవనిందితసోమ దుర్విప
త్కలుషవిరామ సర్వజన ♦ కౌతుకధామ సతీలలామ స
త్కులపతియైన చంద్రమతి ♦ కోరి మనోహరుఁ జూచి సమ్మతిన్. 92
క. వెఱవేటి కనుచు దక్షిణ
కరపల్లవ మెత్తి వినయ ♦ కారుణ్యరసం
బెవయఁగఁ జూపట్టఁగ వెసఁ
జనుచున్ ముమ్మారు యువతి ♦ జనపతి నంతన్. 93
చ. ఘననవరత్న హేమమయ ♦ కంకణ మొయ్యనఁ జేరఁదీసి య
వ్వనిత హితంబుచేఁబడసి ♦ వైచినృపాలుని మోముఁ జూచి వా
గ్వినయదయాసమాహితవి ♦ వేకనిరూఢి వహింప వేడ్క ని
ట్లనియె భయంబువాయ నుగు ♦ ణాకర పొందున రేంద్రనందనా. 94
చ. అనుపమకీర్తి సాంద్ర మహి ♦ తాన్వయదుగ్ధపయోధిచంద్ర బ
ల్కినుకవహించి పద్మభవ ♦ కేశవభర్గను రేంద్రముఖ్యులన్
గని గణియింపకుండెడి జ ♦ గన్నుతవిక్రమశత్రులోకసం
హనన భయంబుఁ జెందు టరు ♦ దయ్యెఁ గదా వివరించి చూడఁగన్. 95
క. కను ఱెప్ప విప్పినంతనె
ఘనసప్తద్వీపకుధర ♦ ఘనతరనాసా

వనధిపరీతమహీతల
మున విహరింపంగఁ జాలు ♦ ముఖ్యుఁడ వనఘా. 96

తే. వార్ధి వాటిల్ల సకలభూ ♦ భార మెల్ల
గరిమఁ జెన్నొందు కరనఖా ♦ గ్రంబు నందుఁ
దాల్చి నీకెట్టి వెలిపేల ♦ ధరణిపాల
హర్ష మొందవంగ వివరింపు ♦ మవ్విధంబు. 97

క. అని పల్కిన చంద్రమతిం
గనుఁగొని మది సేద దేరి ♦ కలితస్మేరా
ననుఁడై మృదువాక్యక్రమ
మెనయఁగ నృపసార్వభౌముఁ ♦ డిట్లనిపలికెన్. 98

సీ. కలకంఠి కౌశిగాని ♦ కలఁగంటె విను నేఁడు, పొగడొందు సాకేత ♦ పురమునందు
రమణులు వింజామ ♦ రంబు లల్లన వీవఁ, జెలఁగి సామ్రాజ్యంబుఁ ♦ జేయు వేళ
వసమానక్రోధితా ♦ మాత్రుఁడై కడువేగ, ధరణీసురుం డొక్క డరుగుదెంచి
వరరత్నమకుటంబు ♦ వసుధఁ గూలఁగఁ దన్ని, విహితాసనంబున ♦ వెడల నీడ్చి

తే. పురము వెడలింప ధరమీఁద ♦ తిరిగి తిరిగి
దీనదశఁ జెంది క్రిమ్మర ♦ దేవ దేవుఁ
డగు సదాశివు దయతోడ ♦ నతులరాజ్య
పదము గైకొంటి నిక్కంబు ♦ పద్మనయన. 99

చ. అనుటయు మానినీమణి మ ♦ హాశని వీనులసోకినట్లు నె
మ్మనము గలంగఁబాఱ నను ♦ మానముఁజెందిన మానవేంద్రుఁ డే
మని భయమందునో యని ని ♦ జానన మల్లన వంచి ధైర్యసం
జనితవచఃప్రభావమిల ♦ సద్గతి చే వివరించి నేర్పునన్. 100

సీ. భానుకులాధీశ ♦ పరఁగ నీకలలోనఁ, గాంచిన విప్రుండు ♦ గాధిసుతుఁడు
విలసితకోటీర ♦ మిల గూలఁ దన్నుట, పటుతరసామ్రాజ్య ♦ పదవి దూలు
విహితస్థలంబున ♦ వెడలఁ దోఁచిన చంద, మరయ ధారుణియెల్లఁ ♦ దిరిగి తిరిగి
మదనారి కృపజేయ ♦ మరల నవిచ్ఛిన్న, పదవిఁ జెన్నొందు త ♦ ప్పదునిజంబు.

తే. సకలసుజ్ఞాననిధి వీవ ♦ జనవరేణ్య
నిబిడసత్యపరిభాషైక ♦ నియతి మెఱచి
చనునె బేగడొంద సామాన్య ♦ జనుని రీతి
యరసి మన్నింపు నామాట ♦ లనఘచరిత. 101

మ. అని యీరీతి బహుప్రకారహితవా ♦ గ్వ్యాపారవైచిత్రిచే
వనితారత్న మయత్నసంభవమహా ♦ వైకల్యచేతన్ముఁ దమ్
మనుజాధీశుభయంబణంచె నిజధ ♦ ర్మంబే కదా మానినీ
జను లాత్మైకవివర్ధమాననిబిడా ♦ శాబద్ధులౌ యెన్నఁగన్. 102

క. క్షితిపతిమతి సతి హితగతి
ధృతి జాఱఁగఁజేసె నంతఁ ♦ దేజోమయుఁడ
ద్భుతచరితుఁడు కౌశికుఁడొక
మత మాత్మఁ దలంచెఁ దనదు ♦ మహిమ వెలుంగన్. 103

తే. జలదహరినీలమధుకరా ♦ వళులతోడఁ
బంత మొనగూడ నవ్వుల ♦ పాలు జేసి
నగములకుఁ బుచ్చి నిష్కళంకత ♦ నంబొనర్చి
కులుకు తమి మీఱు పెను సోఁగ కురుల తీరు. 104

క. అరచందురు నందముఁ గని
నెరసులపై నెన్నఁ జాలు ♦ నిటలప్రభలన్
మరుసింగాణి బెడంగున
సరియగు కనుబొమలతీరు ♦ జగము నుతింపన్. 105

చ. కలువల గేరు కన్నుఁగవ ♦ కాంచనపుష్పవిలాస మంతయున్
వెలగొను నాసికంబు బలు ♦ వింత తళుక్కులు చెక్కు లందమై
సలలితలీలఁ జెందు నవ ♦ సంఖ్యలు వీనులు దొండపంటికెం
దుల యగు కెంపు పెంపునను ♦ దోడ్పడు నయ్యధరంబు మాటికిన్. 106

క. మాటలు శుకరవములు గల
తేటలు శంఖంబుతోడ ♦ దీటగు శుక మే

ర్పాటున బిసకాండంబుల
సాటియనం జాలు ♦ బాహుసౌందర్యంబుల్. 107

మ. కరికుంభావళి జాతరూపఘటసం ♦ కాశంబు లీలాలస
న్నిరవద్యస్థిరకందుకప్రభల వ ♦ ర్ణింపంగ నుప్పొంగి కి
క్కిరియంబాఱి సమంబుఁ జెంది నును పై కెంగేళికిం దీటులై
వెరగై మించును రాజవైభవము భా ♦ వింపంగ నెవ్వారికిన్. 108

తే. ఆఁకటికిఁగాఁగ వల్మీక ♦ మందు వెడలి
గిరుల దరిఁజేరు కాలాహి ♦ తెఱఁగు దోఁప
నాభి దెస ముట్టి చనుదోయి ♦ నడుము దాఁక
సొగసు నూగారు చందంబు ♦ పొగడ వశమె. 109

తే. కలదు లేదను సందేహ ♦ గతి వహించి
పిడికిటికి చాల కున్నట్టి ♦ పేదతనము
హరికి తనయందు వర్ణింప ♦ నలవి గాక
గగన మనుచుండె లేగాను ♦ కలిమి కొఱకు. 110

ఉ. తిన్ననిమట్టు లయ్యనుక ♦ తిన్నెలపొందు పిరుందు చంద మ
త్యున్నతిచే ననంటులకుఁ ♦ దోడగు పెందొడ లెంచి చూడ మే
ల్వన్నియ హేమకాహళుల ♦ వైఖరి జంఘలు నిక్క మెన్ని కా
ఫున్నను మెట్టదారములఁ ♦ బోలు పదంబుల మేలు చూడఁగన్.

సీ. కరమొప్ప కురులందు ♦ కౌటిల్యభావంబు, వారక బొమలందు ♦ వక్రితయును
దెలియ చాపల్యంబు ♦ దెగడు కన్నులయందు, మను ఘనతాపంబు ♦ మోవులందు
వరుస కాఠిన్యంబు ♦ వక్షోజములయందు, పెనఁగు నెన్నడుమందు ♦ బీదతనము
పటుసమున్నతగర్వ ♦ భావంబు కటియందు, మానితగతియందు ♦ మందతనము 111

తే. దక్క మేనెల్ల నొచ్చ మిం ♦ తయును లేక
మహి జగన్మోహనాకార ♦ మహిమతోడ
నలరువిలుకాని జిగితూఁపు ♦ లను మతంగ
కన్నె లిరువురఁ గల్పించె ♦ గాధిసుతుఁడు. 112

ఉ. బాలికలార! మీరు మఱి ♦ పంబున నేఁ బనుపం ద్రిశంకుభూ
పాలతనూజుఁ డైనకుల ♦ పావకుపాలికి నేగి భూరిలీ
లాసదద్భుతక్రమక ♦ ళావిభవంబుల గీతనృత్యవి
ద్యాలలితప్రభావవిన ♦ యక్రియలం గరఁగించి వెండియున్. 113

చ. తనుఁగఁగ రానివస్తుతతు ♦ లన్నియు వేఁడి మనంబులోన దుం
దుడుకు జనింపఁ జేసి నడి ♦ తోఁ బలుచిక్కులఁ బెట్టి దైన్య మే
పడువున నిల్వ నీక జన ♦ వర్గము నివ్వెఱ గంది చూడ మీ
కడిమి వహింప భూవిభునిఁ ♦ గల్లరిఁ జేయుఁ డెఱుంగ నయ్యెడన్. 114

చ. అనిన మహాప్రసాద మని ♦ హాసవిలాసకలాకలాపవా
గ్వినయసమృద్ధి మీఱఁ గడు ♦ వేగమ తద్వనితాయుగంబు స
ద్గుణనిధి యమ్మునిప్రవరు ♦ కోమలపాదసరోరుహద్వయం
బున కతిభక్తి మ్రొక్కి తగఁ ♦ బోయిరి భూవిభుఁ డున్నచోటికిన్. 115

వ. తదనసరంబున నమ్మాతంగకన్యక లన్యోన్యవినయానురాగరసం బుప్పతిల్ల నప్పటప్పటికి నిద్దంపుముద్దు గుల్కు పల్కులఁ గల్కి రాచిల్కల తెఱంగు ననుకరింప ననఁటిల్లునకుఁ బాణపనంబు లగుబాణంబులపోలిక గంగు గలకలహంసల తెఱంగున జగజ్జేగీయమానం బగునిజకనుప్రభలు దిక్కులఁ బిక్కటిల్ల మంజుమంజీరచటులకటిసూత్రసకలమణిభూషణవినోదనినాదవశంబున గీతతాళనృత్యగద్యపద్యప్రభావవిరావంబుగా దిగంతంబుల కొక వింత సంపాదింప నిజదంతవిలాసహాసవిశదధాళధళ్యంబు నల్గడ వెన్నెల వెదజల్ల రాజిల్లునునుబట్టురవికల దండనిండుకొను నాణిముత్తియంపుఁ బేసుల తీరుగల నిగ్గులగ్గలికంబుగాఁ దనువులం బెనఁగి యొక్కొక్క తూరి తళుక్కు తళుక్కు నంధరాతలంబునం దిరుగుపల్కుముద్దియ లిద్ద అనుసందియంబు సేయ నంతంత వింతగలకావిమోవింగలరట్టునఁ గట్టినవెలిపట్టుపుట్టంబులు చెంగావి చీఱల తెఱంగుదోప నిబిడమృగమదాద్యఖిలసుగంధబంధురసల్లలితకుసుమవిసరభూరిసౌరభవశంబున సకలభూతజాలంబులకుఁ బరవశం బాపాదింప సొంపు మీఱ నటింపుచు నడుచుచు నొక్కొక్కచోట సోలుచు వేల్పులుమం జనుదెంచి సాదరంబున గాధితనూజు తపోవనంబున నిజగృహంబు చెంగట ననల్పశోభాంచితం బగుకిసలయతల్పంబున సకలసద్గుణవతి యగుచంద్రమతి యూరుతలంబున శిరంబు మోపి యక్కాంత కరకమలంబు నిజకరంబునఁ గీలించి నియమంబున తన వామోరుతలంబున దక్షిణాంఘ్రిపద్మం బమర్చుకొని ముంగల

సుఖసుప్తుం డగుప్రియాతనయుశిరంబు పుణుకుచుఁ దదీయోచితవాక్యంబుల విమల
చిత్తుం డగుసచివోత్తముతోడ. బ్రొద్దుగడపుచున్న యన్నరపుంగవుం గనుంగొని
మహోత్సాహంబున. 116

ఉ. సాంద్రయశోవిశాల విల ◆ సద్ఘనసద్గుణజాల రాజదే
వేంద్ర దయాలవాల నిజ ◆ విశ్రుతశౌర్య సమగ్రసత్కథా
రుంద్రదిగంతరాళ నవ ◆ రూపవిలాసవిలోల మోహార
శ్చంద్ర భవన్మహాచరణ ◆ సారసము ల్గనుఁగొంటి మీయెడన్. 117

చ. అనఘ భవత్ప్రతాపము ది ◆ గంతముల న్విలసిల్ల వేడ్కచే
విని ననుఁ దెంచి కాంచి కడు ◆ వేగ మదీప్సితముల్ ఫలించె నె
మ్మనము సుఖించె దుష్కృతస ◆ మాజము లెల్లఁ జలించె నంచుఁ దా
రనుపమవాగ్విలాసముల ◆ నక్కడ నక్కడజాతికన్నియల్. 118

ఉ. ఏలినవారు మీ రనుచు ◆ నీగతి సన్నుతిఁ జేసి మాటికిన్
సోలుచు నిల్చి వీణెల ము ◆ సుంగులు దీసి పయంట లోరఁ గాఁ
దూలఁగఁ జేసి కుల్కుచను ◆ దోయిదెసం గదియించి ముద్దుగాఁ
జాలినకాంతి రాఁదుడిచి ◆ చయ్యన నయ్యలివేణు లయ్యెడన్. 119

సీ. తత్తరింపక సారె ◆ లొత్తి మొత్తం బైన, కొనగోటఁ దంత్రులు ◆ గూడ మీటి
ముద మొప్ప జీవాళి ◆ మెఱయించి నవరత్న, కాంతులు నన లొత్తి ◆ కడలుదొక్కఁ
గీలితకంకణ ◆ క్రేంకార మెసగంగ, నంగుళిపరిచయం ◆ బనుకరింప
నరసమగ్రిష ◆ డ్జాదిసప్తస్వరం, బులఁ దగుమయ్యేఁడు ◆ మూర్ఛనలును
తే. గడఁగి ముప్పదిరెండు రా ◆ గముల వాని
మిత్రభేదంబు లనుదాన ◆ మెలఁగుమంద్ర
మధ్యతానకనిర్ఘోష ◆ మానములను
వీణెచే గాన మొనరించి ◆ వెలయునపుడు. 120

తే. మధురగీతామృతావేశ ◆ మహిమవలన
వల్లకీదండ మిగురించె ◆ వరుస రత్న
పంక్తి నీరయ్యె చిత్రరూ ◆ పములు దానె
తలలు గదలించి చైతన్య ◆ దశ వహించి. 121

వ. అంత నమ్మహీకాంతుం డత్యంతకుతూహలాయత్తచిత్తుం డై వెలుంగు తోప నక్క
న్యల గాననైపుణ్యంబున కిచ్చ మెచ్చి హెచ్చగు విమలమణిమయభూషణాంబర
తాంబూలసుగంధాద్యఖిలవస్తుసంచయం బొసంగి నెమ్మనంబలం బొమ్మనుటయును
సమ్మతింపక నమ్మగువ లిట్లనిరి. 122

ఉ. ఈమణిభూషణాదితతు లేటికి మాకు నరేంద్రచంద్ర దృ
గ్భ్రమమహాతపంబు బలు పీడ వహించె దవాగ్నిరీతిచే
బాములఁ బెట్టి మాయునికి పట్టును బోవఁగ లేము వేడ్క చే
నీమహితాతపత్రము గణింప కొఁగిం దయ చేయు మియ్యెడన్. 123

తే. అనిన భూవిభుఁ డామాట విని కలంగి
కలదె యీవింత యెందైనఁ గాంతలార
అనుపమం బైననృపయోగ్య మైనయట్టి
గొడుగు వేడుట విన లేదు పుడమియందు. 124

చ. తడయక నిక్క మీగొడుగు దక్కఁగఁ జక్కన వెన్నియైన మీ
రడిగినమాత్ర లోపఁ నయ మారఁగ నేఁ డొనగూర్తుఁ జూడ నీ
పుడమిజనంబు మై మఱచి పొందుగ నందనిమ్రానిపండ్లకై
జడమతి నివ్వటిల్లి చెయి చాచినఁ జేకురునే తలంపఁగన్. 125

చ. అనిన మతంగకన్యక లహంకృతి మీఱఁగ దుర్వివేకు లై
గొనకొని భూవిభుండు మన కోరినకోరిక లిచ్చువాఁడ నే
ననియ గదా తలంప సమయం బగు నంచు వచించి రెంతయున్
వనజహితాన్వయాగ్రణి కవారితకోపకలాప ముబ్బఁగన్. 126

చ. మనసిజబాణవేదనల మానముఁ దూలి సమగ్రలీలచేఁ
దనువు సహింపరానిపరితాపముఁ జెంది ధరాతలేంద్ర నేఁ
డనుపమ మైనయుష్మదధరామృతధార లొసంగి కావవే
వినుతి యొనర్తు మద్భుతవివేకధురీణ విలాసవైఖరిన్. 127

ఉ. దూర మెఱుంగ లేక వడి తోడ మతంగవధూయుగంబు ని
ష్కారణకామమోహమదగర్వవిహారము లేర్పడ న్మహా
దారుణతప్తలోహరసధారలు వీనుల నించినట్లు దా
మోరుపు లేక ఘోరకఠినోక్తులు పల్క నరేంద్రుఁ డంతటన్. 128

హరిశ్చంద్రోపాఖ్యానము.

చ. కటకట! నేఁడు వేఁట కొఱ◆గామిని నీవనవాటిఁ జేరఁగాఁ
జిటుకు మనంగ నీక పెగ◆చేడి[illegible]లిచ్చుటఁ జూచి పల్కె రు
త్కటకలుషోక్తు లీశ శితి◆కంఠ సదాశివ భర్గయంచు మో
మటు వెసఁ ద్రిప్పి మీఱినభ◆యాంబున వీనులం మూసి నెండియున్. 129

మ. అని యిట్లున్న నరేంద్రచంద్రవచన◆వ్యాపార మేపారఁగా
విని నిర్భీతమనస్కు లవ్వనిత లు◆ద్వేళ్ళారు మోహంబుచేఁ
గనుసన్న ల్పచరించి మించి కదియం◆గా వచ్చి కెంగేలఁ గీ
ల్గొని భావించుటఁ జూచి భూవిభుఁడు స◆త్రోక్కనంబు అట్టింపఁగన్. 130

ఉ. ఆకటిచిచ్చుచేయ శున◆కాళి భూసురముఖ్యునింటిలో
వేకువజామునం గడియ◆వేళ నెఱింగి మహోగ్రలీలచే
ఆఁకటఁ గ్రిమ్మినట్లు వడి◆రూపరసంబెట యెత్తి మొత్తె బ
ల్సోకుడు మాలిపోవ నృప◆సూనుఁ డెఱింగి మతంగకన్యలన్. 131

క. జనపతి యీగతి నపు డా
వనితల దండించు టెఱిఁగి◆వడి మీఱ జగ
ద్వినుతుం డతిమృదువాక్తను
లెనయుం బ్రియసచివముఖ్యుఁ◆డిట్లని పలికెన్. 132

తే. అఖిలపరిపంధిరాజన్య◆హరణ హేతు
జాతి మైనట్టి నీబాహు◆సౌష్ఠవంబు
మఱచి గురి దక్కె వెలిజాతి◆మగువ లందు
చిరుదు వాటించు టరు దయ్యె◆నరవరేణ్య. 133

చ. అని బహుభంగు లేర్పడ మ◆హాభయభక్తిసుహృద్వివేక వా
గ్వినయనిరూఢితోఁడఁ గడు◆వేగము మీఱఁగ సత్యకీర్తి య
జ్జనపతిచేతి మేల్పసిఁడి◆సంబెటఁ బాఱఁగవైచి యంతటన్
జెనకగనీక శాంతమతిఁ◆జేనె తనుం గొనియాడ నయ్యెడన్. 134

తే. తలఁచి మాడఁ బతివ్రతా◆తిలక మనఁగ
గరిమ వాటించి విఖ్యాతిఁ◆గాంచి నట్టి
మహితసుజ్ఞానవతి చంద్ర◆మతి నిజేశుఁ
జూచి యి ట్లనె మృదువా◆గ్విశుద్ధి మెఱయ. 135

ద్వితీయాశ్వాసము.

సీ. నరనాథ నాడుఁ◆న్నప మాదరింపుమీ, జగములఁ బొగడింపఁ◆జాలినట్టి
దరిలేని మృగపక్షి◆తతి ధాత్రిఁ జేరుట, కూలుబంగరులేడి◆మేలుకొనుట
యనుపమం బైనయీ◆వనవాటిఁ జొచ్చుట, కడఁగి దుస్స్వప్నంబు◆గానఁబడుట
తెలియ ముల్లోకముల్◆వలపించుకడ నెంచు, జాతిముద్దియ లిందు◆సందు గొనుట
తే. శతృకులభీమ జగదేక◆సార్వభౌమ
సన్నుతాచారయుతచిత్త◆యెన్నఁ డైనఁ
గాన మనుమాన మిఁక మాను◆గాధిసూను
మానుగాఁ దోచె నిది జూచి◆మాన్ప వశమె. 136
క. ఇన్నిఁటిలోపల మిక్కిలి
వన్నియగా నెన్నవచ్చు◆వసుధాధిప కా
కున్న వెలివాడఁ బుట్టిన
కన్నెల కీచంద మెందుఁ◆గలదే మాడన్. 137
క. అని యివ్విధమున వనితా
మణి తా నివరింపుచున్న◆మనుజాధిపుచే
ననవద్యదయాతాడిత
తను లవ్వెలివాడసతులు◆ధైర్యం బెడలన్. 138
సీ. చికురజాలంబులు◆చెదరి గంతులు వేయ, నెఱినీటు పైటఁగ◆న్నీటఁ దోఁగ
యింపైనవాతెఱ◆లెండి బీటలువాఱఁ, గడు వేడి నిట్టూర్పు◆గడలుకొనఁగ
సలలితహారభూ◆షణరాజి భువిఁ జాఱ, తను వెల్ల ఘనరక్త◆ధార లొలుక
కటిబద్ధపటకంచు◆కచ్ఛిద్రగతి దెల్ప, భగ్నవీణాదండపటిమ జూప
తే. నడుము లంతింత తడఁబడ◆నడలు నిగుడ
నొడలు గంపింప వెతచేత◆నుస్సు రనుచు
కడ బెనంగుచు మాటాడ◆జవము లేక
కలుషమతు లైనమాతంగ◆కన్నె లపుడు. 139
ఉ. పాయక మాటికిం బెదరు◆పాటున గుండె దిగుల్లనంగ న
న్యాయము సేసె నేఁడు నర◆నాథుఁ డటంచు విలాప మంది గా
ధేయుని డాయఁజేరి కడు◆దీనగతి న్నిజగర్వవిభ్రమ్యతో
సౌమ్యవిలాస మేర్పడ గు◆భాలున ధారుణి మీఁద వ్రాలిరన్ 140

హరిశ్చంద్రోపాఖ్యానము.

ఉ. తాపసముఖ్యుఁ డంత విహి ♦ తస్థితి నిట్లను కాంతలార సం
తాపము జెంద నేల మిము ♦ దారుణభంగి నదల్చినట్టి యా
భూపతిసత్త్వముం గదిసి ♦ భోరున భూరిదవాగ్నిఁ బోలు మ
త్కోపవశంబుచే నతనిఁ ♦ గొంకక పొంక మణంగఁజేసెదన్. 141

వ. ఇవ్విధంబున నవ్వనితల నూరార్చి వార లచ్చటికిం జని వచ్చినవిధంబిసరుపడ నీక పూసగ్రుచ్చిన తెఱంగున నెఱింగి మహాకోపాటోపంబున నదరిపడి తత్క్షణంబున దక్షిణకరాగ్రంబునం బెనంగు లలితస్ఫటికాక్షమాలిక ధరణిం బడవైచి ఘృతాహుతి వహించు దహనుపోలిక దండతాడితం బగు పుండరీకంబు తెఱంగున తోకం ద్రొక్కినకాలాహిగతి విజృంభించి కనుగొలంకుల మిణుగురులు సెదర ప్రళయకాలరుద్రు ననుకరింపుచు నంతంత కాలాంతకు ధిక్కరించుచు మహోగ్రవిగ్రహంబున ధరణి గ్రక్కదల పదంబులు దాటింపుచు మహోద్దడం బగుదండంబు కేలం బూని మెండుకొని పండ్రెండ్రు మూర్తులు వహించు మార్తాండువిధంబున గదలి మహాజవంబున డాయం జనుదెంచు గాధేయుని జగదుపద్రవకరం బగుతదీయాకృతి నిరీక్షించి మహాభయంబున నమ్మహీనాయకుం డెచ్చటికైనం దొలంగు తెఱంగుఁ గానక సుతసహితంబుగా నమ్మునివల్లభు నెదుర్కొని పదకమలయుగళంబులు దరియం జని మహాభయంబును క్షుద్బాధ నపనయింప ననుచరించు మధుకరంబులో యన వినయవినమితోత్తమాంగు లగుచు సాష్టాంగదండప్రణామంబు లొనరించి మించినభయంబున లేవకున్న మహీనాధుం గనుంగొని క్రోధావేశంబున గాధితనూభవుం డప్పుడు. 142

చ. సలలితజాతరూప విల ♦ సన్మణిబద్ధసమగ్రవైభవో
జ్జ్వలభువనప్రసిద్ధముగ ♦ చారుకిరీటముఁ బాఱఁదన్నె పై
నలవడుచున్న తాపసస ♦ మాఖ్య యొకింతయుఁ గాని నిక్కమై
కొలఁదికి నింత నిర్దయులు ♦ కుంభినిపైఁ గలరే తలంపఁ గన్. 143

ఉ. ఆసమయంబునందు నను ♦ బాధిపుఁ డల్లన లేచి చిత్త మా
యాస మొకింత లేక విన ♦ యంబున తాపసవర్యుఁ జూచి యో
భానురదేహ మత్కులును ♦ పంక్తి దొలంగె భవత్పదాబ్జని
శ్వాససమాహితప్రియచ ♦ యంబున ధన్యుఁడ నైతి జూడఁగన్. 144

తే. అనుచు బహుభంగు లమర న ♦ య్యవనివిభుఁడు
చేరి కొల్చి వినమ్రుఁడై ♦ చెదరు లేక

కోరికలు మీఱ యాముని ♦ కులపతిను
పాదములకొఱఁగి యిట్లని ♦ పలికె నపుడు. 145

ఉ. మానితమై శిరీషకుసు ♦ మమ్ముతిఁ గేలిఁ గొనంగఁ జాలు పెం
పైనభవత్పదద్వయన ♦ వారుణపద్మము లస్మదీయనీ
ర్వ్యానకిరీటరత్నకరి ♦ నోపలపంక్తులు సోకి కం-డనో
మానుగ నేఁ డటంచు నను ♦ మానముతోడ ప్రసాద మందెదన్. 146

తే. దయను బహుభంగులను చాల ♦ ధరణివిభుఁడు
దీనతను బొంది యున్నట్టి ♦ వీరు నపుడు
గాంచి పరిహాసకుటిలవి ♦ గ్రిహవిహోక్తు
లెనయ ఘట్టించి మునినాథుఁ ♦ డిట్టులనియె. 147

చ. అనవరతాపచారులు ధ ♦ రాధిప లౌట నిజంబు నీదుదు
ర్వినయము లేమి లెక్క-పృథి ♦ వీధవ కీటము నావనంబులో
పని-గొని చొచ్చి పుష్పఫల ♦ పల్లవగుచ్ఛలతాదు లన్నియుం
దనియక కొల్ల గొంటివి కృ ♦ తఘ్నమతిం గలుషప్రిచారివై. 148

క. వినుము మ్రుచుఁ ♦ బోటితాపస
జనముల నలయింప జలజ ♦ సంభూతుఁడు దా
నినుఁ గల్పించెనొ ధరపై
దినకర వంశంబునందుఁ ♦ దెలియనికతనన్. 149

శా. పాటింప న్మను నేలినట్టిధరణీ ♦ పాలవ్రజంబందు తీ
వ్రాటోపంబున నొక్కఁడైనఘను డు ♦ ర్వ్యాపారులై కోరి నీ
సాటి న్మౌనిజనాశ్రిమస్థలుల కి ♦ చ్చం జేరి భంగించు టే
వాటంబందు నెఱుంగ మెన్నడు మనో ♦ వాక్కాయకర్మంబులన్. 150

శా. రా రే వేఁటకు భూవరు ల్వాహితకా ♦ ర్యాసక్తు లీడేర్చి స
త్కారం బేర్పడఁ బోవరే మరలి లో ♦ కంబందు నీతీరు ఁబ
ల్దూరు ల్జేయరు గాక నిక్కముగ నీ ♦ తో నవ్వసిష్ఠుండు దు
ష్ప్రారంభంబున దెల్పి పంపడుగదా ♦ భావింపగా నియ్యెడన్ 151

క. ఇన్నిటిఁ కెక్కుడు మిక్కిలి
వన్నియఁ బెట్టినవిధంబు ♦ వర్ణించెద ము

న్నెన్నఁ డెఱుంగని దుర్వ్యథ
లన్నియు ఘటింపఁ జేసి ◆ తది యెట్లన్నన్. 152

ఉ. పాయనివేడ్కతోడఁ దన◆పంపున పెంపుడుముద్దుకూఁతు లీ
చాయఁ జరింపఁగా చటుల◆సాహసవృత్తి సహించి వారలో
హో యని దీనతం బొరయ◆నూల్కొని చేతులు తీటదీఱ పైఁ
గాయక దండతాడితులు◆గా నొనరించితి వెంచఁగూడునే. 153

చ. పనిగొని నేఁడు నీవు పరి◆పంథివిధంబున మానసంబులోఁ
గనికర మింత లేక వడి◆గా నిటు చేసిన దారుణక్రియల్
వినిన సహింపరాదు పృథి◆వీధవజాతుఁడ వింతెకాని పై
కొనిన కిరాతధర్మము ల◆కుంఠితలీల నెఱుంగ నయ్యెడున్. 154

తే. అనిన గాధేయుమాటలు◆విని వివేక
శాలి యగుసత్యకీర్తి భూ◆జానితోడ
ననియె వినయోక్తిఁ దెల్పి శాం◆తాత్ముఁ జేయు
మనఘ నీ వూరకుండ నేఁ◆డర్హ మగునె. 155

సీ. అనుటయు జననాథుఁ◆డమ్మునీంద్రునిపాద, జలజాతములు సోక◆సాగి మ్రొక్కి
లేచి వినమ్రుఁడై◆చూచి చేతులు మోడ్చి, నెట్టన దయజూడ◆నట్టులనియె
సారలి పిచ్చుకమీదఁ◆జూవుబ్రహ్మాస్త్రంబు, గాదె నామీఁదటఁ◆గసలు బెల్ల
తనయుండు నేరుపుఁ◆దప్పి చేసినవేళ, గావడే జనకుఁ డే◆గతుల నైన

తే. పాటిచే నీటముంచుము◆పాలముంచు
మనఘ నాదుండగము లెల్ల◆వెనుకఁ ద్రోచి
కావ మీకంటె నన్యుఁ డొ◆క్కరుఁడు లేడు
మహితసుజ్ఞానగుణసాంద్ర◆మౌనిచంద్ర. 156

ఉ. భానుకులేంద్రుఁ డిట్లు బహు◆భంగుల ముంగల నిల్చి కంటురా
లైనఁ గరంగి నీటితెరలై ◆ పరసం గడు వట్టినాను లెం
తేని బెడంగు మీఱ నన◆లెత్తఁగఁజాలు విచిత్రమిత్రసం
ధానసమగ్రవాక్యవిహి◆తస్థితిఁ దెల్పు మునీంద్రుఁ డంతటన్. 157

మ. ఘనకాఠిన్యవిచార మొప్పఁ బలికెం◆గాధేయుఁ డీరీతిచే
మనుజాధీశ నిజంబు నీదు ఘనదో◆శ్మాదంబు వర్ణించి నేఁ
గనినం తైన సహింపఁగూడ దయినం◆గానిమ్ము నీపల్కులం
బని మే లయ్యె మదీయచిత్త మనుకం◆పాసంభవం బయ్యెడిన్. 158

ఉ. నేరము లెంచ కింకఁ గరు ♦ ణించెద మత్ప్రవచనం బమోఘమై
పారముఁ జెందు మేలగు న ♦ పాయముఁ దెల్పెద నీవు నిక్క మే
తీరున నైన సమ్మదగ ♦ తిన్ విహరించి విరించిలోకముల్
పేరుకొనంగ నాయెడల ♦ బెంపుడుఁగన్న మతంగకన్యలన్. 159

మ. జననాథాగ్రణివై దిగంతములు రా ♦ జత్కీర్తి వాటిల్ల నై
చను పుష్పాంగ ననేక కాలము మహీ ♦ సామ్రాజ్య మేలించి నే
ర్పున నామీఁద దివంబునందుఁ ద్విజగ ♦ త్పూజార్హ లేఖాద్రి మే
లన నాస్తోష్పతిదండ నిల్పుదు మహో ♦ ద్యద్దివ్యపీఠంబునన్. 160

క. అని నానావిధముల న
మ్మునివరుఁ డమ్మనుజవిభుని ♦ మనుకొని మాయా
వినయోక్తు లెన్ని బల్కిన
వినఁ దయ్యెఁ దదీయ ధైర్య ♦ విభవము కతనన్.

వ. అనుటయు నమ్మునీంద్రునకు నరేంద్రుం డిట్లనియె. 161

సీ. అనఘాత్మ మీ కెదు ♦ రాడ నెంతటివాఁడ, నైన నావిన్నప ♦ మాదరింపు [గూడి
నయ మొప్ప భాస్కరా ♦ న్వయమున జనియించి, ధృతిమాలి కొఱగాని ♦ సతులఁ
గైకొను సామ్రాజ్య ♦ గరిమఁ బూనఁగ నోపఁ బొగడొందు సురలోక ♦ భోగ మెల్ల
నకట మత్ప్రాణిదం ♦ బగు రాజ్య మం తైనఁ, దగినముఖ్యుని కేను ధార వోసి

తే. కాయ లాకులు దినుకుంటఁ ♦ గానవెంట
గూడి విహరింతు మరుమాట ♦ లాడవలదు
న్యాయమా మమ్ము నలజడి ♦ సేయ మీకు
కమలకులమిత్త్రనిభగాత్ర ♦ గాధిపుత్త్ర. 162

తే. అనిన జననాథుపల్కుల ♦ కాత్మ మెచ్చి
చతురగతి మీఱ నేటికి ♦ సమయ మొకటి
గల్గెఁగా కని తలపోసి ♦ కపటతపసి
దిట్టతన మెల్ల వెదచల్ల ♦ నిట్టు లనియె. 163

శా. ఓహో మానవనాథ నేటికి మదీ ♦ యోదాత్తసంవర్ధితో
త్సాహం బెల్ల ఫలించె నీకతననై ♦ ధాత్రీతలం బెల్ల మ

ద్బాహుప్రౌఢిమచే భరింతు నిది స ◆ త్యంబే కదా నేడు నీ
మాహాత్మ్యప్రియవాగ్వదాన్యగుణముల్ ◆ మా బోటికిం జూడఁగన్. 164

చ. అన విని భూవిభుండు విన ◆ యమ్మున నమ్మునినాథుఁ జూచి యి
ట్లనియె మహాత్మ మీరు సక ◆ లంబని మున్ను భరించి విస్ఫుర
ద్ఘనమతి నీసడించినది ◆ గాదె తలంప సమగ్రమోక్షద
క్షున కిది యేల నామనసు ◆ జూడ నచింపుట దోఁచె నెమ్మదిన్. 165

చ. కలకల నవ్వి నెవ్వడిని ◆ గాధితనూజుఁడు రాజుఁ జూచి నీ
తులువతనంబు బింకమును ◆ దుండగముల్ పచరింప నేల నీ
కొలదులు మాని నీ విపుడు ◆ కొంకక బొంకితి నన్న మేలు ని
ర్మలమతివై మహీతలము ◆ మా కొనఁగూర్చిన సమ్మదం బగున్. 166

వ. అనుటయుఁ దత్సమీపంబున భయవినయలజ్జాపరిశ్రమభరంబున వినమ్రవదన యగుచు సమగ్రక్షుత్పిపాసాపరవశుం డగు లోహితకుమారునకు నాదరంబున నిజోదరకంఠ ప్రదేశంబున సవరించుకొని సేదదీర నూరార్చుచు తరుణారుణకమలంబుల గ్రేణిసేయు చరణంబు లూతగొని తన్నఖాంకురంబుల ధరణీతలంబు గీటుచు బరిశ్రమాంబుకణంబుల వలనఁ గట్టిన వెలిపట్టుపుట్టంబు మొత్తంబుగా నత్తమిల్లి జలక్రీడాంతంబున తీరంబు తెరువ నవదేవత తెఱంగు చెలంగ ముంగల నిలువంబడి యున్న యన్నరవరేణ్యు పదద్వయంబు లప్పటప్పటికి తప్పక నిరీక్షింపుచు సకలసద్గుణవతియగుచంద్రమతి యమ్మునిపతిపలుకుల కులికిపడి మహోత్కటతరకంఠీరవారావంబు వినినకరిణి సముద్భటనిషాదకోదండనినాదంబు వీనులసోకిన కురంగి విధంబున మహోన్మత్తధూర్తమార్జాలనిర్ఘోషం బాలించినశుకశాబకంబు తెఱంగున వెఱంగుపడి కొంతతడవునకు ధైర్యం బవలంబించుకొని మందహాసస్మితవదన యగుచు మెల్లన ధరిత్రీవల్లభునకు నిట్లనియె. 167

ఉ. మానవనాథ యీకొఱత ◆ మాటలఁ దీరదు గాధిసూనుఁ డీ
పూనిక దప్పఁ డింక కొని ◆ పోయిరె మున్ను ధరిత్రి బారెడం
తైన నరేంద్రముఖ్యులు ది ◆ వాకరవంశపయోధిచంద్ర నీ
మానితవాగ్విదానమహి ◆ మం బెడబాయుట దేమి మూడఁగన్. 168

ఆ. సత్యనియతి దూలి ◆ సామ్రాజ్యగరిమంబు
నేయుకంటె నడవి ◆ నేరు టొప్పు

గానఁ బ్రహితపాత్రి ♦ గా గాంచి భువి యెల్ల
దానమోయు టుచిత ♦ కారణంబు. 169

చ. అన విని మానవేంద్రుఁడు కు ♦ లాంగనపల్కుల కిచ్చ మెచ్చి త
త్క్షణమె వినిర్మలాంబుకల ♦ శపఙ్క్తికగంబులు గూడఁ జేసి చే
కొని యెడిగా మునిప్రవరు ♦ కోమలపాదసరోరుహద్వయం
బనుపమభక్తిఁ జేఁ గడిగి ♦ హాసవిలాసరసాననంబునన్. 170

వ. వినయము నివ్వటిల్లఁ గడు ♦ వేడుక పై వెదజల్ల భక్తిచే
వనధిపరీతభూతల మ ♦ వారితదానవినోదశాలి నే
ర్పున ఘనదేవతానికర ♦ భూసురవృత్తులు దక్క నన్నియున్
మునిపతికిన్ శివార్పణపు ♦ మున్నతబుద్ధి నొసంగె భూవరా. 171

వ. ఆసమయంబున. 172

సీ. మనుజేశుఘనదాన ♦ మహితసత్యనిరూఢి, గనుఁగొని గీర్వాణ ♦ గణము లపుడు
తావు లొక్కట మూఁగి ♦ తగిలి దిక్కులఁ బర్వ, గురిసిరి మందార ♦ కుసుమవృష్టి
జగతీశుసత్కీర్తిఁ ♦ జాటఁ బంపినరీతిఁ, దగ దివ్యదుందుభి ♦ ధ్వను లెసంగె
కువలయభర్తఁ గ ♦ న్గొన వేడ్క నుప్పొంగె, నన సింధుసప్తకం ♦ బతిశయిల్లె

తే. వినుతపుణ్యుఁ డరుంధతీ ♦ విభునిచేత
నోటువడుఁ గాక గాధిజ ♦ నూజుఁ డనుచు
మనుజసంఘాత మాశ్చర్య ♦ వనధి దేల
మిగుల నంతంత నడి మ్రోసె ♦ గగనవాణి. 173

చ. తదనసరంబునందు నను ♦ ధాపతిఁ జూచి మునీంద్రుఁ డిట్లుస
మ్మదమునఁ బల్కె నేపకడ ♦ మత్ప్రియశిష్యులఁ బంపి సంతతా
భ్యుదయ మెసంగ పేరుకొన ♦ భోరున తోరణబద్ధసంగ్రహం
బొదవఁగఁ జేతుఁ గొన్నిపను ♦ లున్నవి నేడు నిజాశ్రమంబునన్. 174

మ. కమనీయప్రియభక్తి నివ్వటిల భూ ♦ కాంతుండు దా నెంతయున్
సముచిత్తంబున సత్తపోధనునకున్ ♦ సాష్టాంగదండప్రణా
మము వేమాఱొనరించి చారుతర స ♦ న్మానకప్రియాశీర్వచః
క్రమము మేపార ననుజ్ఞ గైకొనియె సౌ ♦ ఖ్యస్వాంతచంచద్ద్యుతిన్. 175

హరిశ్చంద్రోపాఖ్యానము.

వ. అయ్యవసరంబున హరిశ్చంద్రమహీమండలేంద్రుం డతిప్రమోదంబున నిజసతీసుత సహితముగాఁ గొంతదూరంబు మెల్లమెల్ల నడచి చని మరలి నూఁడుచు వెంబడిం దిరుగుచుఁ దత్సమీపంబున విమలకనకమయసుందరం బగుమహోన్నతస్యందనంబు డాయంబోయి తదధిరోహణం బొనరించి మించినజవంబున దత్పురోభాగసమీపవింధ్యగిరిదేశంబునఁ దమరాక కెదురుచూచు భటసముదయంబులం గలుపుకొని మహావేగంబున సకలసంపద్వైభవోపేతం బగుసాకేతపురంబుఁ జేరంబోయి రథావతరణంబు చేసి మహోల్లాసంబునఁ జంద్రమతిం గుమారుఁతోడ నభ్యంతరమందిరంబున కరుగనియమించి తాను కొలువుకూటంబుముంగల రంగుగలమణిమయపీఠంబున వసియించి నిజాగమనప్రతీక్షణోత్సవమనస్కులగు నానామహీధవభటభృత్యబంధుమిత్ర భూసురాదిజనుల కనురాగం బొదవ సందర్శనం బొసంగి తదీయపరిణామవినయాలింగ నాశీర్వచనక్రమంబు లంగీకరింపుచుఁ దనపోయివచ్చిన తెఱం గెవ్వరికేనియు నెఱుంగఁజేయక మందస్మితవదనారవిందుం డగుచు వినయకారుణ్యవివేకనిత్యుండగు సత్యకీర్తితోడనుచితప్రసంగంబులఁ బ్రొద్దు గడపుచుండె నంత. 176

తే. తనకుల శ్రేష్ఠుఁ డైనట్టి ♦ మనుజవిభుఁడు
సకలసామ్రాజ్య మెడబాయు ♦ సమయమందుఁ
జూడరాదని వెతఁ జెంది ♦ సొలుకరణి
తరణి యపరాబ్ధిలోఁ గ్రుంకె ♦ నరవరేణ్య. 177

చ. జనపతిలేమిఁ జూచి ధృతి ♦ జాలక తానవిధూతనేత్రుఁడై
దినమణి వార్ధిలో మునిఁగి ♦ దిగ్గున కావిచెరంగు లెల్ల నే
ర్పునఁ దడిజాఱఁ గట్టినను ♦ బొంకము చేనపరాబ్ధిచెంగటన్
గనఁబడె సాంధ్యరాగము జ ♦ గంబులకుం బలుకెంపుసొంపునన్. 178

చ. జలరుహమిత్రవంశజుని ♦ శాతశరాహతిఁ గూలు వైరిభూ
తలపతు లెల్ల నాకవని ♦ తాతతి ముంగల నొక్కరొక్కరిన్
గలసిన వెన్క వారకుఁ ♦ గాపుర మబ్బగఁ జోటు లేమికిన్
వెలవెలఁబోవుచందమున ♦ వీగెనభంబునఁ దారకావళుల్ 179

తే. అనుపరాగసదాచార ♦ వినుతచరితు
నినకులాధీశు బెట్టల ♦ యించినట్టి

గాధిసూనుని యపకీర్తి ♦ గతు లనంగ
గాన నై యుండె నిబిడాంధ ♦ కార మపుడు. 180

వ. తత్సమయంబున హరిశ్చంద్రమహీమండలేంద్రుం డర్హక్రమంబున దివసావసానోచితకృత్యంబులు నిర్వర్తించినముదంబుతోడ నతివిచిత్రంబగు సత్పాత్రదానం బొనరించినకతంబున నిప్పుడ మదీయజన్మసాఫల్యం బయ్యె నని నెయ్యంబు మీఱినప్పటికి దిగ్గనం బ్రియసచివుతో నుగ్గడించుచు నమ్మునిప్రవరు రాక కెదురు చూచుచు బహువిధసంభాషణంబులం గులభూషణుం డివ్విధంబునం గొంతప్రొద్దు గడపి సుఖనిద్రం జెంది వేకువగు నెడ మేల్కాంచి తదీయోచితక్రమంబుల శ్రమంబునం గడ తేర్చి సమగ్రప్రభావంబున సభామంటపమధ్యంబున నిలువంబడి యుండె నప్పుడు. 181

మ. అని యారీతి వచియింప ధర్మతనయుం డానందసందోహ వా
గ్వినయప్రౌఢి వహింప మీదటికథా ♦ వృత్తాంత ముద్యద్గతిన్
ఘనతేజఃపరిపూర్ణ భానునిభ మా ♦ ర్కండేయమౌనీంద్రునిన్
బ్రణుతింతుం గణుతించి తెల్పు మని శుం ♦ భద్భక్తిచే వేడినన్. 182

చ. మహితశుభాంగ భక్తజన ♦ మానసదివ్యసరోజభృంగ దు
స్సహరిపుగర్వభంగ వర ♦ సారధునీకలితోత్తమాంగ స
ద్విహితదయాతరంగ పటు ♦ వేదతురంగ సమస్తలోక ని
ర్వహణగుణప్రసంగ కర ♦ రమ్యకురంగ భుజంగభూషణా. 183

క. దారుణ దుర్భవరోగవి
దారణ మహనీయమోక్ష ♦ దాయక జగదు
ద్ధారణ సురమునిసేవిత
కారణ శుభవాద సామ ♦ గానవినోదా. 184

మాలిని. సతతజితవిలాసా ♦ సచ్చిదానందరూపా
శతమఖముఖవంద్యా ♦ సర్వలోకాభి నంద్యా
ధృతినగహిమధామా ♦ దేవతాసార్వభౌమా
చతురగుణవిశేషా ♦ శైలకన్యాభిలాషా. 185

గద్యము — ఇది శ్రీమత్సదాశివకరుణాకటాక్షలబ్ధకవితావిధేయ వీరశరభశుభ
నామధేయప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను
మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

హరిశ్చంద్రోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

క. శ్రీనగమందిర సజ్జన
మానసజలజాత హంస ♦ మానితఖవని
ర్వాణధురంధర కరకవి
తానందకురంగ మల్లి ♦ ఖార్జునలింగా. 1

వ. అవధరింపు మవ్విధంబున సప్తసముద్రముద్రితాఖిలక్షోణీమండలాఖండలుండగు హరిశ్చంద్రుం డరుణోదయానంతరంబున సంతసం బొదవ సభామంటపమధ్యంబున నిలువంబడి సకలలోకవిచిత్రచరిత్రుండగు గాధిపుత్రునకు కెదురుచూచుచున్న సమయంబున. 2

సీ. పటుతరఘనజటా ♦ భారంబు ఘటియింపఁ బొలుపొంద మైపూత ♦ భస్మ్రాతి సెలఁగ
మహనీయరుద్రాక్ష ♦ మాలిక రుచు లీన, పుండరీకాజిన ♦ స్ఫురణ మీఱ
విలసితతామ్రకుం ♦ డలరూఢి సెలఁగంగఁ గాషాయవసనవి ♦ ఖ్యాతిఁ జూప
లలితకమండలు ♦ జ్వలకాంతి ఘటియింప, వరవేణుదండప ♦ స్ఫురణ గూడ
తే. పాఠకాసక్తవిన్యాస ♦ పటిమ మెఱయ
శిష్యసంఘంబు వెనువెంటఁ ♦ జేరి కొలువ
పలుకునేరుగు భవ భీమ ♦ భర్గ యనుచుఁ
గపటమతి మించి చనుదెంచె ♦ గాధిసుతుఁడు. 3

చ. జనవిభుఁ డాప్తమిత్రబుధ ♦ సంఘముతో నెదురేగుదెంచి య
మ్మునికులసార్వభౌమునకు ♦ మ్రొక్కి మహాభయభక్తియుక్తి వా
గ్వినయనిరూఢి నిచ్చటిల ♦ వేడుకచే నడిఁదోడి తెచ్చి చ
య్యన విహితోపచారలలి ♦ తాగమ మేర్పడఁ జేసి వెండియున్. 4

తే. మనుజవిభుఁ డద్భుతోత్సాహ ♦ మహిమతోడ
చటులనవరత్నసంఘాత ♦ జాతరూప
కలితసింహాసనంబున ♦ గాధిసూను
డాసి వినుతించి వసియింపఁ ♦ జేసె నపుడు. 5

తృతీయాశ్వాసము.

తే. సకలబుధమిత్రబాంధవ ♦ సచివనికర
వందిమాగధజననాథ ♦ బృందసుభట
దాసిదాసాశ్రితులతోడ ♦ ధరణివిభుఁడు
హితవచస్స్థితి చేకూఱ ♦ నిట్టు లనియె. 6

మ. అనుమోదంబున మీరు నాపనుపుఁజే ♦ యం బద్ధ్య మా కేని య
మ్మునివంశాగ్రణి రాజముఖ్యుఁ డగు స ♦ మ్మోదంబుతోడం జగ
ద్వినుతుం డీతనిపంపు సేయుట యుం భా ♦ వింపంగ సర్వార్థసం
జనితాభీష్టఫలప్రదం బగు విలా ♦ సప్రాభవోద్యద్గతిన్. 7

ఆ. చిక్కనైన సమయ ♦ మొక్కటి చేసి నా
చేత ధార గొనియె ♦ భూతలంబు
గాన నితని రాజు ♦ గాఁ జేసి వనవాసి
కలన దమకు దిరుగ ♦ వలయు నపుడు. 8

వ. అని యవ్విధంబున నవ్వసుమతీవల్లభుం డానతిచ్చిన పల్కుల కుల్కిపడి తదీయపౌర
జనాద్యఖిలపరివారంబు లప్పుడు. 9

చ. ఉరుతరవహ్నితప్తకుటి ♦ లోద్ధతలోహశలాక లొక్కపె
ట్టరుసుగఁ గర్ణరంధ్రముల ♦ నానివరీతి మహోగ్రవేదనా
భరమున కొంత అచ్చపడి ♦ పైకొని చయ్యన సేదదేరి ని
ష్ఠురమగు దైన్య ముప్పతిల ♦ భానుకులాగ్రణిఁ జూచి నమ్రులై. 10

మ. అలఘుప్రాభవ మమ్ము మీర లిటుప ♦ ర్యంతంబు సత్ప్రేమచేఁ
దలిదండ్రిన్ మఱపించి పెంచి చటులో ♦ ద్యత్క్రోధవై నేడు బె
బ్బులిబారిం బడఁద్రోసి పోవఁదగునే ♦ భూనాథ మా నేర మే
వలనం జూచితి వైనఁ గావఁ దగదే ♦ సర్దింప మమ్మాటికిన్. 11

ఉ. కొలువఁగలేము భూరితర ♦ కోపసమాహితభీషణోజ్జ్వల
జ్జ్వలనసమానమూర్తియగు ♦ సంయమినాథు నరేంద్రచంద్రమా
కొలఁదులు లెక్కసేయ కను ♦ కూలమతిం జనుదేరనిమ్ము ని
ర్మలకరుణావిధేయగరి ♦ మంబున నీవెనువెంటఁ గొల్చుచున్. 12

వ. అని యిత్తెఱంగున ధరిత్రీవల్లభున కెఱుంగఁ బల్కి నానావిధదీనాలాపంబు
లుడించి దిగ్గన గగ్గోలుపడం జేయుచుఁ బదంబులు తొట్రుపడ వెలవెలం బోవుచుఁ

గన్నీరు దొఱఁగ బ్రాఁపడి యున్నఁ దదీయజనసముదయంబులం గనుంగొని మహీనాథుండు పేర్చినకటాక్షవీక్షణంబుల నందఱ నూరార్చి సకలసద్గుణనిధి యగు గాధితనయుఁ పనుపునఁ బరివర్తింపుఁ డని దరహసితవదనుండగుచు నిజాంతఃపురాభ్యంతరప్రదేశంబున వసియించి యున్న సమున్నతవిలాసవతి యగు చంద్రమతీసతిం బ్రియంబున నిజమనఃపరిభావనిందిత సునోజుండగు తనూజుతోడం గూడి సభామధ్యంబునకు రా నియమించి చంచత్కటాక్షవీక్షణంబుల నిరీక్షించుచుఁ జయ్యన నయ్యలివేణిదక్షిణకరం బాత్మీయంబునఁ దన వామకరంబున గీలించి వినయమ్మున నమ్మునిపరివరుపదంబులకుం బ్రణమిల్లి మెల్లన ననుజ్ఞఁ గొని సభాభవనంబు వెడలి పురద్వారసమీపంబుఁ జేరఁ బోవునప్పుడు. 13

సీ. కపటోక్తు లాకకొన్ని ♦ కఱపి గాధిసుతుండు, బలుధూర్తుఁడగుశిష్యుఁ ♦ బంపె నతఁడు
జననాథుతోడ ని ♦ ట్లనియెఁ గూరిమి నోప, నొంటి మీరలు కాన ♦ వెంటఁ బోవఁ
చటులకిరాతత ♦ స్కరబాధ లెన్నేని గలిగెడు మహనీయ ♦ గతుల నొంచి
యొనగ భూషణజాల ♦ మూడ్చి బీదలరీతిఁ బోవుట మేలైన ♦ బుద్ధి దోచె

తే. ననుచు వారల మేన నా ♦ వంతయైన
నిగ్గుగలసొమ్ములుకొన్ని గూర్చ ♦ నీక వేడ్క
దోచుకొని పోయి కడువేడ్క ♦ తొంగలింప
దండ మొనరించి గాధేయు ♦ దండ నిడియె. 14

ఉ. భూతలనాయకుండు పరి ♦ భూతవిపత్సముదాయకుండు ని
ర్భీతమతిం దదీయపుట ♦ భేదన మల్లన దాటి వాక్ప్రియో
పేతవిలాపమాసహిత ♦ భృత్యసుధీజనబంధుమిత్రసం
ఘాతము నివ్వారించి కలఁ ♦ గాంచినరీతిఁ దలంచి వేడుకన్. 15

చ. పరమపతివ్రతామణి కృ ♦ పామణి చంద్రమతీలతాంగి య
మ్మరునిభకాయు లోహితకు ♦ మారకు నక్కునఁ జేరనెత్తి భూ
వరు వెనువెంట నంటి జన ♦ వర్గము నివ్వెఱ గంది చూడ ని
ర్భరవినయప్రభావనిజ ♦ భావగతిం జనుచుండె భూవరా. 16

ఉ. క్రూరమనస్కుఁడై తగ సు ♦ ఖించెడు గాధితనూజుఁ డంత ని
ష్కారణగర్వహోద్భటసి ♦ కారము మీఱ సమీరవేగ మే
పార నిజాప్తవృద్ధసము ♦ పార్జితవిత్తము చిత్తవిభ్రమం
బారఁగఁ బారవైచుకొని ♦ పట్టితెఱంగు ఘటిల్ల నెంతయున్. 17

సీ. చెంగి సింహాసనా ♦ సీనుఁడై పడితోడ సుదరి ఘారుణిమీఁదఁ ♦ గదియ నుతికి
వెలఁగొన్న కాషాయ ♦ వసన మొయ్యన జార, ఘనజటాభారంబు ♦ గంతు లిడఁగ
నిబిడతరోచ్ఛ్వాస ♦ నిశ్వాసగతిఁ జాప, నుపవీత మవలగ్న ♦ మున చెలంగ
నగుద్దెంచుతనశిష్య ♦ పరులు నివ్వెఱగంద, బొలుపుదూలఁగ మేను ♦ పులకలొదవఁ
తే. గొల్వుకూటంబు వెల్వడి ♦ ఘోరలీలఁ
బాటికల నెమ్మి నొకచోటఁ ♦ జాఱఁ జిమ్మి
వలను నీ వెందుఁ బోయెదు ♦ నిలువు మనుచు
మనుజవిభు డాయఁ జనుదెంచె ♦ మాయతపసి. 18
చ. వికవిక నవ్వి నీపగువి ♦ వేక మెఱుంగఁగనయ్యె భూమిపా
లక మొగమోటలేక కుటి ♦ లక్రియచే విహారింపు మంచుఁ దా
నొకపరమాప్తరీతి మది ♦ నూల్కొన నీగురుఁ డవ్వసిష్ఠుఁ డిం
తకుమును దెల్పి పంపఁడుగ ♦ దా విని నం గడుఁ జోద్య మయ్యెడిన్. 19
చ. అతులితభక్తి మీఱఁగ ను ♦ ధాకరుఁడాళికి నిక్క మేను స
త్కృతు లొనరింపఁ బూని పడి ♦ గా మును వేడిన హేమరాశి నీ
మతిఁ గనఁజాల మీసమయ ♦ మైనయెడం గొనిపోవఁ జూచి సం
చితగతి దాఁకొంటి నిఁక ♦ చేసెడిదేమి తలంచి చూడఁగన్. 20
చ. కడుపడి చింతతోడ నుది ♦ గందిన నేమిఫలంబు గల్గె నే
ర్పడఁ గరినాత్రిఁ జేరు పరి ♦ పక్వ కపిద్ధఫలం బనంగ నా
యడిగినవిత్త మెల్ల మను ♦ జాధిప నీ డెస నస్తమించె ని
ప్పుడమి జలాగ్నిభానమున ♦ భూరివిరుద్ధవిహార మేటికిన్. 21
క. వినుము మముబోటితాపస
జనములవిత్తంబు దోచి ♦ జనపతి ననుచున్
దినకరవంశజుఁ డనఁ దగి
దినములు గడతేర్చినట్టి ♦ ధృతి బయ లయ్యెన్. 22
తే విహితసత్యవ్రతాచార ♦ విదుఁడ వేని
యనఘచారిత్రి మాకిచ్చి ♦ నట్టివిత్త
మరసి చేకొమ్మటంచు నే ♦ మరచి యున్నఁ
దలచి కనుసన్న గావింపఁ ♦ దలదె చెప్పుమ. 23

ఉ. ఇమ్మొదవంగ మాకుఁ దగ ♦ నియ్యకొనందగు విత్త మెల్ల నీ
వమ్ముడుఁ జెందిరైన నయ ♦ పండఁగ నొక్కటఁ జేయఁ జూపి ని
క్కమ్ము ఋణంబుఁ దీర్చుకొని ♦ కాంతయు నీవు సుతుండు వేడ్క చేఁ
బొమ్మిక నమ్మ నిన్నెపుడు ♦ బుద్ధిదలంప మొకింత కేనియున్. 24

తే. అనిన గాధేయుపల్కుల ♦ కవనివిభుఁడు
బెదరు వాటిల్లె మదిలోన ♦ భీతి దోప
పిడుగుసోకినమీదట ♦ పడి జెలంగ
కోఱవిమాపినచందాన ♦ వెఱఁగు పడియె. 25

ఉ. కొంతటనేడదేది నృప ♦ కుంజరుఁ డమ్మునినాసుఁ జూచి దు
శ్చింత సహింప నేడు బలు ♦ చిక్కులఁ బెట్టి కలంగఁజేయ నే
నెంతటివాఁడ సర్వధర ♦ జేతల మెల్లను ధారవోసి స
ల్వంతలఁ జెందువేళ తగవా పగవానివిధంముఁ జూపఁగన్. 26

ఆ. వెలకురానిమేని ♦ వలువలు దక్కంగ
వెదకినూడ నొక్క ♦ వీస మైనఁ
గానరాదు కైన ♦ గతి దప్ప దెవ్వరి
కనినఁ జూచి గాధి ♦ తనయుఁ డపుడు. 27

మ. అతివేగోద్ధతిఁ దోకతొక్కినమహో ♦ ద్యద్ఘోరకాలాహిసం
గతి పైనార్చిన పెల్లురేఁగుబలుసిం ♦ గం బాకమై దండతా
డితచింతాగ్నిహాపుండరీకబలరూ ♦ ఢిం గోప ముప్పొంగ నా
క్షితిపాలోత్తము డాయఁజేర విబుధ ♦ శ్రేణుల్ భయం బందఁగన్. 28

ఉ. దండితవైరిభూభుజుఁ డు ♦ దారమహీతలభారభూరదో
ర్దండపటుప్రతాపుఁ డతి ♦ దైన్యవినోదవదాస్యవైభవో
ద్దండుఁ డనం దిశంకుజను ♦ ధాధనమానుసమానలీలచే
దండముఁ బూని పై నడచెఁ ♦ దాపసనర్యుఁడు నిర్దయాకృతిన్. 29

చ. కటకట మాకు నియ్యకొనఁ ♦ గల్గినవిత్తము కంటె నేడు మి
క్కుట మొనగూర్చువానివలె ♦ కారులు బల్కి తిరస్కరించె దీ
వటువలెఁ జేయువారి విన ♦ మిరయ్యెడ లోభిజనంబు చంద మె
చ్చట మును దాను జేకొనిన ♦ జాడ మదిన్ మది నియ్యఁ జూతురే. 30

ఉ. సత్యము దూలఁజేసి కలు ♦ షక్రియఁ గాలయ మంది నిక్క వా
చిత్య మెఱుంగఁజాలక ని ♦ షిద్ధమతిం దయ దప్పి ధర్మరా
హిత్యుఁడ వై నిజంబు మును ♦ పిచ్చినవిత్తము లేదటంచు నా
ధృత్యము గాఁగఁ బల్క మిఁక ♦ డెమ్మని నిన్నడుగం బ్రియంబుగన్. 31

తే. అనిన జననాధచంద్రుఁ డ ♦ మ్మునివరేణ్యు
పలుకుగమి కాత్మ వెత జెంది ♦ కొలదిలేని
వినయ మొదనంగఁ దత్పాద ♦ వనజములకు
నెట్టుకొని మ్రొక్కి దయజార ♦ నిట్లు లనియె. 32

ఉ. వ్రగ మును గల్గినట్లు పరి ♦ పాటి దలంపక మాటిమాటికిన్
గగ నలయింప నేల ముని ♦ వల్లభ! నా మనవాలకించి నే
ర్పుగ మితి చేయుఁ మొక్క నెల ♦ భోరున శిష్యులవెంట నేగుచుం
దగినధనంబుఁ గూర్చుకొని ♦ తథ్యము నీ ఋణంబు దీర్చెదన్. 33

చ. వసుమతిపై వివేకులగు ♦ వారికి నేరుపు మీఱ నెంత పెం
పెసగినఁ జాముగొన్న ఋణ ♦ మియ్యక తీరదు క్షుత్పిపాస లే
పసగలరీతి నైనఁ దగు ♦ భంగి భుజింపక మాన నేర్చునే
కొసరఁగ నేల మానిజన ♦ కుంజర నీ విఁక మాటిమాటికిన్. 34

శా. ఆమాటల్విని గాధిసూనుఁ డిదిమే ♦ లౌనంచు భావించి యా
భూమీశాగ్రణిఁ జూచి శీఘ్రగతిగాఁ ♦ బొమ్మంచు దీవించి తా
నీమం బొప్ప నయోధ్యకై మరలి ని ♦ ర్నిద్రప్రమోదాత్ముఁడై
కామోపాస్తికరీతి నేగుచు శిరః ♦ కంపంబు గావించుచున్. 35

ఉ. పోయి గిరుక్కున న్మరలి ♦ భూవిభుఁ డాయగవచ్చి దుర్ణయో
పాయము మీఱ ని ట్లనియె ♦ బాయక శిష్యులవెంటఁ బోవుచున్
వేయివిధంబులం దగిన ♦ విత్తము గూర్చ తొలంగదేని నీ
చాయ గనంగ లే మనుచు ♦ పందియ మయ్యెఁగదా తలంపఁగన్. 36

ఆ. ధరణిమీద నీవు ♦ దరశినదనముందు
వెలయ నొక్క కాసు ♦ వీస మైన
వెచ్చపరుపనీక ♦ వెనువెంట ననువైన
తఱువు కానిఁ బంపఁ ♦ దగవు గాదె. 37

వ. అని యిత్తెఱంగున ననృపమిత్రుని ననేకవిధంబుల బోధించి మెల్లన ధరిత్రీ
వల్లభున కిట్లనియె. 38

చ. తలఁప మదీయశిష్యసము ♦ దాయములో నధికుండు నంగస
ల్లలితవిలాసమానసుఁడ ♦ లంతకు నోపఁడు మాననీయుఁడు
జ్వలనసుకుమారదేహుఁడన ♦ వద్యవిచిత్రచరిత్రుఁ డీతనిం
దెలియుచు నన్నెఱింగినఁగ ♦ తిం గడతేర్చు ధరావరోత్తమా. 39

చ. అని వివరించి చారుతర ♦ హాసరసానన మొప్పఁ జేరి య
జ్జనపతి పాణిపద్మములఁ ♦ జయ్యన నయ్యెడ జామవారికిన్
గనికర మొప్ప నత్తరువు ♦ కానికరం బమరించి వేడ్కచే
జనపతి వెంబడిన్ మరలి ♦ చారుతరాగ్రహవిగ్రహంబునన్. 40

ఉ. సందియ మొక్కటయ్యె జల ♦ జాతహితాన్వయవార్ధిచంద్ర నే
ముందుగఁ దెల్పకున్నఁ దుది ♦ మోసము వచ్చుఁగదా తలంప సం
క్రందనముఖ్యు లాత్మ నెఱుఁ ♦ గంగ శివార్పణబుద్ధితోడ నా
నందముతోడ మాకొసఁగి ♦ నట్టిసమస్తమహీతలంబునన్. 41

ఉ. ఈరస మొప్ప మున్ను ధర ♦ యేలినరాజ వటంచు నిక్కమూ
రూరులవెంట నేగి సమ ♦ యోచిత మెల్ల దొలంగి నీవు ని
ష్కారణలీల భూజనుల ♦ గాసిల జేసి గణించినట్టి బం
గారములోన నొక్కసుర ♦ కానియు మాకొనగూడ దెన్నడున్. 42

క. వాసి చెడ నిక్కమాపని
జేసెద నీ కొక్కబుద్ధి ♦ చెప్పెద విను మా
యాసం జేటికి నీగురు
దోసము నిశ్చింతచేసెఁ ♦ దొలఁగఁగ వశమే. 43

సీ. నరనాథ విను నేడు ♦ నాముద్దుకూతు లయ్యిద్దఱి వేడ్క నె ♦ రింతు వేని
పటుతరసామ్రాజ్య ♦ పదవి గైకొనఁజేసి, బహుఋణక్రియ మెల్ల ♦ బాఱజిమ్మి
యినుమంత దుర్దోష ♦ మెచట జెందఁగనీక, కనుగొని వెనువెంట ♦ గాచియుండి
వాగక నీసాటి ♦ వార లచ్చెరువంద, నమరేంద్రునర్ధాస ♦ నమున యందు,
తే. హరిహరవిరించి బృందార ♦ కాదు లెల్ల
సమయ మీక్షించి యిబ్భంగి ♦ సాక్షి గాఁగ

నెల్ల మలరి నరుంధతి ♦ వల్లభుండు
సిద్ధగతిఁ జెంద నీగతిఁ ♦ జేయువాఁడ. 44

క. అని యివ్విధమున బల్కిన
మునిపతి కమ్మనుజవిభుఁడు ♦ ముదితస్మేరా
ననుఁడై ఘనవినయోక్తుల
వినుతించి తలంచి కాంచి ♦ వేసని ట్లనియెన్. 45

మ. చల మున్నట్లు బహుప్రకారముల రా ♦ జత్వ్యాచారత్రి యీ
పలవంతం బడలింప నేమిటికి దే ♦ వబ్రాహ్మణాధీనవృ
త్తులు దక్కంగ సమస్తభూతలము ని ♦ ర్దోషక్రియారూఢి చే
బలభిన్ముఖ్యు లెఱుంగ మీకొసగుటల్ ♦ భావింప వింతేనియున్. 46

చ. అనఘ తిరంపు ప్రభావశీన ♦ యయంబున యుష్మదధీనమైన యా
జ్జనపదసంచయంబు గల ♦ జాడల నే డిక సాధురీతి నే
ననయము దేవభూసురస ♦ మాహితమైతగు సీమ వెంటిలం
జని ధన మెల్ల గూర్చుకొని ♦ చయ్యన నీ ఋణంబు దీర్చెదన్. 47

[illegible]లము పెంపు దొరగి ♦ గురుభక్తి వర్జించి
వెలయ [illegible]లసతుల ♦ గలసి మీఁద
బొందు దేవలోక ♦ భోగంబు నే నొల్ల
మహితసుగుణసాంద్ర ♦ మౌనిచంద్ర. 48

వ. అని యిత్తెఱంగున నన్నరపుంగవుం డెఱుంగఁబల్కినఁ దదీయప్రసంగంబునకు వెఱంగుపడి యమ్మునివల్లభుం డుల్లంబు ఝల్లుమన మెల్లన శిరఃకంపంబు గావించి—సకల సద్గుణగరిష్ఠుండగునసిష్ఠవచనం బీడేరునో యని సారెసారెకు వెచ్చనూర్పుమఁ బేర్చినశిరోఘంబునఁ గార్చిచ్చుపోలిక దరికొన దవవలనగలుగుబలంబు కొలదిన మహీతలపతి నలజడి జేయుదు నను పరోక్షంబున వినయవివేకలతాలవిత్రుండగు నత్తత్రికుఁ గదియం జని తదీయకర్ణకుహరంబున నానావిధకపటక్రియావచనసంఘాతంబు లూత్రగొనం జేసి మహాజనంబున సకలవైభవోపేతంబగు సాకేతపురంబు చేరంజని సభామంటపమధ్యంబున నిలువంబడి సకలధరిత్రీపాలనంబున కనువగుదండనాథజనంబుల నియోగించి తనుంగొనిన తదీయపురంబున లాహాకారంబు దీటుకొన మాటిమాటికి కరాంగుళీప్రకర్షణంబు లొనరింపుచు మెల్లమెల్లనఁ బలవింపుచుఁ బయింబడినహస్తమస్తకాననసంయోగకరాంచలిపరి

హరిశ్చంద్రోపాఖ్యానము.

చటాయమానుఁ డగుచు నెవ్వఁడిం గుఱ్ఱకోలు గొనఁ గర్శించి తెఱఁగు లైపెంగి యమ్మౌని
పుంగవుం డక్కడ నిలుఁ జాలక గిరుక్కున మరలి పురద్వారంబు వెడలి యడి తోడుత
నప్పుడటు లేని వెసం గదిసి చలం బొదవ నప్పుశ్యాకాయుండై వెనువెంటఁ జనుచుండె 49
నప్పుడు.

తే. మానధన్యుండు జితవైరి ♦ మండలుండు
సత్యమూర్తి హరిశ్చంద్రి ♦ చక్రవర్తి
తలప నిసుమంత నెత లేక ♦ కొలదిమీఱ
చిత్త మంతంత మొక మిత్త ♦ చెలువుమీఱ. 50

చ. కడువడి భక్తితోఁ దరువు ♦ కాని కలంతపహింపకుండ వెం
బడిగొని భూరికార్ముక వి ♦ భాసితబాణనిషంగధారుఁడై
చిడిముడి పాటు మాని దరి ♦ చేయఁగరానితపఃప్రభావుఁడై
వడి, జనుచుండె పాండుజన ♦ వల్లభపుత్రి విచిత్రవైఖరిన్. 51

ఉ. మానితపుణ్యసాధ్వీగరి ♦ మంబున చంద్రమతీలతాంగి స
మ్మానముమీఱ లోహితకు ♦ మారుని కే లొకచేతఁ బట్టి యా
మానవనాథువెంట నను ♦ మానము మాని పరిశ్రమాప్తిదీ
నానన మేర్పరింప నడు ♦ గామిడగా జనుచుండె నయ్యెడన్. 52

ఉ. పాయక గాధిపట్టి చల ♦ పట్టి సురల్ నెఱిఁగంది మాధభూ
నాయకువెంట నేగి కరు ♦ ణారహితస్థితి గానుపించు బ
ల్మాయ జనింపతా నెదటి ♦ మానిసికిం గనరాక దుర్నయో
పాయము నివ్వటిల్ల పరి ♦ పంథిగతిం జనుచుండె మాటికిన్. 53

సీ. బహుగిరీంద్రములైన ♦ పగిలి బీటలువాఱ కణఁసి భాస్కరు నెండ ♦ గాయ చేసి
యదలించి ప్రసారగాకు ♦ లైన మూలఁ గనీక మునుఁ దాగతి నొక్క ♦ మూల కదిమి
సలలితమాధుర్య ♦ ఫలమూలదళవారి తమ లెల్ల ఘనతిక్త ♦ దళ వహించి
దరిజేర ననువైన ♦ చారి జీరినఁ జూడ చటులకంటకశివా ♦ సమితిఁ జూపి.

తే. పరగ నత్యంతనత్యంత ♦ భయదసింహ
శరభశార్దూలకటిశల్య ♦ చయభుజంగ
మహిమఁ జెంద హరిశ్చంద్రి ♦ మానవేంద్రు
కన్నుగవ కించ గావించె ♦ గాధిసుతుఁడు. 54

తృతీయాశ్వాసము.

ఉ. ఆసమయంబునందు వసు ♦ ధాధిపుతో నెడబాయ కుండగా
యాసముతోడ మధ్య మసి ♦ యాడ కురుల్ బిగి వీడ మేనియు
ల్లాసము వాడ రిచ్చగొన ♦ లాగున చంద్రముఖీలతాంగి తాఁ
జేసినభాగ్య మంచు మతుఁ ♦ వేకొని వెంబడినేగు నయ్యెడన్. 55

సీ. అడుగుదమ్ముల పొక్కు ♦ లదరి నెత్తురు గ్రమ్మ, వరుస నుచ్చితపల్లె ♦ తెలుగు దోప
తులకంటకలతా ♦ హతి చేత నొకకొంత, జారి పయ్యెద కొన్ని ♦ జీర లెడల
తడి లేక బలుయెండ ♦ దాకి పొడిమి దూలి, పెనుగాలి కొమ్మోము ♦ బీట లొదవ
బటుతరవక్షోజ ♦ భార మానఁగఁ జాల, కసలగ్న మలత జ ♦ న్యావుమండ.

తే. చరణయుగళంబు తరబడ ♦ సరణిదప్ప
నుదుటిపెను కాక కోర్వక ♦ నున్న రనుమాఁ
గొడుకు నూరార్చి వెస నెత్తు ♦ కొని నిజేశు
జాడ మెల్లన జనుచుండె ♦ జలజనయన. 56

తే. మానినీమణి వెత గాంచి ♦ మనములోన
దిగ్గు మని దోపఁ గన్నీరు ♦ దొలకుచున్న
వారు ఖేచరభూచరా ♦ వళులయందు
జూడ లేరొక్క రల గాధి ♦ సుతుఁడు దక్క. 57

చ. అడ లిసుమంత లేక మును ♦ జాధిపుఁ డల్లన ముందు ముందు నా
ల్గడుగులు నేల దాటి కమ ♦ లానన వెన్క దెసం గలఁకఁ జేఁ
జిడిముడిపాటు జెందఁ దన ♦ చిత్తమునం దలపోసి మాది మార్రి
స్పడి నడితోడుతం గదియ ♦ వచ్చి కులాంగనఁ జూచి యిట్లనున్. 58

సీ. మును సౌధసోపాన ♦ ములు గాంచి వెఱగందు, తరుణి యాకొండ లే ♦ కరణి నెక్కె
పటికంపు నెలకట్టు ♦ పై నేఁగ బెగడొందు, యింతి యిచ్చటిగుట్ట ♦ లెట్లు దాటె
కేళీవనంబులోఁ ♦ గ్రీడింపఁగాలేని, నాతి కాఱడవి నే ♦ రీతి దిరిగెఁ
గీరంబు కెంగేలఁ ♦ గీలింప నోడెడు, పొలఁతి నందను నెట్లు ♦ పూని నడచె

తే. పొలుపుగంధంబు మైఁబూయ ♦ నలుగు లేమ
పలుగుచిట్టెండ కాక కే ♦ పగిది నోర్చె
విమల వీణానినాదంబు ♦ విని కలంగు
మగువ బెబ్బులిరంతు లే ♦ మాడ్కి వినియె. 59

హరిశ్చంద్రోపాఖ్యానము.

సీ. వడిమీఱి పైనీగ ♦ వడిజారుపాపట, చెదరి చెక్కులఁ జేరి ♦ చిందులాడె
రాకాసుధాంశు ని ♦ రాకరించెడు మోము, వెలవెల నొకకొంత ♦ వాడు జూపె
కలహంసతో మించి ♦ కలహించునడ పెంపు, ధృతి దూల వశపడ్య ♦ గతి వహించె
పగడంపు మెఱుఁగందు ♦ పగ జెందు కెమ్మోవి, వెగడొంది పసివాడ ♦ బీట లొదవె
తే. పడఁతిచనుదోయి పయ్యెద ♦ బయలు జూపె
పరుస మేల్వన్నెబంగారు ♦ వంటి మేను
చిత్తవైకల్య మెసగంగ ♦ జిగి దొలంగె
గాన యీవేళ లింతైన ♦ గానదరమె. 60
మ. ఇశమా తీర్ప విధిప్రయత్న మిపుడా ♦ వామాక్షి కిబ్భంగిదు
ర్దశ వాటిల్లుట నానిమిత్తమున గా ♦ దో యంచుఁ జింతాగమో
పశమం బొందగలేక భూవిభుఁడు వి ♦ భ్రాంతాత్ముఁడై తాజగ
త్కుశలుం డౌట నిజంబుగాన వడితో ♦ గూడంగ ధైర్యస్థితిన్. 61
తే. అవనివిభుఁ డంతఁ దనకాంత ♦ నాదరించి
కదియ నేతెంచి కేలూత ♦ గా నొసంగి
కొడుకుఁ దనమూపుపై నిల్పి ♦ కొని విధాతఁ
దలఁచి మెల్లన జనుచుండె ♦ ధర్మతనయ. 62
ఉ. ఆసమయంబునందు వసు ♦ ధాధిపుతోఁ జనుదెంచి నిక్కమా
యాసముఁ జెంది నట్టు కప ♦ టాకృతి హా గురునాథ! యంచు వై
గాసిలి మాటికిం బరువు ♦ కాఁడగు గాధితనూజు శిష్యుఁ డ
త్యాసవిలాసమానస ము ♦ దంచిత గాననిరూఢి దెల్పుచున్. 63
క. ధృతి చెడి ధరణీతలమునఁ జతికిలఁ
బడి పొరలి మరలి ♦ సముపిషమోత్కిన్
మతి పైత్యభ్రమజెందిన గతి
భానుకులాబ్ధిచంద్రుని ♦ గని యిట్లనియెన్. 64
మ. పదముల్ పొక్కుట పుట్టె వెంటనె శిరో ♦ భారంబు గన్పట్టె పై
గుదులం గొట్టినరీతిఁ జెల్లె భయని ♦ ర్ఘోషంబు వాటిల్లె బె
ట్టిదరేన్ వీనులు కన్నుదోయి నపస్రు ♦ శ్యం బయ్యె నెవ్వోపటికిం
గదలం జాల నపాయ మెంచి బ్రిదుకం ♦ గామించి రక్షింపవే. 65

తే. అనిన విని భానుకులుఁ డంత ♦ వెనుక దెసకు
మరల దనుదెంచి మునిశిష్య ♦ వరుని గాంచి
తనయుఁ డట డించి మదిలోన ♦ తల్లడిల్లి
పలికె నటఁ జంద్రమతితోడ ♦ నలత గూడ. 66

చ. కటకట! గాధిసూనుఁ డోడి ♦ కంబుగ ధారుణి యంతఁ జెల్ల నా
క్రొటఁ గొని మేనిభూషణని ♦ కాయముఁ జేకొని ధిక్కరింప న
న్నటు గొని తీవ్రరానిధన ♦ మప్పక యున్న దటంచు ధూర్తుఁడా
వటు వెనువెంటఁ బంపె బల ♦ వద్గతి నయ్యమదూతకైవడిన్. 67

తే. వెలివిమాఱఁ గొన్ని ♦ దినములు మితి చేసి
వెలయ నియ్యగల్గు ♦ విత్తమెల్ల
తీర్పనచ్చుఁ గాక ♦ తెరువునఁ జను వేళ
ముగుర నొక్కరీతి ♦ మోయఁ దరమె. 68

క. అన విని జననాథోత్తముఁ
గనుఁగొని యువ్వనజనయన ♦ కడువడితో న
మ్మునినాథు శిష్యుఁ గాచెడి
మనమున దయ నివ్వటిల్ల ♦ మఱి యిట్లనియెన్. 69

ఉ. భూరితపఃపరిభావవరి ♦ పూర్ణుఁడు గాధిసుతుండు నీసదా
చారవదాన్యశౌర్యబల ♦ సత్యనిరూఢి గణింపఁ గోరి ప
ల్మారు బహుప్రకారముల ♦ మాయలు పన్ని దయావిహీనతం
జేసి కలంగజేయఁ దన ♦ శిష్యుని బంపు టెఱుంగఁ గూడదే. 70

ఉ. నర్మిలిఁ జేరవట్టిముని ♦ నాథుని శిష్యుఁడు బ్రాహ్మణుండు స
త్కర్మవిదుండు పాత్రుఁ డది ♦ గావున భూరిగుణాఢ్య నీవు స
ద్ధర్మము నివ్వటిల్లఁ బరి ♦ తాపముఁ జెందగనీక నిక్క మీ
మర్మ మెఱింగి కావు మను ♦ మానము మాని శుభంబు గల్గెడిన్. 71

మ. విను బ్రహ్మఘ్నతఁ జేరనీక నిజము ♦ ర్వీనాథ మాబోటులన్
గణియింపంగల వెన్న సేల మది నా ♦ కాంక్షించి వేలారులన్
వినుతాచారపథప్రవార్తు నలను ♦ న్వీక్షించి రక్షించు మి
మ్మునిశిష్యోత్తము నెన్నిభంగుల మహా ♦ మోహంబుఁ జేకూరెడిన్. 72

సీ. అవనీశ! విను భానుఁ ♦ డపరాబ్ధి వెసఁ జేరె; జాగు సేయకు పొద్దు ♦ చాల దింక
దరిదప్పి సరిలేని ♦ దప్పి నాఁకటఁ జిక్కి, గాసిచే బెగడొందె ♦ భూసురుండు
అడిగెడుతెరువైన ♦ నడువ నోపఁడు నిక్క, మియ్యెడ నొకమోస ♦ మయ్యె నేని
నీవు చేసిన మేలు ♦ నిష్ఫలం బగుఁ గానఁ, బనిబూని యొక చెట్టు ♦ పాలమంద

తే. చెట్టు పొదరిల్లు మొదలైన ♦ మట్టు వెదకి
యలత లేకుండ మునిశిష్యు ♦ నచటఁ జేర్చి
కరుణ నితని ప్రాణంబుఁ ♦ గాచుకొంట
చెలఁగు నిహపరసౌఖ్యంబు ♦ వీరవర్య. 73

తే. అనినఁ దనకాంతపల్కుల ♦ కాత్మ మెచ్చి
సత్యకీర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి
చటులగతితోడఁ గపటుఁడ ♦ వ్వాటవిఁ బోవు
విధము మదిలోనఁ దలపోయు ♦ వేళ నందు. 74

వ. తదవసరంబున నమ్మనుజపతి వెనువెంట నదృశ్యాకారుండై చనుదెంచు గాధితనయుఁ డల్లన నయ్యరుంధతీవల్లభు దెస మల్లడిగొను విరోధంబున నమ్మహాసాధు ననేక విధంబుల జంకించి బొంకింతు ననుతలంపునఁ బెంపుగొనఁ దక్షణంబ నలుదిక్కులు పరీక్షించి యవ్వల నవ్వాడితోడ నభేద్యంబగు తనవిద్యాబలంబు పెంపెక్క దంతఘాటుం డనునొక్కమాయఁ గల్పించి యమ్మరపుంగవు ననేకవిధంబులఁ గడలనీక హృదయంబు కలంచి పరిభవించు నుపాయంబుగా మెల్లన బోధించుటయు మహాప్రసాదం బని యనుజ్ఞ గొని తదీయపురోభాగంబున. 75

సీ. ఎడలేనిహాసవైన ♦ జడలు జారగ వేసి, మానుగ భసితంబు ♦ మేనఁ బూసి
యురమున రుద్రాక్ష ♦ సరులు గూడ నమర్చి, దండ మప్పటిమాని ♦ దండఁ జేర్చి
సలిలపూరితకమం ♦ డలు వొక్క దెస నుంచి, కలితదిగ్వసనవి ♦ ఖ్యాతిఁ గాంచి
రుచిరపద్మాసనా ♦ రూఢి వైఖరి మీఱి, ఘనపారవశ్యసం ♦ గతులు జేసి

గీ. నిగుడి నాసాగ్రమున దృష్టి ♦ నిలువరించి
మరలి విహితాక్షమాలిక ♦ జరుపుకొనుచు
వెలయుభూసురమునివృద్ధ ♦ వేష మమరఁ
దాల్చె వడితోడ నమ్మాయ ♦ దానవుండు. 76

చ. జనవిభుఁ డంతలోన ధృతి ◆ జాలక నాలుగుదిక్కు లొక్కటం
గనుఁగొని మాయెడం దరువు ◆ కాఁడగు గాధితనూజుశిష్యుఁడీ
ఘనునకు దప్పితీర్ప నుద ◆ కం బెటు గల్గునో కొమ్మటంచు ప
ద్వినయమనస్కుఁడై బయలు ◆ వేడఁగ దైవవశంబు గూడఁగన్. 77

ఉ. సుందరి కేగు వేళఁ దన ◆ మ్రోల మహాద్భుతరీతి మీఱఁగాఁ
గొందిక మీఱ నద్దనుజ ◆ పుంగవుఁ జేరఁగఁ బోయి నిర్భరా
నందము నివ్వటిల్ల నర ◆ నాథుఁ డతిప్రియవాగ్విరూఢిచే
వందన మాచరించి ముని ◆ వర్యుఁ డటంచుఁ దలంపు సెంపునన్ 78

క. ధరణీపతి వినయాకృతి
నిరుపమగతి వెలయఁ జూచి ◆ నిలువంబడి త
త్కరయుగము మోడ్చి యమ్ముని
చరణము వీక్షించుచున్న సమయమునందున్. 79

ఉ. మిత్రకులాగ్రగణ్య దెస ◆ మెల్లన కన్నులు విచ్చి చూచి కా
లత్రయవేదిరీతి సక ◆ ల స్థితు లేర్పడఁ జెప్పి భూరివై
చిత్రి ఘటిల్లఁజేసి నృప ◆ శేఖర నేదయచేయు నీవు స
త్పాత్రుఁడవౌ దటంచు బహు ◆ భంగులు కోరిక నూరడింపఁగన్. 80

చ. ధరణిపుఁ డంతలోఁ గపట ◆ దస్యువుఁ గాంచి మునీంద్రచంద్ర సు
స్థిరముగ దాపటిల్లె ముని ◆ శిష్యుఁడు నేఁడు భవత్కృపాదలాం
తరకమనీయదివ్యజల ◆ ధారల జీవముఁ బ్రోచితువేని స
త్వరముగ మీకు లోకవిని ◆ తం బగుపుణ్యఫలంబు గల్గెడిన్. 81

ఆ. దప్పిదీర్చి వటుని ◆ దయచేసి నంత నా
తనయుతోడ నతని ◆ జననితోడ
గూడి యిచట మేము ◆ గొన్నిదినంబులు
కోర్కెమీఱ మిమ్ము ◆ గొల్వగలము. 82

క. అని యివ్విధమునఁ బల్కిన
తనమదిఁ దలపోసి చూచి ◆ తలయూఁచి నిజం
బన మాయామానవప్రీతి
మెనయగ నద్దనుజవర్యుఁ ◆ డెంతయు వేడ్కన్. 83

సీ. జననాథ నెటులైనఁ ◆ జననీక యీరేయి, నీదు నేరుపుమీఱ ◆ నిల్వరించి
నిబిడభూతపిశాచ ◆ నిచయాశ్రయంబైన, చటులోగ్రభేతాళ ◆ వటమునందు
విశ్రమించి నిదురఁగా ◆ వింపఁ బంపెదవేని, సురలకైనను దేరి ◆ చూడరాని
యమ్మహీజముపొంత ◆ నగు గుమానవు నెంత, గాన భూవిభుఁ డందు ◆ గాసి జెందు

తే. ననుచు నాతోడ గాథేయుఁ ◆ డనుపమాన
విహితసద్బుద్ధిచేఁ దెల్పె ◆ నిహపరార్థ
సాధనంబందు వెలలేని ◆ చలము దోఁప
ధరణిపతిఁ జూచి యమ్మాయ ◆ దానవుండు. 84

ఉ. మానుగ సత్యమండసల ◆ మంచితకించిదుదారవారిచే
మానవనాథ భూసురకు ◆ మారకు తాప మడంపరాదు ఘో
రానలరాశిమానుప హి ◆ మాంబుకణప్రచయంబు చాలునే
గాన హితోపదేశ-మను ◆ కంప నహింప వచింతు నేర్పునన్. 85

ఆ. మనుజనాథ యిచట ◆ మగువలపైగాలి
సోకరాదు తేరి ◆ చూడరాదు
వలవ దిందు నిలువఁ ◆ దలపోయ నీరేయి
విహితవృత్తి జరుగు ◆ విధము వినుము. 86

ఉ. ఆగయ వింటివేఁటుపొడ ◆ వంతయు దూరములేదు దివ్యకా
సారము దానిచెంగట వి ◆ శాలనటంబొక టుండగల్గు నో
ధీరగుణాఢ్య మీరటక ◆ తిష్వరచేఁ జని నీరు దావ్రివి త
త్త్రగమునందు సమ్మదగ ◆ తి న్నిదురింపు లెఱుంగఁ బల్కితిన్. 87

క. వేయేల నిజము నాచే
బాయంగను మెఱలు చెలియఁ ◆ జాలరు విహితో
పాయము విశ్రమించెద భూ
నాయక నీ మీఁదికూర్మి ◆ నాటినకతనన్. 88

వ. అని యిత్తెఱంగున విశ్వరించినఁ గపటముని వేషధారుండగు దైత్యపుంగవుండగుటయు నదియు పరిభావంబునను మహోన్నతోత్సాహచిత్తుం డగుచు ధరాధిపోత్తముం డప్పాటు గని మారలి తనకనంబున నక్షత్రికుం డున్న దెస కరుగుదెంచి మెల్లనఁ దనపాణిపల్లవంబులం గదలనీక జోకగలకడకంటిమాపుల నతని యలంత బాపమూపునఁ జేర్చుకొని పేర్చిన

మహామోహంబున లోహితకుమారకు నంతంత భుజాంతరంబున సవరించి మహోద్ధతవాతా హతపరికంపమాననవీన కల్పవల్లియనందగు సందుఃఖదన నూరార్చుచు కరంబురంబుఁ గరంబున కాధారంబుఁ గావించి చంచద్వ్యగోధినరూధినీకుముదసముదయపరిచండమార్తాండ కుండలోపరికరంబగుమండలాగ్రిం బక్షిణదక్షిణకరంబునఁ బూనుకొని మనంబులో నావంత యానంత దలంపక విధికృతంబున కిచ్చ మెచ్చ నచ్చోటు గదలి నిఃశబ్దకపటకిరాయ వచనదక్షుండగు నక్షత్రకు రక్షించుకోరిక లేరికలెత్త నన్మాయాతపసి చెప్పినయ్యడవి యనువున జనుమండె నప్పుడు. 89

సీ. కుదురైన గండుతు ♦ మ్మెదల జుమ్మను మ్రోత, కరిబృంహితంబుల ♦ కరణిఁ గాఁగఁ
గలితవాతోద్ధూత ♦ కల్లోలఘోషంబు, వరథనేమిర ♦ వం బనంగ
వివిధపక్షిరుతి ♦ విఖ్యాతనినదంబు, తురగహేషలభంగిఁ ♦ దొంగలింపఁ
గమనీయనవఫేన ♦ ఖండమండలరూఢి, పరిబలాతపత్ర వి ♦ భ్రాంతిఁ జూపఁ
తే. బాధుగిలనీక జీవనో ♦ పాయ మెనయఁ, గొల్వకై మిఱునెదురుగా ♦ నిల్చి యున్న
మేటిబలఘునఁ గనుచూపు ♦ మేఱలోన, భూవరుఁడు గాంచె నొక్క స ♦ రోవరంబు.

క. కని కని యనురాగంబునఁ
జని చని యమ్మనుజవిభుఁడు ♦ జనితస్మేరా
ననుఁడై మునిశిష్యునిపైఁ
జనువున నయ్యెడకుఁ జేరు ♦ సమయమునందున్. 91

చ. సరసలసత్ప్రఫుల్ల నవ ♦ సారసకైరవ హల్లకాదిని
ష్ఛరమకరంద పానమద ♦ బంభరనాద వినోదగాన దృ
క్పరవశతాండవాంచిత వి ♦ భాసితభూరి మరాళజాలక
స్ఫురణ వహింపఁ జాలుపరి ♦ పూర్ణజలాకర మగ్బుతోన్నతిన్. 92

ఉ. సల్లలితప్రసూనభవ ♦ సౌరభచారుపరాగరాజి రా
జిల్లగ మెల్లమెల్లన ని ♦ శేషవిశేషకథావినోదమై
చల్లనిగాలి వీవ ఘన ♦ సత్యవచః ప్రియపుణ్యమూర్తి భూ
వల్లభుఁ డుల్లసిల్లె సుర ♦ వర్గ మవర్గళలీలఁ జూడఁగన్. 93

వ. మఱియు మహోగ్రశింశుమార కుళీర శాలూర మచ్ఛ కచ్ఛ పాద్యఖిలజలచర పరిదర్థమానపరిసిద్ధకరం బగుసరోవరంబు జేరఁబోయి తత్తీరంబున నమ్మవ్వర నిల్వరించి మెల్లమెల్లన నిర్మలోపమానం బగుజలంబు మనంబు తనివిదీర నెప్పటప్పటికి నెట్టుకొనం

బొట్టలం బట్టు కొట్టుకొలంగినిం దాగ్రిగ నియమించి యున్న సమయంబున సూర్యాస్తమయం బగుటయు సకలసద్గుణసాంద్రుండగు హరిశ్చంద్రమహీవల్లభుం డల్లన సాయంతనోచితకృత్యంబులు నిర్వర్తించి తానును జలంబులు గ్రోలి పథశ్రమ వాయ నీరేయి వీరలకు భద్రింబగు సుఖనిద్ర గావింప నిచ్చ మెచ్చగు నానటం బగు నాటం బెచ్చట గనంబడునో యని మనంబునం గలయాకటం జీకటికతంబునం దక్షిణంబ నలుదిక్కులు పరీక్షించు సమయంబున మహోన్నతరూపంబుతోడ తత్సమీపంబునందు. 94

సీ. గురుతరశాఖాగ్ర ♦ కోటీరకుటిలాహి, గరళపహ్నులం బాఱు ♦ కొరవు లనంగం
బటువీర్ఘతరజటా ♦ పటలిధారుణి (బ్రోయం, జారుమస్తకకేశ ♦ జాల మనంగం
గుటిలోగ్రఘూకని ♦ ర్ఘోషంబు నదలించు, పటుతరఘోరపప్రి ♦ హార మనంగం
నిర్ణిద్రసముదీర్ణ ♦ పర్ణాంధకారంబు, పైం జుట్టుకొను నీలి ♦ పట్టనంగ
తే. మగచి కనువిచ్చి చూచిన ♦ వెలుపుం జేయు కొఱవిదయ్యంబుకైవడి ♦ జెరగి యున్న
చటులభేతాళవటమహీ ♦ జాతమపుడు పొంతం జూచి హరిశ్చంద్ర ♦ భూవిభుండు.

ఉ. సాంద్రయశః ప్రదీపితది ♦ శానిచయుండగు ...లు నాహర
శ్చంద్రనరేంద్రుం డెంతయును ♦ సంతస మంది మునీంద్రశిష్యునిన్
జంద్రమతిం గుమారకుని ♦ జయ్యన దోడ్కొని వేడ్క మీఱ ని
స్తంద్రదయామతిం దరువు ♦ చాయకుం జేరి మహీజనంబునన్. 96

ఉ. చిత్తమునం దలంచి తన ♦ చేతి సమున్నతఖడ్గధార చే
మెత్తనిపూరితోడ సరి ♦ మీఱినపానుపుం జేసి వానిపై
నొత్తును నందుం జేర్చి ఘన ♦ యోచితభంగి పదద్వయంబు పైం
- నొత్తుము డాసి కొల్చె పుర ♦ హూతసుఖామరులిచ్చ మెచ్చంగన్. 97

చ. సరసిజగంధి చంద్రమతి ♦ సారెకు హో విధి యందు వేదనా
భరమున మూపునం బెనంగు ♦ పయ్యెదకొం గొకకొంత ధారుణిం
బరచి తటాలునం బెదరు ♦ పాటున నాంకటిచిచ్చు చేయగా
మరగుచు నున్నమారసుకు ♦ మారు కుమారుని జూచి వెండియున్. 98

చ. తలపక చేరదీసి ♦ వనితామణి గ్రక్కున నక్కుం జేర్చి క
న్నొక్కలకుల నీరు జార వెత ♦ గూడక సత్తతి నొత్తిగిల్లి పై
నలముచు బుజ్జగించి ఘన ♦ నచ్చెరు వెచ్చరికింప నంతలో
గులకుల మంచుం గన్నుగవం ♦ గూరుకు జేర్చె ధరావరోత్తమా. 99

వ. ఆసమయంబున. 100

సీ. నిబిడాంధకారంబు ♦ నిగిడి దిక్కులు ముంచె జుక్క లంబరమెల్ల ♦ పిక్కటిల్లె
వెడలి పుట్టలఁ బాసి ♦ విహరించె ఫణిరాజు కూయఁజొచ్చె నమేయ ♦ ఘూకసంతతి
చెవులు చిందరఁ జేసి ♦ ఝిల్లికానినదంబు పొదరి పిమ్మట రంతు ♦ లదగఁ జూపెఁ
గనుపట్టె నాడాడ ♦ ఖద్యోతబృందంబు నిగిడె నల్లడ గుప్పె ♦ మృగచయంబు
తే. చలము వాటించె భూతపి♦శాచసమితి కొఱవిదయ్యంబు లొకకొన్ని ♦ దిరుగఁజొచ్చె
తలఁప నిది హెచ్చు కనుమూసి ♦ దాగవచ్చు వెలయ రాతిరి తొలిజాము ♦ వేళయందు.

చ. మనుజవిభుండు భూసురకు ♦ మాగకుఁ డెంతయు సంతసింపఁ నే
ర్పునఁ జరణంబు లొత్తి తగు ♦ పొంద్దున నిద్దుర వోవునంతటన్
బనిగొని చూచి దుష్టమృగ ♦ పన్నగభూతపిశాచబాధ నెం
దును గనరాకయుండఁ బరి ♦ తోషమతిన్ ధ్వని నివ్వటిల్లఁగన్. 102

ఉ. కాశె బిగంగఁ జుట్టి రిపు ♦ గర్వసమగ్రిమదేభసింహసం
కాశ మనంగఁ జాలుబలు ♦ ఖడ్గముఁ దానొకచేతఁ బట్టి ధా
త్రీశకులాగ్రిగణ్యుఁ డొక ♦ యించుక నిద్దుర లేక భూరదీ
ప్తాశయుఁడో యనంగ విహి ♦ తాసనమందు వసించె భూవరా. 103

ఉ. శ్రీలలనాధినాథుసరి ♦ దేయఁగజాలు నరేంద్రినందుఁ డీ
లీల వసించి యున్నయెడ ♦ లెక్కకు మిక్కిలి గానవచ్చు భే
తాళపటాంతరాశ్రయులు ♦ దస్యులు భూతపిశాచజాల మ
శ్వేళ దలంచి కన్నఁగని ♦ వేడిమెఱుంగు లెసంగ నెంతయున్. 104

క. వెగడొందక నడిరాతిరి
తగుమానిసి సోకుఁ డిచట ♦ దలకొనె నిది మే
లగు నని యాడల వెంబడి
దిగజారి వెలుంగు దిశలు ♦ దీటుకొసంగన్. 105

సీ. పొదలు జంజూరుమేను ♦ లవగంగఁ దల నిండ, విరియబారినపట్లు ♦ వెన్దుకలును
గోరమీసంబు లె ♦ క్కుడు వాడి మిడిగుడ్లు తగులింతపొడవైన ♦ దంతసమితి
యెదు రెచ్చు తగబారె ♦ డేసి నాసికలును గురులుజారని కర్ణ ♦ కోటరములు
మహితశోణితపంక ♦ మగ్నాననంబులు నిబిడదుస్సహఘోర ♦ నిస్వనములు

తే. గలిగి పదివేలు పెంపు రా ◆ కాసిగుంపు
దాటి మానిసినిండి చం ◆ దంబు చూడు
పడి చెలంగుచుఁ దనుజేర ◆ వచ్చుదుర్భి
మానులగువాని జూచి య ◆ మ్మనుజవిభుఁడు. 106

చ. చలమున నీచభూతముల ◆ జంపినవిక్రమ మే మటంచుఁ బైఁ
గలయుఁగనీక వాశిమర ◆ కత్తిదరం బెడలంగ దీసి ము
క్కులు చెవులుం గపోలములు ◆ గొబ్బున మాటికి బొబ్బరింప భూ
తలపతి దాటి వొక్కటి వి ◆ తాకులఁ జేసె నరక్షణంబునన్. 107

చ. గడగడలాడుచున్ వెస వి ◆ కారికలై చనిమాని కేగి పె
ల్లడలునహింసఘోరిక ◆ లాంగులఁ గాంచి తదగ్రభూతముల్
కడునడి తొంటివార లవు ◆ గానని పైఁ బడి పోదఁ జొచ్చి శే
ర్వడ బలుమాక గూడుకొని ◆ పాయక కూయకుఁ డంచు మాటికిన్. 108

ఆ. తలఁప నెదురు దమ్ము ◆ దెలియనివారిఁ
జేరి గోడపెట్టు ◆ చెంపపెట్టు
ననెడు మాట నిక్క ◆ మైనకతంబునఁ
బొలుపు దూలనీచ ◆ భూతసమితి. 109

క. బలురంతు జూచి వారలఁ బిలిపించి
కటాక్షదృష్టి ◆ బెనగొన నిజమ
వ్వల దెలిసి చూడ నరుఁ డని
తలఁచుము బేతాళుఁ డత్యు ◆ దగ్రత మీఱన్. 110

సీ. ఘోరభయాంకరా ◆ కారంబు దిక్కుల, విరిసి చుక్కలతోడ ◆ వియ్యమంద
కుటిలాట్టహాసని ◆ ర్ఘోషకంబుతమునఁ గెరలికొండలు తలక్రిందుగాఁగ
నిబిడదుస్సహదీర్ఘ ◆ నిశ్వాసగతిచేత జలధు లద్భుతపంక ◆ సరణిగాఁగ
జటులదృగ్గోళసం ◆ జాతాగ్నిశిఖ లంట, దగిలి కాననరాజ ◆ పొగిలి కూల
తే. ధరణి కంపింప బయకాల ◆ దండధరుని
సరణిఁ జూపట్టు భూతపి ◆ శాచనికర
శాకినీఢాకినీ ముఖ్య ◆ సమితి గొల్వ,
నచటఁ దా నిల్చె భేతాళుఁ ◆ డంత లోన. 111

చ. గురుతరపుండరీకగజ-ఘోటకసింహవరాహమానవో
త్కరబలసత్కళేబరము-ఖస్థితశోణితమాంసభక్షణ
స్ఫురదరుణాయమానపరి-శుద్ధవిలేపనిజాంగరాగవై
సిరి వెలయింప భూరితర-ఖడ్గసమానసఖప్రదీప్తుఁడై. 112

ఆ. ఘోరబాణతూణ-కోదండవరఖడ్గ
ముసలభిండివాల-ముద్గరాది
కలితహస్తుఁడగుచుఁ-గడువేగఁజనుదెంచి
పార్థివేంద్రుతోడఁ-బలికె నపుడు. 113

ఉ. ఊరక మేను గ్రొవ్వి వినుమోరి నరాధమ! దైత్యవృత్తి నూ
రూరులవెంటఁ బోవక సు-హోగ్రిత నిర్ఘృణలంత వారికిం
వేరుకొనంగరానివర-భీకరమై పొగడొందు మద్వటో
ర్వీరుహమందుఁ జేరఁగ వి-వేకమె నీకుఁ దలంచి చూడఁగన్. 114

ఆ. చోటు గాన కిచటఁ-జొచ్చి యూరక పోక
[illegible] దప్పి యిచట-మెలఁగుచున్నఁ
దగుమదీయభృత్య-తతి దైన్యమతితోడఁ
గూయ మునుకఁ జెవులు-గోయఁ దగునె. 115

ఉ. కావున నిన్నుఁ జూచి మదిఁ-గన్నడ సేయఁగ రాదు నేను నీ
దైవము నాత్మలోఁ దలఁపు-తథ్యము గాఁ దొలియుద్దఁ గొందు నా
లావెఱుఁగంగ శక్యమె చ-లంబునఁ బద్మభవామరేంద్రనా
నావిధదేవదానవజ-నప్రకరంబుల కన్నిభంగులన్. 116

ఆ. సొలసి వంటయిల్లి-జొచ్చినకుందేలు
చంద మయ్యె నిచటఁ-జరిగి పోవ
వెటపులే దటంచు-వివరించి జననాథుఁ
గాంచి మించి మీఁద-గవయుటయును. 117

చ. జలజహితాన్వయాగ్రణి ని-శాచరుపలుకుల కాత్మలోన నే
వలన భయంబు లేక తన-వారల కూరకు జారనీక న

వ్రాలఁజేఁగ వాని వేగ మొకట్టోరకుఁ దీసి విలాసమూఁదఁద్రై
నిలిచె మహీధరంబుదెస-నిర్జరవల్లభుఁ డేగు కైవడిన్. 118

ఉ. గొబ్బున సింధున త్తకము-ఘూర్ణిల హుంకరణం బొనర్చియా
గబ్బినిశాచరుండు బలు-ఖడ్గము నేల నమర్చి దిక్కు-లుక్
గుబ్బటిలంగఁ బేరుకొని- కో యని వాడిమి వేడి జేయు వై
దిబ్బగొనంగఁ జూచుచు మ-తిం గని మానవనాథుఁ డంతటన్. 119

ఉ. పోరికి వచ్చి మచ్చికలఁ-బోవఁడు వీఁ డని తేటి చూచి దు
ర్వారవిహారలీల కల-వాలున వానికరంబు ఖడ్గమున్
ఘోరున నేలఁ గూల్చె ఘన-పుంగవుఁ డద్భుతవిక్రమక్రియా
చార మెలర్ప దీకొని భు-జంగపతిన్ విదళించి నేర్పునన్. 120

మ. అవనీవల్లభుఁ డిట్టుఁ జేయుటయు శౌ-ర్యస్ఫూర్తి వాటిల్ల రం
డవహ స్తంబున భూరిభూజపటు గా-ఢగ్రా[illegible]ఁ గూల్చె మొ
క్క-వడిన్ వెంబడి నేయఁజూచి బలవ-త్ఖడ్గవిహారంబులన్
వివరింపంగఁ దరంబె చిత్తుమురుగా-వించె న్నిమేషంబునన్. 121

చ. కలఁగి విభావరీచరుఁడు-గైకొను సాధన మెల్ల మట్టికిం
దొలఁగక భూవిభుండు తన-దోర్బలవైఖరిచే హరించి రొ
వ్వాలయఁగ వానిమస్తకము-నుగ్రకరం బగు బాహుదండమున్
వెలయఁగ నేలఁ గూల్చెఁగడు-వేడ్క- సురప్రకరంబు లార్వఁగన్. 122

సీ. కుంభత్ప్రభోదాత్త-దంభోళిధారచేఁ, గులపర్వతము నేలఁ-గూలినట్లు
నిబిడదుస్సహమహా-నిలసముద్ధతితోడ, జలధరం బను పేరు-సమసినట్లు
బటుదుర్నివారోగ్ర-బడబాగ్ని వశమునఁ, గడువేగ జలరాశిఁ-గ్రాగినట్లు
గమనీయ వరశౌర్య-కంఠీరవముచాయ, మదకరీంద్రము రూపు-మాసినట్లు

తే. చటులశతకోటి శతకోటి-శౌర్యవిభవ
సహితమూర్తిన్ హరిశ్చంద్ర-చక్రవర్తి
యనువతంగాధిపుని ధాటి-నవని గూలి
చనియె ఖేటాశ్రదైత్యభు-జంగవిభుఁడు, 123

ఆ. భూతలేశుఁ డంత-బోటక తనతోడఁ
జలముఁ జూపు భూతి-నమితిమీఁద
గదిసి కర్ణనాసి-కాదులు మొదలంటఁ
దూలఁ జేసి వెడలఁ-దోలెనపుడు. 124

క. పగ దీఱ ననుచుఁ జెలువగు
మొగమునఁ జిఱునగవు నిగుడ-మునువటి దెసకై
దగఁ జేరి విహితవృత్తిని
జగతీవిభుఁ డలరుచున్న-సమయమునందున్. 125

క. గాధితనూభవుఁ డతుల
వ్యాధిం బడినట్లు పార-వశ్యముచే భూ
నాథాగ్రణి నేతెఱఁగున
సాధింతునటంచు దుర్వి-చారము వలయన్. 126

చ. ధృతి చెడి వగ మయ్యపర-దిక్పతి గాంచి మనంబులోని బ
వ్వతి తలఁకించి నెయ్యమున-వేఁడి సముద్భట ఘోరవారిద
వ్రతతులఁ గూడఁ జేసి విడ-వారనినిర్భరవృష్టితోడ భూ
పతి నలయించె నేర్పుగొని-పాయక తాఁ జనుదెంచి నేర్పునన్. 127

సీ. కడలేనిమేఘసంఘంబు మిన్నునఁ బర్వ, దిశలనిండ మెఱుంగు-దీగ లెసఁగ
నురుతర ధ్వనిమీఱ-నురుములా కట్టు మోసి, పిడుగులంతంతట-బ్రేలిపడియె
మునుఁగూడ సన్నమైన-పెనుగాలి వడి వీవ, గొబ్బున వడగండ్ల-గుంపు రాలె
ఘోరున నిబిడాంధ-కారంబు భువి నిండి, పట్టెడంత చిచ్చు-లుట్టిపడియె
తే. మఱియు వేదండశుండాయ-మాన మగుచు
గాలభుజగంబులను వ్రేల-గట్టినట్టు
మించి కడలచేఁ గ్రుమ్మ-రించు వగిది
ఘోరగతి బూన నాలోన-గురిసె వాన. 128

ఆ. నిండుకొని చెలఁగి-మండూకనినదంబు
బెట్టుగతుల దిశలఁ బిక్కటిల్లె

మెఱిఁగి మిణ్ణువల్ల - మేకంబుగా నుంచి
ధరణిఁ జూడ వార్ధి - కరణి నమరె. 129

మ. జననాథాగ్రణి నిత్యసత్యనిజరా-జన్మూర్తి యాలోన న
న్మునిశిష్యుల్ వనితం గుమారకుని స-మ్మోదంబు వాటిల్ల నే
ర్పున రావించి నిజాంకపీఠమునఁ బెం-పొందం దగం జేర్చి పై
కొని యావంత యొకింతఁ బొందక విర-క్తుంబోలి ధైర్యస్థితిన్. 130

సీ. కడలేని పెనుమబ్బు-వడికి వెల్వెలఁబోక, వెసమెఱుంగులు గాంచి-వెఱగుపడక
ఉరుముల పెనుమ్రోత-లుక్కు వాటింపక, పిడుగుటాంతుల కింతఁ-బెగడుపడక
వెలయ నీమరుగాలి-చలి కింత వెత లేక, గురివానవడగండ్ల-కరిదిపోక
తఱచుఁ జీఁకటిగుంపు-కొఱ కేవగించక, హెచ్చువానను నాని-చివ్వఁగొనక

తే. తలఁప నష్టాంగయోగ వి-ద్యాప్రవీణు
కరణి వాటిల్లఁ గులమహీ-ధర మనంగ
నరవరేణ్యుఁడు నారేయి-నాల్గుజాము
లెడఁద నిమిషార్ధబుద్ధి నూ-హించె నంత. 131

తే. ఘనుల మని తాము మిన్నంది-కరుణఁ దక్కి
సాధుబాధయొనర్చెడి-జడున కెల్ల
ననయ మొక చేటు వాటిల్లు-ననఁ దిశలందు
తనయు నలయింప జలదంబు-లణఁగె నపుడు 132

సీ. వనజాప్తుఁ డిదె వచ్చె-నను వార్త లెఱిఁగించు, సొబగుమీఱఁగ వేగు-జుక్క దోఁచె
క్షితినాథు బాధ లీ-గతిఁ బాయు ననురీతిఁ, దరుచు చీఁకటి కొంత-విరియఁ బాఱె
మునుదూలిగాథయు-మొగము వెల్వెలఁబోవు, తెఱఁగు దోపగ దూర్పు-దెల్లనయ్యె
నరవరశ్రేష్ఠు భూ-సురులు దీవన జేయు, కరణి నేర్పడెఁ బక్షి-కలకలములు

తే. హర్ష మొదలి హరిశ్చంద్రుఁ-డడవిఁ దిరుగు
బాధ నేరీతి నున్నవాఁ-డో యటంచు
కోరి చూడంగఁ దూరుపు-కొండయెక్కె
ననువిధంబున దిననాథుఁ-డలరె నపుడు. 133

వ. తత్సమయంబున మహామాత్సర్యచరిత్రుం డగువిశ్వామిత్రుం డచట సదృశ్యాకా
రుండై పొలఁగుచు ధరిత్రీవల్లభు నవార్యస్థైర్యాదిగుణంబుల కచ్చెరువం
ది వెచ్చ నూర్చుచుఁ దనవలన నిమ్మనుజపతికిఁ జేయు నపకారంబులు కృత
ఘ్నున కొనరించు నుపకారంబులం బోలె నిరర్థకంబు లయ్యె నింకనిమ్మ
హీధవపుంగవు బొంకింప నశక్యంబు మున్ను శతమన్యుసభామధ్యంబుననిలువం
బలికి దుర్నయాస్పదంబగు శపథంబు వృథ యయ్యె నియ్యెడ సకల సద్గుణగరి
ష్ఠుండగు వసిష్ఠువిహితప్రజ్ఞాఫలం బీడేఱెఁ గదా మీఁదట ననేకశరత్సమా
ర్జితంబగు మదీయతపఃప్రసంగంబునకు భంగంబువాటిల్లె ననుతలంపు గూడ
నప్పట తెచ్చపడి కొంతవడికిం దెప్పిరిల్లి యెవ్వటిరీతి నమ్మహీపతి ననేకవిధం
బుల నలజడిపఱచి కులంబుఁ జెఱచి జంకించి బొంకించెద నని తలఁచుచుండె
నంత. 134

ఉ. వేడ్క వహింప నవ్వటము-వీలున నిల్వఁగనీక మువ్వురం
దోడ్కొని భూవిభుండు [illegible]డ-తోడఁ జనం గననయ్యె ముందటం
జూడ్కికి సన్నిషిద్ధపరిశుద్ధపయఃపరిపూర్ణవర్ణ మీ
[illegible]డ్క సరోవరంబు నవ-మంజులపద్మమిళిందబృందమున్. 135

క. నిత్యంబగు కాలోచిత
కృత్యంబులు దీర్చి వివిధ-గీర్వాణజన
స్తుత్యుం డ[illegible]భూవిభుఁడా
చిత్యప్రియ మెసఁగ మౌని-శిష్యునితోడన్. 136

ఉ మమ్ములఁగూర్చి భూసురకుమారక నీ కిటువంటి దైన్యభా
వమ్ము ఘటిల్లె దైవగతిఁ-బాయ నుపాయము జాలకున్న ని
క్కమ్ము ఋణంబుఁ దీర్తు మను-గై కొనునట్టిమితంబులోన మీ
సొమ్ము భయంబు మీఱఁగ న-సూయఁ దలంపకు మెన్నిభంగులన్. 137

చ. అని వివరించి భానుకులుఁ-డచ్చటఁ బాయు తెఱంగుఁ గాంచి తా
మునుజనువెంటవెంటఁ జగ-మువ్వురఁ దోడ్కొని బాహువిక్రమం
బొనర విలాసహాసగతి-నూరులు పల్లెలు పట్టణంబులున్
ఘనతరకుంజపుంజగిరి-కాననభూములు నేగునయ్యెడన్. 138

శా. వాత్సల్యంబుఁ దొలంగి రక్కసుని తే-వ న్మానవాధీశుపై
మాత్సర్యంబున వీరిపోరాతురినకు స-న్నాహస్ప్రియారూఢిచే
నుత్సాహం బొదవంగఁ జేసి మదిలో-నూహించి వేవేగ భీ
భత్సోపాయ మొనంగఁ గౌశికుఁడు లు-బ్ధప్రాయ మేపారఁగన్. 139

ఆ. తనదు తపము పేర్మి-దహనుని రావించి
పలికె నరవరేణ్యుఁ-దాలఁగనీక
నిన్ను గలయఁ జేయు-నిక్కంబుఁ బవమాను
తోడఁ జేయువాఁడ-నూడవలదు. 140

క. అన విని వైశ్వానరుఁడీ
పనిఁ జేయకయున్నఁ గోప-భరమునఁ దనపై
మునినాథుఁ డల్గునోయని
మనమున భయమొదవ ఘోర-మహిమ వెలుంగన్. 141

వ. అంతంత నమ్మహీకాంతుం డరుగు తెరువు ముందట నొక్కచోటఁ దటుక్కున
రంగుమీఱ వెలుంగు జూపి జాతవేదుం డతిప్రమోదంబు మీఱ సమీరుం డనపా
యంబుగా సాయంబుఁ జేయ ననూన తృణపర్ణలతానికుంజ పుంజ చం[illegible]
చ్ఛిన్నతరుశాఖాసమాహిత మహీరుహవిస్తారంబగు కాంతారంబు దరికొని పెను
మంటలు మింట నంటుకొన నప్పుటమెలంగు వియచ్చరు లచ్చెరు వంది కలఁ
గి యొక్కొక్క మఱుంగున కుఁ దలంగఁ బాఱ మహాభీమం బగు ధూమంబు
దిక్కుల పిక్కల పిక్కటిల్లి వెక్కసంబై లెక్కింప శక్యంబుగాక యేకీభవిం
చి మించు గ్రొమ్మించుల తెఱంగు జూపుచు నలుదిక్కులం జుట్టుముట్టి కాఱ
డవి యాఱడిబోవ దహించి సకల మృగపక్షిభుజంగమాది భూతసంచయంబుఁ
బంచత్వంబు నొందించుచు మహార్ణవంబునం గల మీనంబు లొక్క గ్రుక్కఁ
గొని తనివి జాలక బలువడి వెడలి మహోద్రేకంబున లోకంబులు భస్మీకరిం
ప నడరు బడబాగ్ని తెఱంగున విజృంభించి వచ్చు కార్చిచ్చుఁ గనుంగొని మహా
దైన్యభావంబున భూవల్లభుం డల్లన వెలవెలం బోవు మొగంబు తోడ తనుగూడ
నరుగుదెంచు సకలసద్గుణవతియగు చంద్రమతిం గనుంగొని యిట్లనియె. 142

ఉ. సిద్ధము చుట్టుముట్టికొని-చేరెడు నీదవవహ్ని దాటఁగాఁ
బుద్ధికి గానరాదు పరి-పూర్ణసుధాంశు నిభాస్య యుద్ధస

స్నద్ధుఁడనై విరోధిజన-నాయకులం బరిమార్చి శస్త్రసం
బద్ధుఁడ గాక కాఱడవి-పాలునఁ జిచ్చున గూడనయ్యెడిన్. 143

ఆ. ధరణిగల్గుదేహ-ధారికి జననంబు
నిధన వర్ధనంబు-నిశ్చయంబు
గాన దీని వగవ-గంజాస్య వేఱొక్క
వలనఁ బఱితపింప-వలసె నిపుడు. 144

ఉ. నాయముతోమితంబగు ది-నంబులు దాటకమున్నె నాటికిన్
వేయువిధంబులందిరిగి-వీసము సౌఖ్యము జిక్కనీక గా
థేయ ఋణంబుఁదీర్చి జగ-తింగణుతింపఁ దలంచుమత్ప్రియో
పాయము చిత్తయయ్యె పరి-పాటిఁదొలంగ కురంగ లోచనా. 145

చ. అనయము ఘోర కానన వి-హారపరిశ్రమ లెచ్చ నోర్చి తాఁ
బనఁగొని వెంట నంటి గురు[illegible]త్తి వహించి చరించుభూసురా
గ్రణి సొక్క[illegible] బాణములు-గా[illegible] నుపాయము గాన నెంతయున్
వనరుహగంధ నేఁడు బలు-వంతలఁ గూడి విషాద మందెదన్. 146

ఉ. పారము లేని ఘోరతర-పాపముఁ జెందకమున్నె నేఁడు ని
పాక్క[illegible]దుఁ జొట్టుకొని-కాల్వదొడంగెదు వహ్నిలోపలం
జేరుట కొంత [illegible]వ-చించెద కానని కండ్లమీర లే
తీరునఁ బోయినం దగమ-తిం దలపోయగదా తలోదరీ. 147

చ. తలుమను మాట లేటి కని-బల్విడి తోడ నరేంద్రుఁ డాత్మలో
సొలయక నిల్చి వెనక్క దెసఁ-జూడక నిత్యవిరక్తుఁడోయనన్
జిలువగు మందహాసరుచి-చిందులు ద్రొక్క మహాసముజ్జ్వల
జ్జ్వలనముఖంబునం గదియు-చందముఁ గాంచి ల[illegible]గి నేర్పునన్. 148

చ. తనయుని వెనక్క నుంచి వసు-ధావతి ముంగలి కేగుదెంచి యో
వనధిగభీరభావ తగ-వా వగవానివిధంబు జేయ నా
మనవిఁ దలంచి చూచి చనఁ-మా యనుమానము దానఁగాను నీ
కనికర మొందఁ బోయె నని-కంజదళేక్షణ తత్క్షణంబునన్. 149

ఆ. మొదల మీన లాణి-ముఖ్యంబు లతిక్రమింగి
వెడలఁగాయుచున్న-విధము దోఁపఁ
గన్నుదోయి నశ్రు-కణములు జారంగఁ
బతియుఁ దోడఁ గూడఁ-బలికె నపుడు. 150

ఉ. భానుకులేశ! నిక్క-మన-పాయని నే నని నమ్మియుండి నీ
యాన దయావిహీనమతి-వై విడనాడి మహోగ్రమైన యీ
కాననవహ్నిలోఁ బడుట-కై తలపోయుట యున్న గాన మె
ల్లైన ధరిత్రిమీఁదఁ బురు-షార్థము గాదు తలంచి చూడఁగన్.

మ. తలఁప న్నిన్నెడఁ బాసినంత నిమిషా-ర్ధంబైనఁ బ్రాణంబులన్ 151
నిలుపంజాల ననేకజన్మముల ని-ర్నిద్రక్రియారూఢిచే
విలసద్భక్తి వహింపఁ బొందుఁగొన నీ-వే భర్తగాఁ గోరి ని
ర్మలచిత్తంబున నిమ్మహానలముఁ జే-రం బోదు ముమ్మాటికిన్. 152

క. అని వివరించిన వనితా
మణి తాలిమి లేమిఁ జూచి-మనుజాధిపుఁడి
ట్లనియెన్ వడిఁ గన్నెలపుల
సొనరం గడువేడిచిక్కు-లుట్టిపడఁగన్. 153

చ. అలికులవేణి నీవు చటు-లాగ్నిదారంగఁ గలంగి మాటికిం
దలఁచి విషాదరోషపరి-తాపసమాహితభీతచిత్తుఁడై
మలఁకుల చూడి లోహితపు-మారుఁడు నీదెసఁగూడు నిచ్చటన్
మెలఁగి మదీయవర్తనము-మీఁదట నేమగునో తలంపఁగన్. 154

చ. అన విని మందహాసరుచి-యాననరూఢి ఘటిల్ల నాత్మలోఁ
జనువు దొలంగఁ బాల నరి-షట్కముల న్విదళించురీతి న
వ్వనిత మహత్త్వతత్త్వనిధి-వైఖరి మీఱ నిజేశుఁ డైనయ
జ్జనపతితోడ నిట్లనియె-సాత్త్వికభావ మెసంగ భూవరా! 155

సీ. ధరణీతలేశ యీ-దావాగ్ని శిఖ లెల్లఁ, గొనకొని పైఁబట్టు-కొనక మున్నె
మరగు నందనుమీఁది-మమత వాయఁగఁ ద్రోచి, కలఁగక నీనేర్పు-వలన జూచి
అరలేక మునిశిష్యు-వరునిఁ జేకొని పోయి, వరఁగ ధారుణిమీఁద-బ్రతుకఁ జేసి
మన్నన వాటిల్ల-నెన్నిరీతుల నైన, రోయక గాధేయు-ఋణము దీర్చి

తే. నిబిడసత్యవ్రతాచార ♦ నియతి మీఱ
సంతసంబున నీవు జీ ♦ వింతువేని
తలఁప నను బోఁటికాంత లీ ♦ తనయువంటి
సుతులు చేకుర టదె యెంత ♦ సతిఁ దలంప. 156

ఉ. మానవనాథ చూడు పెను ♦ మంటలు పైకొని చుట్టు ముట్టు నా
ప్రాణిక దీర్చు మంచు నన ♦ బోఁడి ధరం బ్రణమిల్లినంత దీ
నానన మెప్పుఁ గన్నుగవ ♦ నశ్రులు జాఱఁగ నూరకుండె న
మ్మానిని నిగ్గరావళులు ♦ మాన్పడి భూరివిలాససంపదన్. 157

ఆ. పైఁబెనంగుచున్న ♦ పయ్యెద సవరించి
కురులు కలయదువ్వి ♦ కొప్పు దీర్చి
మును నిజేశుఁ జేర ♦ ముమ్మారు వలగొని
కరయుగంబు మోడ్చి ♦ తరుణి యపుడు. 158

చ. హరిహరపద్మసంభవగ ♦ జాననషణ్ముఖదేవతాపసో
త్కరపురుహూతభాస్కరసు ♦ ధాకరకిన్నరసిద్ధసాధ్యది
గ్వరపచరాచరాంతసుని ♦ కాయములం గణుతించి మ్రొక్కి ని
ర్భరవినయప్రభావయు[illegible] ♦ భావ మెసంగఁ జెలంగి వెండియున్. 159

చ. అనుపమలీల వార్ధిశేన ♦ [illegible]నుం గొనియాడి గిరీంద్రకన్యకా
మణి వినుతించి భారతి న ♦ మందగతిన్ మదిలోఁ దలంచి వా
గ్వినయముతో నరుంధతికి ♦ వేడుక మ్రొక్కి శచీముఖాంగనా
జనములఁ గొల్చి చంద్రమతి ♦ సాంద్రవిలాసవివేకవైఖరిన్. 160

ఆ. తనయుమీఁదికూర్మిఁ ♦ దలఁపక హృదయేశుఁ
గని కలంగఁబోక ♦ మునికుమారుఁ
డెట్లు బ్రతుకు నంచు ♦ నెట్టన వనవహ్ని
గదియ నెదురు చనియె ♦ కమలనయన. 161

చ. మనసు గలంగ లోహితకు ♦ మారుఁ డనూనవిలాపమానుఁడై
నిను గలయంగవత్తు జన ♦ ని చనఁగూడ దటంచు మాటికిం
గనుఁగవ నశ్రుపూరములు ♦ గ్రమ్మ నిలం బొరలాడి లేచి తాఁ
జని వెనువెంట నంటుకొనఁ ♦ జారుశరీరకుమారుఁ జూచియున్. 162

సీ. లాలించి కెంగేల • గీలించి పయికొంగు, బూని మానిని వాని • మేను దుడిచి
కదియించి కన్నీట • నోదవు మోమంటు జూచి, శ్రవకుచంబులు కాయ • తనయుఁ జూచి
గ్రక్కున మనిలోన • నుప్పొక్కి చెక్కిలి నొక్కి, వెలయ చక్కిలిగింత • వింతఁ జూపి
నునుబొజ్జ నిమిరి యా • కున్కఁ జేర్చి కన్నీరు దుడిచి ముద్దులఁ జొంచు • దుర్వాయిటకు
తే. రాకు మాయన్న మాతండ్రి • మాకుమార
వెలయఁ బెనుమంట చల్లార్చి • వేడ్క మీఱ
వత్తు వేవేగ నీతండ్రి • ఎలని కేగు
మఖిల సౌఖ్యంబుఁ జేకూఱు • నన్న నీకు. 163
వ. అని మఱియును. 164
చ. మరలగనీక లోహితకు • మారకు వెన్కకుఁ ద్రోచి భానురా
దరమతి చే మనోహరుప • దద్వయ మెయ్యెడఁ బాయనీక హృ
త్సరసిజమందు నిల్పుకొని • చంద్రనిభాస్య కృపీటయోనికిం
గరములు మోడ్చి తా నభిము • ఖంబుగ భక్తి వహించి యిట్లనెన్. 165
ఆ. పరదయావిలోల • వరద వైశ్వానర
తురితదురితజాల • తూలపవన
ముదము మీఱ నీకు • మ్రొక్కెద మద్వాక్య
సరణి వినుము నీదు • కరుణ వెలయ. 166
చ. ధృతి మెఱయంగ నే నిటు ప • తివ్రత నేని ధరిత్రిమీఁద మ
త్పతి ఘనసత్యవాక్యనయ • భాసురుఁ డేని కృశాన నీ విదే
హితమతి శీతలాకృతి వ • హించి ధరామరవర్య భూవిభున్
సుతుఁ డగు లోహితాస్యు దయఁ • జూచి మునీంద్రుఋణంబుఁ దీర్పుమా.
క. అని యాగతి వినుతింపుచు
వనితామణి చటులఘోర • వహ్నిం జొఱ న
య్యనిమిషు లాహాకారము
లొనరించి భయంబుతోడ • నుండెడు నంతన్. 168
సీ. వెలలేని చెంగల్వ • కొలనులోపలఁ జొచ్చి, మించి క్రీడించు రా • యంచ యనఁగ
వనపుష్పితాశోక • వనవాటి దెసఁ జేరి, కులుకు వాటించు రా • చిల్క యనఁగ

ఘనసాంధ్యరాగసం ♦ గతచతుర్థినాంత కమనీయశశిరేఖ ♦ గతి ఘనం[illegible]
బటుతరకాశ్మీర ♦ పటవితానముచాయఁ, దీపించువలరాజు ♦ రేజి యనఁగ

తే. మందగతి ముద్దుచెలువంపు ♦ మాటముద్దు
మెఱుఁగు లీనుహారంగున ♦ మేనిరంగు
విడక వడితోడ పెనుమంట ♦ చదుమ నిల్చెఁ
దలివిగల మేటి చంద్రిమ ♦ తీవధూటి. 169

సీ. పరికింపసొగసైన ♦ పాపిట ముడివోక, నుదుట కుంకుమరేఖ ♦ చెదరిపోక
తెలివాలుగన్నుల ♦ తెలివి మానుట గాక, బలుగాలిఁ గెమ్మోవి ♦ బాగు చెడక
పరగ ముద్దులుగుల్కు ♦ పల్కు వీసరబోక పయ్యెద గోరంత ♦ బయలు గాక
తగ మేనగలవల్వ ♦ బిగి కొంత జారక, యడుగులు తడబాటు ♦ గడలుకొనఁక

తే. కలయ వనలెత్తులేమావి ♦ కావనడుమ
తిరుగుచున్నవలరాజు ♦ దే[illegible]
గులుకుచె[illegible]వ్వ[illegible]ల లెల్ల ♦ గలయఁ జేయు
తనయుఁ గొనియాడ దరమె వి ♦ ధాతకైన. 170

వ. ఆసమయంబున. 171

ఉ. సుదతి [illegible]గరిమ ♦ జూచి సురప్రకరం బనూనష
ట్పదసహితపరి[illegible] ♦ బంధురదృష్టి ఘటిల్లఁజేయుచుక్
ముదమున దేవదుందుభులు ♦ మ్రోయ విధించె గలంచి చంచద
భ్యుదయమహోద్భతోత్సవని ♦ జోచితవృత్తి వహించునంతటన్. 172

ఆ. సురలు దయ దలిర్పఁ ♦ జూచునంతటిలోన
ధరణి కీల లెల్ల ♦ ధరణి వణఁగి
కుప్పగూలి యున్న ♦ నిప్పులు చల్లారి
సుందరీలలామ ♦ సొబగు మీఱె. 173

చ. మునుకొని లోహితాస్యుఁ డను ♦ మోదవినోదనినాద మేర్పడన్
జనని మొగంబుఁ జూచి కర ♦ సాయకము ల్గదియించి [illegible]టికిం
గనుఁగవ త్రిప్పి పై నెగరి ♦ గంతులు వైచుచు డాయఁ జూచి నె
మ్మనమున వాని నెత్తుకొని ♦ మానిని మాననికోర్కె లీనగ[illegible] 174

చ. చెలువగు ముద్దు బెట్టుకొని ♦ చెక్కిలి నొక్కి మొగంబు దువ్వి పై
నలరి శిరంబు మూరుకొని ♦ య[illegible]న్నలు కన్ను లొత్తుచుం
దొలఁగని కూర్మిఁ దొడ నిడి ♦ తోఁ జను దెంచి నిజేశుఁ గాంచి తా
వలగొని భక్తి మ్రొక్క జన ♦ వల్లభుఁ డుల్లము పల్లవింపఁగన్, 175

తే. కాంత నీవంటి కులసతి ♦ గలిగినట్టి
పురుష సౌభాగ్య సరసవి ♦ స్ఫురణ లాత్మ,
దలఁచి వర్ణింపఁగా లేక ♦ ధాత కైన
మందమతితోడఁ దడబాటుఁ ♦ జెందకున్నె. 176

ఉ. చిత్రము నీ విహారము వ ♦ చింపఁగ నీ వనవహ్నిఁ బాపి వ
త్సతరిను లోహితాస్యు నను ♦ గాచితి యింతియె మేలు గాదు లో
కత్రియ భాసమానుఁడగు ♦ గాధితనూజు ఋణంబుఁ దీర్చి స
త్పాత్రత చెందగల్గె నన ♦ పాయ[illegible] దగు నీకతంబునన్. 177

క. అని యిన్విధమున జనపతి
తనసతి నతి చతుర వాక్య ♦ తతు లెనయఁగఁ దా
మును గారవించె మానస
మున విస్మయ మొదవ గాధి ♦ మునిసుతుఁ డంత[illegible]. 178

సీ. కడగి కొండలు పిండి ♦ గాఁ జేయు ఘోరాగ్ని, [illegible] జొచ్చి నిల్చెనీ ♦ వారిజాక్షి
జగిమించి బిగి జెందు ♦ జీమూత సంఘంబు, దెసఁ జరించు మెఱుంగు ♦ దీగ రీతిఁ
దను జూడ నిసుమంత ♦ తను కాంతి ముదివోక, కడుమంట లిమ్మంటఁ ♦ గలియఁ జేసి
చెలువు మీఱ నిజేశుఁ ♦ జేరి కూర్మి తనూజు, చిన్ని పల్కులు ముద్దు ♦ లెన్నుకొనుచు

తే. మనసు లుప్పొంగ వాసవా ♦ మరు లెఱుంగ,
సలలితోఁ బర్వ్య మత్తపో ♦ బలము గంటి
తగ సహస్రాధికారంబు ♦ దలప రాదె,
జలజగంధి పతివ్రతా ♦ చార మహిమ. 179

తే. జగతిలోపల గలమహా ♦ జనుల కెల్లఁ
దలఁప నిహపర సౌఖ్య ప్ర ♦ దాయకంబు
విహిత సత్య వ్రతాచార ♦ విభవశీల
మకుటపతిభక్తి కంటె వే ♦ ఱొకటి కలదె. 180

ఆ. విహితవృత్తి మాని ◆ వినిపింపఁగాఁ [illegible]లని
వెలయఁ జూచి మున్న ◆ [illegible]మకొన్న
పగిదిఁ దానొనర్చు ◆ పను లెల్ల రవిమీఁదఁ
జల్లుభూపరాగ ◆ సరణి గాదె. 181

వ. అని యివ్విధంబున నంతంత గొంతతడవు చింతించి కలంగి వెఱంగుదోప ననుగావి చెఱంగు మునుంగు వేసికొని వాసి చెడి తనమోసంబున కీసడించి యచ్చటం జిచ్చుగాన వెచ్చనూర్చుచు రిచ్చపడి కొంతవడికి ధైర్యం బవలంబించు [illegible] తనవలన గలుగు బలంబుకొలఁది నిమ్మహీపాలపతి నలంచి కలంచి బింకంబు మీఱ జంకించి బొంకించెద ననుతలంపుతోడ వెనువెంట నదృశ్యాకారుండై చనుదెంచుచు నున్న వాఁడు గావున గాధితనూభవుం డాక్షణంబున నక్షత్రకుం గదిసి గాఢాలింగనంబు గావించి ప్రేమంబున నేమం బరసి కనికరం బొదవ కరంబు కరంబున గీలించి తన[illegible] యొరులకుం గనరాక మెల్లన నిట్లనియె.

ఆ. [illegible] మదీయశిష్య ◆ జనములలో నిన్ను
ధీ[illegible] డాటఁ ◆ దలియుకతనఁ
బది[illegible]నెనిమిదైన ◆ చదువులు తుదగూడ
[illegible]నాఁడ కరుణ ◆ గల్గి గాదె. 183

చ. అరమరలేక నీవ విన ◆ యంబు ఘటిల్లఁ జరించు టెల్ల నే
నరయుదు గాన నేఁ డొకర ◆ హస్యము దెల్పెద నీలతాంగి భూ
వరు దెస నంటియున్న నను ◆ నంటి తపోధను లెంద రైన నే
వెరవులు పన్నినం బరిభ ◆ వింపఁగఁజాల రొకించు కేనియున్. 184

క. అదిగావున వినఁ దగు నా
మది నమ్మిన వాఁడ వగుట ◆ మహనీయగుణా
స్పద నీ కెఱిఁగించెద నిదె
సదుపాయం బొకటి కార్య ◆ సఫలత చెందన్. 185

శా. వాలాయంబు భవత్ప్రసిద్ధకపట ◆ వ్యాపార మేపార నీ
రోలంబాలకపాళి కేగి దయచే ◆ రూపించి వేవే[illegible] ది
వ్యాలాపంబులు కౌతుకం బెనయ నె ◆ య్యం బొప్ప నమ్మించి భూ
పాలుం బా[illegible] వేని వేగ మన కీ ◆ పంతంబు చేకూరెడిన్. 186

క. ఈ యుర్విగ్రహమున మాటికి
విసిపించి దిలంబుతోడ ♦ విశ్వామిత్రుం
డనుగతి నితరు లెఱుంగని
తనువున విహరింపుచుండె ♦ ధర్మతనూజా. 187

ఉ. ఈగతి దెల్పి గాధిసుతుఁ ♦ డేగినపిమ్మట సంతసించిన
ట్లై గురి దక్క యొక్కసమ ♦ యంబు దలంచి మునీంద్రశిష్యుఁ డి
చ్ఛాగతి మీఱఁ జంద్రమతిఁ ♦ జేరగఁ బోయి హితోపదేశలీ
లాగుణగణ్యుఁ డో యని త ♦ లంపఁగ నిట్లనియెం బ్రియంబుగన్. 188

ఉ. నీమహనీయభావము గ ♦ ణింపఁ దరంబె మదేభయాన దృ
గ్భ్రమకరంబుగాఁ గలయఁ ♦ బేర్చినభూరిదవాగ్నిలోపలన్
బాములఁ జెందనీక సను ♦ బ్రాణము గాచితి గాదె నిర్జర
స్తోమ మెఱుంగ నిత్యపరి ♦ శుద్ధసమాహితదేవతాకృతిన్. 189

తే. మించి దయతోడ మేలుగా ♦ వించినట్టి
ధన్యమతి వై వనీవంటి ♦ పుణ్యసతికిఁ
జేరి ప్రత్యుపకారంబుఁ ♦ జేయ కున్న
గలుగ దిహపరసౌఖ్యంబు ♦ కమలనయన. 190

చ. కడుహిత మానిహిల్ల నది ♦ గావున భూజను లౌ వనంగ స
బడలిక బాయ మే లగును ♦ పాయసము దెల్పెద వింటె వేని నీ
యడవులఁ జొచ్చి కాయ కస ♦ నాకులజీవము లప్పగించి పైఁ
జెడిముడిపాటు గూడ నెతఁ ♦ జెందగ నేల కురంగలోచనా. 191

ఉ. వేయివిధంబుల న్విహిత ♦ స్తుతిని నాకొఱ కై పెనంగి గా
ధేయుని వేఁడి [illegible]వనుమ ♦ తీతల మంతయు ధారఁబూని నేఁ
బాయక నీకుమారకుని ♦ బట్టము గట్ట వసంతభోగ భా
గ్యాయతలీలఁ గైకొను మ ♦ హర్నిశ మాత్మ సుఖింప మానినీ. 192

ఉ. గొంటుతనంబు నీవిభుని ♦ కూరిమి గోరక పాయఁ ద్రోచి నా
వెంటనె రమ్ము నమ్ము మిది ♦ వేయువిధంబుల మేలు గల్గు ని
ష్కంటకమైన నాపలుకుఁ ♦ గైకొన వేని హితంబు గూడదీ
గెంటస మేల మీఁద బలు ♦ కీడు నుమీ వివరించిచూడఁగన్. 193

శా. కాలాంతస్ఫుట విస్ఫులింగసముద ♦ గ్రస్తోమదావానల
జ్వాలాభీలకరాళఘో[illegible]తర వి ♦ [illegible]మిత్రనేత్రాగ్ని భూ
పాలాగ్రేసరుఁ డైననీవిభుఁడు సాం ♦ పారంగఁ బైఁ బుట్టినం
జాలిం బొంది ఋణంబు దీర్పఁగలఁడే ♦ సత్యంబు వాటిల్లఁగన్. 194

ఆ. వినుము చాలుగాలు ♦ దినములు దక్కంగఁ
బేరు పెంపు లేక ♦ మేర గడచె
వెదకి చూడ నొక్క ♦ వీసము గన రాదు
వనిత నీనిజేశు ♦ వలన నిపుడు. 195

చ. చలము[illegible] గాధిసూనుఁ డతి ♦ సాహసవృత్తి వహించి నేర్పుచేఁ
దలఁపక వేగ మిచ్చటికి ♦ దాఁ జనుదెంచి నరేంద్రుఁ గాంచి పై
పొలయుచు మాకుఁ దీర్పగల ♦ సొమ్మిటు దెమ్మనినంత నెమ్మదిన్
గళవళ ముప్పతిల్ల దర ♦ గాన కొగిం బెగడంది చూచుచున్. 196

[illegible]. వినుము గాధితనయుఁ ♦ [illegible] కోర్వక
శ[illegible]దవ [illegible]న్న ♦ నీకుమారు
నెడసి[illegible]వ్యావధి ♦ నెటి జొట్టె తా నమ్మ
నమ్మ[illegible]వ్విధంబు ♦ నలిననయన. 197

చ. అన [illegible] మానినీమ[illegible]మ ♦ హోళని వీనులసోకినట్లు పే
ర్కొనఁగవశంబుగా[illegible]వెత ♦ గూరఁగ హా యని నేల వ్రాలి చ
య్యన మది సేదదీర వి ♦ యమ్మున నమ్మునిశిష్యుతోడ ని
ట్లనియె నమందమందపచ ♦ నానుగతక్రమ మేర్పరింపఁగన్. 198

ఆ. కోర్కెలిచ్చువేల్పు ♦ కొంగుబంగారంబు
పరఁగ తోడునీడ ♦ పట్టుఁగొమ్మ
మున్ను నోముఫలము ♦ పెన్నిధి యగు గాదె
పతి దలంప మాన ♦ సతుల కెపుడు. 199

ఉ. పాములఁ బెట్టుచున్నఁ గడు ♦ పామరుఁ డైన కురూపియైన ని
ష్కామవిహారుఁ డైన వసి ♦ గాసిలి యున్న విషణ్ణుఁ డైన దా
నీమము దప్పి యున్న బలు ♦ నిందలఁ జెందిన దుర్వినీతి చేఁ
దామసచిత్తుఁ డైన వని ♦ తామణికిం బతి బాయఁ గూడునే. 200

ఉ. [illegible]ము ముజ్జగంబుల గ ♦ ణింపు నెడం బతిభక్తికంటె వే
ఱొక్కటి లేదు మిక్కిలి స ♦ రోరుహ[illegible]వ్రతంబు చేఁ
జెక్కులు మాట లేమిటికి ♦ విప్రకుమార భయంబు మిూఱి నే
ఁజిక్కఁద నూరకుండుము మను ♦ మోదమతిం బతి దైవ మెన్నఁగన్. 201

ఉ. వారక గాధినందనుని ♦ వంటితపోధను లెంచి చూడ నీ
పేరిటికంటె మించు పృథి ♦ వీసురవర్యులు నూరుగోటు లే
తీరున నైన బల్వ్రతలఁ ♦ ద్రిప్పి మనంబుఁ గలంచి యున్న య
వ్వారిజమిత్రవంశజుఁడ ♦ వారితతేజుఁడు మాట దప్పునే.

[illegible]. నీవును నీగురుం డఖిల ♦ నిర్జరు లచ్చెరు వంది చూడ నా
నావిధవైభవం బెసయ ♦ నవ్యవిలాసకళాకలాపసం
భావనిరూఢసత్యనిధి ♦ పాయక ధారుణి యెల్లఁ బ్రోచు నీ
భూవరముఖ్యుఁ డెన్న పరి ♦ పూర్ణ[illegible]కరుగీతిఁ గ్రమ్మఱన్. 203

ఆ. అనిన వనజనయన ♦ వినుతోక్తి కతివేడ్క
నించె సకలభూత ♦ సంచయంబు
జగ మెఱుంగ నిక్క ♦ మగునంచు వినువీధి
వలనఁ గలయ గగన ♦ వాణి మ్రోసె.

చ. జనవిభుఁ డంత కాంతఁ గని ♦ చయ్యన నెయ్యము ని[illegible]తిల ని
ట్లనియె లతాంగి ఘోరనిబి ♦ డాటవిలో నిటు జాగు సేయగాఁ
జన దిక దూర మిచ్చటికిఁ ♦ జంద్రకళాధరుఁ డేలువీటికిం
జనవలె గాధిసూతి మతి ♦ సమ్మతి చేసి ఋణంబు దీర్పఁగన్. 205

చ. అని వివరించి భానుకులుఁ ♦ డచ్చట నిల్వక చెల్వమోముపై
నొవర విలాసని[illegible]ము ♦ నోజ తనూజు భుజాంతరంబునం
బెనగ[illegible] నిల్పఁజేసి మురి ♦ పెంబున జంద్రమతీలతాంగియుం
గనలుమ[illegible]ంబుతోఁ దరువ ♦ గాఁ [illegible]కరీతిని వెంట నంటగన్. 206

ఉ. పాయక గాధిసూతి తన ♦ పాలిటి దైవముగీతి సూనృతో
పాయము మిూఱి వి[illegible]ము నె ♦ పం బొనరించి కృతార్థుఁ జేయు న
న్యాయ మొకింత లే దని జ ♦ నస్తవనీయుఁ డమోఘకీర్తికాం
తాయుతమూర్తి సద్గుణని ♦ ధానమతిం జనుచుండె ము[illegible]టన్. 207

సీ. తరుణారుణాబ్జముల్ ♦ చరణవైఖరి దెల్ప ఖరకరవర్థిత లూను ♦ గతి వహింపఁ
గలితసైకతరాశి ♦ కటి వాసి జెన్నొందఁ, దీరైన నతినాభి ♦ తెఱఁగ జేయ
రుచిరశైవాలంబు ♦ రో[illegible]రాజి య[illegible]గ, వరతరంగనిరూఢి ♦ వళులు దో[illegible]
గమనీయచక్రిసం ♦ గతి కుచస్థితి మీఱఁ, దగుబిసంబులు బాహు ♦ దళ నెసంగ
తే. వెలయువిరిదమ్మి వదనార ♦ విందమనఁగ
మీనమదషట్పదానూన ♦ ఫేనకాంతి
మెఱయఁ గనుదోయి నెరివేణి ♦ మేనుపూత
వంపు మొదవింపనంతంతఁ ♦ జరుగునపుడు. 208
చ. పొ[illegible]ప్రవహించుభూరితర ♦ పుష్పపరాగసరాగవిభ్రమం
బలరువిచిత్రచిత్రకలి ♦ తాంబరవైఖరిఁ దెల్పుచున్న ని
ర్మలపతి లోకపావనధు ♦ రంధరిఁ జహ్నుకుమారిఁ జూచి భూ
తలపతి మానసంబు పరి ♦ తాపము దీఱఁ గుతూహలంబునన్. 209
ఉ. దూరమునందు గాంచి కర ♦ తోయజముల్ ముకుళించి భక్తిచేఁ
గేరుచు ఫాలభాగమున ♦ [illegible]నిల్పి తదీయసన్నిధిం
జేరి తలంచి సన్నుతులు ♦ జేసి నమస్కరణం బొనర్చి స
త్కా[illegible] మెలర్ప భూవిభుఁడు ♦ కాంతయుఁ దాను నుతుండు వేడుకన్. 210
[illegible]. తలఁచుచుఁ బుణ్య[illegible]ముల ♦ దా మవగాహన మాచరించి నే
ర్పొలయఁ [illegible]ముల్ వ్యసమ ♦ యోచితకృత్యము లెల్లఁ దీర్చి ని
ర్మలమతు[illegible] సమమున ♦ మానుగ కొంతట సేదదీఱఁగా
నిలచి హితోక్తు లెల్ల తరు ♦ ణీమణి కెప్పుడుఁ జెప్పి వెండియున్. 211
తే. పొసఁగ నచ్చోటనిల్వక ♦ భూవిభుండు
తెలివిమీఱంగ భాగీర ♦ థీతటంబు
వెంటఁ జను దెంచునవ్వేళ ♦ విశదలీల
చేర కన్పట్టె వా[illegible]ణా ♦ సీపురంబు. 212
క. అని మార్కండేయమహా
మునిపతి వివరింప విదిత ♦ మోదాత్ముకుఁ డై
విని ధర్మసూతి మీదటి
ఘనపుణ్యచరిత్రిఁ దెలియఁ ♦ గా నడుగుటయున్. 213

చ. పరమపవిత్ర భక్తజన ◆ పాలన[illegible]భవసచ్చరిత్ర భా
స్కరశశివహ్ని నేత్ర కలు ◆ షనగజభూరిలతాలవిత్ర భా
సురశతకోటిపరచశర ◆ సుందర[illegible]త్ర గుహా[illegible]శౌర్యవి
స్ఫురదురుదోర్వ్విచిత్రఫణి ◆ పుంగవభూషణ మంజుభాషణా. 214

క. సింధురదైత్యవిమర్దన
బంధురకరుణావిధేయ ◆ భవరోగవిలా
పేంధవగంధవహప్రియ
గంధర్వమునీంద్రసిద్ధ ◆ గణనుతచరణా. 215

గద్యమాలిని. పరమగుణనిధానా ◆ భక్తరక్షాభిధానా
శరనిధివరతూణా ◆ చారులక్ష్మీశబాణా
పురదనుజవినాశా ◆ భూరిభూభృన్నివేశా
తరళగగనలేశా ◆ ధైర్యశౌర్యప్రకాశా. 216

గద్యము.

ఇది శ్రీమత్సదాశివకరుణాకటాక్షలబ్ధకవితా[illegible]ధేయ వీరశర
భశుభనామధేయప్రణీతం బైన హరిశ్చంద్రోపా
ఖ్యానంబను మహాప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

హరిశ్చంద్రోపాఖ్యానము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీవి[illegible]ధురంధర
కైవల్యప్రదవిశేష ♦ కారుణ్యకారు
ణ్యావేశోజ్వాలనురముని
సేవితపాదానుగుణ యూథ ♦ శ్రీగిరినాథా.

వ. [illegible]ధరింపు మవ్విధంబున జన చన ముందట నందంద యందంబయి గల్కు బెళు
కు్కాన తళుకు్క లీను మహోద్యత్ప్రదీపజాతరూపనానారత్నసంయుక్తసమున్న
[illegible]గోపురప్రాసాదవిశాలలీలా[illegible]లోపలప్రాకారతోరణద్వారకవాటకుడ్యప
[illegible]క[illegible]పతటాకాదిసముదయంబును నానావిధకిసలయప్రసవవిసరఫలభరితస
[illegible]ంచితశా[illegible]ఖశాఖాసమాహితమహోత్కంఠకలకంఠశుకశారికానికరసకలమధుకరప్ర
[illegible]రవిచిత్రచరిత్రవిశంబున చైత్రరథనందనాదివనంబులతోడ నీడుకొననోపుయుపవ
నంబు[illegible]గున నేక[illegible]మాతంగతురంగశతాంగవీరభటకవిబుధసూతమాగధవందివై
[illegible]ళికప్రముఖనిచ[illegible]లతోడ నెక్కుడజాదినంబిక్కటిల్లి మహామహిమంబుని
రీక్షించుచుం బోవ నల్లన కలహంసల తెఱంగున మెలంగునయ్యగణ్యపుణ్యసతీగణం
బులు శుభగీతంబులుకతంబునం జెవులపండువు సేయ నప్పురంబు దరియంబోవుచు
భూవల్లభుం డుల్లంబు పల్లవింప మెల్లనం జంద్రమతిం గనుగొని యిట్లనియె. 2

ఆ. మగువ వారణాసి ♦ మహిమంబు వర్ణింప
లేరు నాలుగారు ♦ నూరుపదులు
నోరు లున్నయట్టి ♦ నీరేజసంజాత
బాహులేయభోగి ♦ పతులు గూడ. 3

శా. స్వర్గారోహణసాధనం బఖిలభా ♦ స్వద్భూరికైవల్యస
న్మార్గం బద్భుతతీర్థసార మతులా ♦ మ్నాయాంతవిఖ్యాత [illegible]

భర్గాధీనము సిద్ధసేవ్యము మహా[illegible] పాపౌఘఘోరాటవీ
వర్గస్వర్గకుఠారధార యగునీ ◆ [illegible]రాణసీ క్షేత్రము[illegible]. 4

సీ. కడగి గోశిశు[illegible] ◆ గణము జంపినవాఁడు దొడరి సువర్ణంబు ◆ దోచువాఁడు
మొనసి గురుదారహ ◆ మొనరఁ జేసినవాఁడు నెట్టన సురదాగ్రివి ◆ బట్టువాఁడు
విహితు నింటికిఁ బిల్చి ◆ విషము బెట్టినవాఁడు నఖిలదూపకవృత్తి ◆ నలరువాఁడు
కొండీడుగృహదాహ ◆ కుండనదగువాఁడు కెడజాతిఁజనియించు ◆ ఖలుఁడు మొదల

తే. మఱియును పశుమృగపక్షిస ◆ మస్తజంతు
జాల మీవారణాసిలోఁ ◆ జచ్చెనేని
జడల మిన్నేరు నుదుటిపై ◆ నిడుపకన్ను
గలుగునద్దేవు శరిబూను ◆ కమలనయన.

ఉ. ఇంతియెకాదు కంతుమది ◆ కింపగు మోహనబాణజాల మే
వింతను రుద్రకన్యకలు ◆ వేలుపదారులు జేరి కొల్వ ని
శ్చింతను గాశికాపురిని ◆ జీవము బాసిన [illegible]కోటుల
త్యంతకుతూహలంబున స ◆ దాశివుసన్నిధి నిల్తు రెప్పుడున్.

వ. అని యిత్తెఱంగున ననేకరూపంబులఁ దనయొప్పినవిధంబున నమ్మ[illegible]గం
డయ్యంగన కెఱుంగఁ బల్కుచు ముంగలి కరుగ నప్పుడు. 7

సీ. తతగోపురద్వార ◆ ధాళధళ్యపరిభా, వితతి చుక్క[illegible]లతో[illegible] మంది[illegible]
బటుదివ్యముక్తాత ◆ పత్రికాంతిస్ఫుటల్, [illegible] ◆ పక్కరింప
నరుణాయమానభా ◆ సురవితానశ్రేణు లుదయార్కబింబసం ◆ పదు[illegible]హింపఁ
గేలితగోరాజి ◆ కేతనానిలరాజి. తరుచు మబ్బులు బరా ◆ బరి యొనర్ప

తే. మఱియు మణిరంగవల్లికా ◆ మంటపములు
కనకశుభాభిరామవి ◆ ఖ్యాతి మెఱయ,
[illegible]గుగ్గులధూపవా ◆ సనలతోడ
[illegible]యు శ్రీవిశ్వనాథమం ◆ దిరవరంబు. 8

క. [illegible]గరశ్రీవిభుఁ డంతట[illegible]న,
తరు[illegible]మణి నుతుఁడు దమకు * తరువై తగుభూ
సురవరునితో [illegible]డగ ని
[illegible]రవి[illegible]యానగదనియము ◆ భావ మెసంగన్. 9

మ. అతిమోదంబున దివ్యమందిరము డా ♦ యంబోయి తన్మధ్యసం
స్థితసాయుజ్యమణీప్రదీప్తమున సం ♦ దీప్తార్కకోటిప్రభా
యుతు శ్రీమద్గురులింగమూర్తి గని ని ♦ త్యోత్సాహ[illegible]ంగసం
గతి మీఱం ధర జాగి మొ[illegible] నియమా ♦ [illegible]కాంతుం బరీక్షించుచున్. 10

సీ. జయ భక్తమందార ♦ సతతమహోదార, జయ వివేక[illegible]శాల ♦ చారుశీల
జయ మేరుకోదండ ♦ సమచక్రి[illegible]కాండ జయ పయోధినిషంగ ♦ సలలితాంగ
[illegible] భుజంగవిభూష ♦ సజ్జనపరితోష, జయ భూరిగాంభీర్య ♦ చటులశౌర్య
జయ సుధాంశుకలాప ♦ సకలదోషవిరూప, జయ హుతాశననేత్ర ♦ సత్పవిత్ర

తే. జయ మహాదేవ లోకర ♦ క్షానుభావ
మహి[illegible]సౌజన్య జగదేక ♦ మానధన్య
నిరుపమోల్లాస కాశికా ♦ పురనివాస
విజితదైతేయవరయోధ ♦ విశ్వనాథ॥ 11

[illegible] అంభోజాసనపాకశాసన[illegible]దిత్యసంస్తుత్యసం
రంభ[illegible]దవినోదపాదవిలస ♦ ద్రాజీవపాపౌఘుదు
ష్క[illegible]భండవిజసంహావిక్రమ మహా ♦ ఘోరారదైతేయదో
స్తంభోదగ్రకుశారభ కజవర ♦ క్షా కాశికావల్లభా. 12

చ. [illegible] మద్దరిత ♦ మంతయు దూలె భవత్పదాబ్జముల్
గనుగొ[illegible]వంత[illegible] ♦ గాధితనూజున కేను మున్ను స
ద్వినయముచే నొడంబడిన ♦ విత్తము దీర్పు భవన్నివాస మీ
ఘునతరపుణ్యరాశియగు ♦ కాశిని వీసము దప్పకుండఁగన్. 13

వ. అని యిత్తెఱంగున గురంగధరు ననేకవిధంబులఁ గొనియాడి యచ్చోటు గదలి విశేషంబులుఁ తనకులాంగన కెఱుంగంబలుకుచు భుక్తిముక్తిప్రదాయకం బగుతదీయ పుణ్యక్షేత్రంబునంగలుగు నానాతీర్థదేవతాస్థలంబులను [illegible]మంత్రౌషధక్రియా ప్రసిద్ధంబులగు సిద్ధాశ్రమంబులు మొదలయినవినో[illegible]ంబు లయ్యై[illegible]న గనుం గొనుచుఁ దదర్హ ప్రకారంబున సద్విధులునడపి మ[illegible]లి భూవల్లభుం [illegible]క్కమఠంబు డాయంబోయి తత్సమీపంబున వసించియున్న సమయంబున గనుకోలంకుల గురు చెదరఁ గ్రోధావేశం బొదవ తత్క్షణంబున నక్షత్రకుం డల్లన [illegible]మహీవల్లభుం గనుంగొని యిట్లనియె.

ఉ. భోరున గాధిసూతి విను ♦ భూవర నిన్ను గణింపగోరి తా
[illegible]రి జగం బెఱుం[illegible]మును ♦ జేసిన [illegible]మితి నేట [illegible]
దీరఁగ వచ్చె నిప్పుడు ♦ దెమ్మనగా నంశాస మేనియుం
జేరదు లేదు దుర్ణయము ♦ జెందుట మే ల్లొనగూడ నేర్చునే. 15

ఉ. [illegible] మనవచ్చు మానినరుఁ ♦ డేమరుపాటు దలంచి నాయెడం
దామసవృత్తిచే నిటకుఁ ♦ దాఁ జను[illegible] రెందుతోడ నీ
సీమల వెంటఁ జేరి మును ♦ జేసిన యామితిలో ధనంబు దె
మ్మన వేమి లేదనిన ♦ మానుగ నాపని యేమి దెల్పుమా. 16

ఉ. ఏనుఁగు నెక్కి నిక్కి బల ♦ మేరుపడ న్మణిమీటినంత పె
చ్చైన ధనంబు గూర్చ నడి ♦ యాసలు జూపెదు నీదు మాటలుం
బీనుఁగుతోడ జాగరము ♦ బెం పగునట్టుల కాదు మాటికిన్
మానుగ బోయె బొంకు లను ♦ మానము లేదు నినుం దలంపగన్. 17

ఉ. ఆగయ నా కొసంగఁగల ♦ యప్పు సమస్తము నేఁటితోడుతం
దీఱుపకున్న నీకులును ♦ తేటలమాటలు బాయఁద్రోచి పై
జేరి మొగంబునందు బలు ♦ జేగురు దోవ జనంబు చూడ సం
చారము జేయనీక బలు ♦ చట్టదలం గదియంగఁ జేసెదన్. 18

వ. అని యివ్విధంబున మహాకపటఘూర్జనదక్షుండగు వత్స[illegible]కుం [illegible]ంబుగా
తనగాత్రంబు చిల్లులువోవ నాడుటయు మహీవల్లభుం[illegible]డులంబు ర్వుల్లన [illegible]
బోయి యెంతంత గొంతతడవు చింతించి నేడు ఋణంబు దీర్పగల ధనంబునకు [illegible]నుత
సతీసహితంబుగా దానుందక్క వేఱొక్క యుపాయంబు గానక చంద్రమతిం
గనుంగొని యురంబున వాణిము త్తెంపుసరులపోలికం జెన్నారు కన్నీరు జార నవ్వల
వాక్కివ్వ నేరక మనంబున నోర్పు లేమి వేడియూర్పులు నిగుడ మొగంబు వాంచి
యున్న మగని జూచి సర్వేంగితజ్ఞానచతుర వివేకవతి యగు చంద్రమతి సతీరత్నం బయ
త్నంబున [illegible]నపరిభాపం[illegible]ు దేటపడ నప్పుడమి ఱేని కి ట్లనియె. 19

శా. శకాం[illegible]ి దశవర్జంబు మది మె ♦ చ్చన్ సర్వసర్వంసహా
[illegible]ం బెలినయట్టిపుణ్యానిధి వీ ♦ చందంబుచే నీదుని
ర్వక్రి[illegible]భవ మెల్ల బోనణచి వి ♦ భ్రాంతిం జగ త్ప్రాకృతో
[illegible]రతురీణ[illegible]త దగునే ♦ భావింప మీబోఁటికిన్. 20

ఉ. అతులితసత్యవాక్యమహి ♦ మాతిశయంబు ఘటిల్లఁజేయు
క్షితితలనాథ [illegible] ♦ జేయుట [illegible]రెండుదినంబు [illegible]
మ[illegible] దలపోయ నెం[illegible] వేగ ఋణంబు దిద్దు మే
గతులను మాట జొంకుపడ ♦ గాఁ దలపోతు మునీంద్రుఁ జెప్పుమా. 21

[illegible]శిశువు లదరి కూయఁ ♦ జెక్కిలిపై గీటి
వానరఁ దల్లి పాలు ♦ బోయురీతి
[illegible]యు మప్పుకసటు ♦ దీరంగ మనవెంటఁ
[illegible]పుకాని బంపె ♦ దైవగతిని. 22

చ. ఇ[illegible]నయింటివేలు పితఁ ♦ డెన్నివిధంబులఁ గంటగించినన్
గుటిలతలేక కోప మొన ♦ గూడక తాఁ గడుబీద నంచునీ
[illegible]ము వటుతోడఁ దెల్పుకు మ ♦ వశ్యము దాస్యముజేసి యైన నో
[illegible]క్కటను ఋణంబు దీర్పవలె ♦ గాకది మాటలచేతఁ దీరునే. 23

మ. ధరమీఁద న్వివిధోపవాసకృతుతం ♦ [illegible]ధ్యాన దానవ్రతాఁ
చరణోద్ధారహితోపచా[illegible]బహుశా ♦ స్త్రగ్రంథవేదాంతవి
స్ఫురదోపాస[illegible]నికర్మఫలరా ♦ నుల్ సత్యవాక్యంబుతో
సరిరా[illegible]వన్న[illegible]వదాన్యవై ఖరి మహా ♦ సౌందర్యలీలానిధీ. 24

[illegible] అనఘచరిత్ర ని[illegible]వల ♦ డక్కర వాయ నుపాయ మొక్కటే
విన[illegible] వెల ♦ పేమియు లేదదిగాన వేడ్కచే
యును నను[illegible]యించి ముని ♦ ముఖ్యుని యప్పొకకొంత దీర్చు మం
[illegible]నమున నేట నెల్లిటను ♦ దైవము మీఱియెడ లేక మానునే. 25

చ. అనుటయు వాడికైదు వహ ♦ హాయన గుండియ గ్రుచ్చి వ్రచ్చి గొ
బ్బున పెకలించి లో మెరిమి ♦ పుచ్చినరీతిఁ దదీయవాక్యముల్
విని బెదదంది లోన బల ♦ వింప్రదు సొంపు దొఁంగి మాటికిన్
గనుగవ నశ్రుపూరములు ♦ గ్రమ్మిన ఱెప్పల నప్పళించుచున్.

ఆ. మనుజనాథుఁ డంతఁ ♦ దనకాంతఁ గని పల్కె,
నోట నిట్టివేడి ♦ మాట లాడి
పుడమిమీఁద నీవు ♦ నెడలేనిపాపంబుఁ
గట్టుకొంటి వేల ♦ కమలనయన. 27

తే. సత్యం ... ప్రియైన ... వించి,
సతులఁ బో... హా ...
గాన ... ని ... గై కొనుస్థికం
నిధ... మదియ ... నీరజాక్షి. 28

వ. అనుటయు నద్ధరాతలేంద్రుతోడ వప్పారంధిరత్నం బి ట్లనియె. 29

ఉ. ఆపద వచ్చినప్పు ... ధి ... యాతుల కృత్తవి ... వి త్త మంతయుం
దోపుడు జెంది యైన దన ♦ తోయ్యలి గాచుట నీతి కాంతలం
బాపక జట్టిజేసి తన ♦ బారిన యంగడి నమ్మి రేనియుం
బాపములే దటంచు వినఁ ♦ బల్కెడు నీతిరహస్యధర్మముల్.

చ. సతిఁ దెగనమ్మినట్టికలు ... షం బెడబాసి జగం బెఱుంగ స
ద్గతి బహునేర్పులం బడయఁ ♦ గా దరిగట్టుగాని నింత స
త్కృతి గడుభూసురోత్తమున ♦ కిచ్చి రయంబున బొంకినట్టిదు
ర్మతు... మహోగ్రదోషములు ♦ ... నుపాయము లేదు భూవరా. 31

ఆ. మాట బొంకె నేని ♦ మానంబు చెడిపోవు
దూలు నాయు వనఘు ♦ దురిత మెదవు
మహిఁ గణింపఁ బుణ్య ♦ మంతయు మితి దప్పు
ననెడు వేదవచన ♦ మరియవల దె.

క. ఆలును బిడ్డలు వి త్తము
కాలికిసంకెలలు వీని ♦ గని మఱి మహీ
పాలు లెఱుంగక బహుతర
... లత వసియింతు రెపుడు ♦ లోక మెఱుంగన్. 33

చ. విదితగుణాభిరామ విను ♦ వేగమె నన్నిటు విక్రయించి యా
పద ... ♦ భంగుల వేసి తలంచి మాటికిన్
... మున మోక్కి ... హస్తయుగ ♦ ముల్ ముకుళించి మరాళవైఖరిన్
గదియఁగవచ్చుచున్న ... న ♦ కాంత గనుంగొని భూవిభుం డనెన్. 34

... వనరు... ధి ... వన ♦ వహ్ని జొ ... ం గృప యింతలేక ము
... నుమతి చేసినట్టి ... ♦ ... పని యొన్న నేర్పుచే